

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com



visit us @ http://epaper.suryaa.com

సంపుటి 12 | సంచిక 76

సోమవారం | 14 జనవరి 2019 | విజయవాడ

| పేజీలు 12+16 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం

శ్రీ విళంబి నామ సంవత్సరం, దక్షిణాయనం, హేమంత రుతువు, పుష్యమాసం, శుక్ల పక్ష తిథి : అష్టమి రా.7.33 నక్షత్రం. రేవతి ఉ.8.45, వర్జ్యం తె.5.34 నుంచి
రాహుకాలం: ఉ.7.30 నుంచి 9.00 వరకు, దుర్ముహూర్తం: మ.12.24 నుంచి 1.12 వరకు తిరిగి మ.2.46 నుంచి 3.34 వరకు, సూర్యోదయం : ఉ.6.37 గం; సూర్యాస్తమయం: సా.5.46

పంతంగుల పండగ



6లో

హైదరాబాద్‌లో ఆదివారం కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్ ప్రారంభోత్సవం సందర్భంగా ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు, తెలంగాణ హోమ్ మంత్రి మహమూద్ అలీ తదితరులు

ఇది రైల్వే స్టేషనే



5లో

తిరుపతి రైల్వే స్టేషన్‌లో ముస్తాబైన 'అతిథి' ప్రీమియమ్ వీవీపీ లాంజ్ ఇది. త్వరలో దీన్ని ప్రారంభించనున్నామని పీయూష్ గోయల్ వెల్లడించారు

గురు తలంపులో



5లో

ఆదివారం జరిగిన ఓ కార్యక్రమంలో గురు గోవింద్ సింగ్ స్మారక నాణాలను విడుదల చేస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్



పాఠకులకు, ప్రకటనకర్తలకు, ఏజెంట్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు సూర్య భోగి శుభాకాంక్షలు

– సూర్య యాజమాన్యం

సంక్రాంతి శోభ

- తెలుగు రాష్ట్రాల్లో పండుగ వాతావరణం
- పల్లెబాట పట్టిన నగర వాసులు
- టోల్ ప్లాజాల వద్ద అవస్థలు
- జనం సందడితో కళకళలాడుతున్న పల్లెలు
- ఏపీలో కోడి పందేలు, పేకాటకు రంగం సిద్ధం
- కోట్ల రూ.లు చేతులు మారే అవకాశం
- తెలంగాణలో కైట్, ముత్యాల ముగ్గుల పోటీలు, స్వీట్ ఫెస్టివల్





తెలుగింటి పెద్ద పండుగ సంక్రాంతి. ఇది ఆత్మీయాను బంధాలను పెంచుతుంది. బతుకు తెరువు, ఉపాధి రీత్యా స్వస్థలాలను విడిచిపెట్టి భాగ్య నగరానికి కుటుంబాలతో వచ్చి స్థిరపడిన వారు..నేడు పల్లె పిలుస్తోంది అంటూ సొంత ఊర్లకు పయనమవుతున్నారు. దీంతో జనాల సందడితో తెలుగు రాష్ట్రాల్లోని పల్లెల్లో సంక్రాంతి శోభ సంతరించుకుంది.

హైదరాబాద్, మేజర్‌న్యూస్‌: ఇటు తెలంగాణ, అటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని సొంత ఊర్లలో పండగ జరుపుకోవడానికి నగర వాసులు పల్లె బాట పట్టిన ప్రయాణీకులను ప్రైవేటు వాహనదారులు దోచుకుంటున్నా.. పండగ కోసం హైదరాబాద్, విజయవాడ, విశాఖ తదితర పట్టణాల నుంచి సొంత ఊర్లకు పయనమయ్యారు. ఏపీలో ముఖ్యంగా కోడి పందాలు, కోసు(పేకాట)కు రంగం సిద్ధం కాగా..తెలంగాణలో పతంగుల పండగ, రంగ వళ్లుల పోటీలతో పల్లెలన్నీ కళకళలాడుతున్నాయి. ఇక ఏపీలో సంక్రాంతి సందర్భంగా పందెం కోడి విడుదలకు సిద్ధమైంది. మూడు



రోజుల పాటు పెద్దఎత్తున నిర్వహించటానికి ప్రయత్నిస్తున్నారు. అధికారుల ఆదేశాలను పక్కనపెట్టి బరులను సిద్ధం చేశారు. కోడి పందేలు, పేకాట, చిత్తులాట వంటి జూదాలు నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు. ఇప్పటికే మామిడి తోటలను చదును చేసి చుట్టూ ఇనుప ఫెన్సింగ్, టెంట్లు వేసి బరులను సిద్ధం చేశారు. నేటి నుంచే ప్రారంభించడానికి నిర్వాహకులు మంతనాలు చేస్తున్నారు. కోడి పందేలు నిర్వహించకుండా మిగతా 6లో

పేదల కళ్లలో
వెలుగులు

ముఖ్యమంత్రి చంద్రబాబు భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు

- పేదల కళ్లల్లో వెలుగే నిజమైన సంక్రాంతి
- పెన్షన్ల రెట్టింపు పెద్ద కానుక
- నేడు భోగి, రేపు సంక్రాంతి పండుగలను ఆనందంగా జరుపుకోండి : చంద్రబాబు



(అమరావతి సూర్య ప్రధాన ప్రతినిధి) : పెన్షన్లను రెట్టింపు చేసి ఇంటికి పెద్దకొడుకుగా సంక్రాంతి కానుక ఇచ్చామని, ఇది తనకెంతో సంతప్తినిస్తోందని, నిరు పేద ప్రజల కళ్లల్లో వెలుగు చూడటమే తనకు నిజమైన సంక్రాంతి అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 50,61,906 సామాజిక భద్రత పెన్షన్లు ఇస్తున్నట్లు తెలిపారు. దివ్యాంగులకు నెలకు రూ. 3 వేలు, రెండు మిగతా 6లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్



3లో

త్రుటిలో తప్పిన పెను ప్రమాదం

- శ్రీశైలం ఘాట్ రోడ్డులో అదుపు తప్పిన బస్సు
- మహారాష్ట్రకు చెందిన బస్సులో 50 మంది ప్రయాణికులు
- డివైడర్‌ను ఢీకొని లోయలోకి ఒరిగిన బస్సు

దక్షిణాదిలోనే తొలి గిరిజన వర్శిటీ
ములుగులో ఏర్పాటు

వివరాలు 2లో

అవినీతి పునాదులపై టీడీపీ

- కులమతాల కోసం పోరాటం కాదు అవినీతిపై పోరాటం చేయాలి
- ప్రజల నుండి లక్ష కోట్లు దోచుకోవడం కాదు
- నా జీవితంలో తెనాలికి రావడం ఇదే మొదటిసారి
- రాజకీయాలు అసహ్యంగా నీచంగా తయారయ్యాయి
- వ్యక్తులు వ్యవస్థను వాడుకోవడం చూసి భయమేస్తోంది
- జగన్‌ను బహిరంగంగా తెలంగాణ వాళ్లు సపోర్టు చేస్తున్నారు
- మళ్లీ అధికారంలోకి రావాలని చంద్రబాబు కలల కంటున్నారు
- ఎంతో అద్భుతంగా నాకు స్వాగతం పలికారు
- ఈరోజుని ఎప్పటికీ మరచిపోలేను
- భవిష్యత్తులో తెనాలి శాటిలైట్ సిటీ కాబోతుంది
- తెనాలిలోని పెదరావూరులో వేడుకలు
- నంది వెలుగు - పెదరావూరు వరకు భారీ ర్యాలీ
- భోగి సంబరాల్లో పాల్గొననున్న పవన్





గుంటూరు,సూర్యబ్యూరో: అవినీతి పునాదుల మీద పార్టీలు పెట్టిన నేతలు ప్రజలను పీడిస్తున్నారని జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఆరోపించారు. రాజకీయపార్టీ పెట్టి రూ లక్ష కోట్లు,లక్షన్నర కోట్లు దోచుకోవడమేంటని ప్రశ్నించారు. రైతుల కష్టాలు తప్ప సీఎం చంద్రబాబు చేసిందేమీ లేదని దుయ్యబట్టారు. కులమతాల కోసం కాదు అవినీతిపై పోరాటం చేయాలని పవన్ పిలునిచ్చారు. రాజకీయాలు నీచంగా మారాయని, చంద్రబాబు మళ్లీ అధికారంలోకి రావాడానికి కలలు కంటున్నారు. తెలంగాణలో అడుగు పెట్టానియం అన్న టీఆర్ఎస్ నేతలు జగన్ కు బహిరంగంగా సపోర్టు చేస్తున్నారని ఆరోపించారు. సభకు అందకముందుగా మిగతా 6లో

అంతే ఇంతే!





5లో

పెట్రో బాదుడు

- 60 పైసలు పెరిగిన పెట్రోలు ధర
- డీజల్‌పై 75 పైసల వరకూ భారం
- ధరలను పెంచిన ఓఎంసీలు

పండగ వేళ ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ కంపెనీలు పెట్రో భారాలు మోపాయి. గత మూడు రోజులుగా స్వల్పంగా పెరిగిన పెట్రో ఉత్పత్తుల ధరలు ఆదివారం మరింతగా భారమయ్యాయి. పెట్రోల్ ధరలను లీటర్‌కు 49 నుంచి 60 పైసల మధ్య పెంచగా, డీజిల్ ధరలు లీటర్‌కు 59 నుంచి 75 పైసల వరకూ భారమయ్యాయి.

మాటల మంటలు

సాధికారతే ధ్యేయం



- దేశ సౌభాగ్యం కోసం పాటుపడుతున్నది బీజేపీ మాత్రమే
- తమిళనాడు బీజేపీ శ్రేణులతో మాట్లాడిన నరేంద్ర మోడీ

చెన్నై : భారతీయ జనతా పార్టీకి వ్యతిరేకంగా మహా కూటమి ఏర్పాటుకు ప్రయత్నిస్తున్న విపక్షాలపై ప్రధాని నరేంద్ర మోడీ మరోసారి నిప్పులు చెరిగారు. దేశం కోసం బీజేపీ పాటుపడుతుంటే, మిగతా 6లో

ఎవరి హక్కు వారిదే

- ఎస్పీ, బీఎస్పీ పొత్తుపై రాహుల్
- యూపీలోని అన్ని స్థానాల్లో పోటీ చేస్తామన్న కాంగ్రెస్ అధ్యక్షుడు
- పశ్చిమ యూపీలో ర్యాలీలు
- శబరిమలపై వైఖరి మారిందన్న రాహుల్

లక్నో : ఉత్తర ప్రదేశ్‌లో కాంగ్రెస్‌ను పక్కన పెట్టి ఎస్పీ, బీఎస్పీ సీట్ల సర్దుబాటు చేసుకోవడంతో కీలక రాష్ట్రంలో సొంతంగా పట్టు సాధించేందుకు కాంగ్రెస్ పార్టీ వ్యూహాలకు పదును పెడుతోంది. 2019 సార్వత్రిక ఎన్నికల కోసం లౌకిక శక్తుల ఏకీకరణతో పాటు యూపీలో బలం పెంచుకునేందుకు సర్వశక్తులు ఒడ్డుతోంది. పార్టీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ ఫిబ్రవరిలో



పశ్చిమ యూపీలో ఏకంగా 15 ప్రచార ర్యాలీలను మిగతా 6లో



11లో

వలపు వల

50 మంది సైనికులపై హనీ ట్రాప్

- అందమైన అమ్మాయి రూపంలో పరిచయం
- ఫేస్‌బుక్‌లో చూసి పడిపోయిన సైనికులు
- అడిగిన సమాచారం మొత్తం చెప్పేసిన జవాను సోమ్ వీర్ సింగ్
- పాకిస్తాన్ ఏజంట్ హనీట్రాప్‌కు పడిపోయి రహస్యాలు వెల్లడి
- విషయం తెలుసుకుని అరెస్ట్ చేసిన పోలీసులు
- సైన్యంలో కలకలం

దక్షిణాదిలోనే తొలి గిరిజన వర్సిటీ ములుగులో ఏర్పాటు

- గిరిజన విద్యార్థులకు 30 శాతం సూపర్ న్యూమరిక్ సీట్లు
- ములుగు జిల్లాను ఏర్పాటు చేస్తూ ఇటీవల గెజిట్ నోటిఫికేషన్ జారీ

హైదరాబాద్, మేజర్‌న్యూస్: దక్షిణాది రాష్ట్రాల్లోనే మొట్టమొదటి గిరిజన వర్సిటీ ఉమ్మడి వరంగల్ జిల్లా ములుగు నియోజకవర్గంలో ఏర్పాటు కానుంది. ప్రతిష్టాత్మకమైన జాతీయ గిరిజన విశ్వవిద్యాలయం ములుగులో ఏర్పాటు కాబోతుండడంతో, ఈ నియోజకవర్గం విద్యాకళ సంతరించుకోనుంది. వచ్చే జులై మాసం నుండే ఆరు కోర్సులతో వర్సిటీ తరగతులు ప్రారంభించేందుకు ముహుర్తం ఖరారు అయ్యింది. ములుగు మండలం జాకారం గ్రామం వద్ద ఉన్న యూత్ ట్రైనింగ్ సెంటర్‌లో తాత్కాలికంగా తరగతులు నిర్వహిస్తారు. దేశవ్యాప్తంగా అడ్మిషన్ నోటిఫికేషన్ జారీ చేసి మెరిట్ ప్రకారం సీట్లు భర్తీ చేయనున్నారు. ముందుగా గిరిజన విద్యార్థులకు ఉపాధి లభించేలా కోర్సులు ప్రారంభిస్తారు. ఒక్కోకో కోర్సులో 30 మంది విద్యార్థులకు ప్రవేశం కల్పించనున్నారు. హోటల్ మేనేజ్‌మెంట్, బీసీఏ, ఎంసీఏ, ఎంబీఏ తరగతులు ప్రారంభిస్తారు. తెలంగాణ గిరిజన యూనివర్సిటీలో స్థానిక గిరిజన విద్యార్థులకు 30శాతం సూపర్ న్యూమరిక్ సీట్లు కేటాయించారు. కాంపౌండ్ హాల్ నిర్మాణాన్ని గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ విభాగం చేపట్టాలని, గిరిజన యూనివర్సిటీ ద్వారా స్థానిక గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధికి, గిరిజనుల ఆర్థికాభివృద్ధికి ఎంతో తోడ్పాటుకానుంది. గిరిజన యూనవర్సిటీ ఏర్పాటుకు కేంద్రం కోరినట్లుగా రాష్ట్ర ప్రభుత్వం ములుగు శివారులోని గట్టమ్మ గుట్ట ప్రాంతంలో 483 ఎకరాల స్థలాన్ని సేకరించింది. ఇందులో 173 ఎకరాలు ప్రభుత్వానికి సంబంధించినది కాగా, 213 ఎకరాలు అటవీశాఖకు, మరో 100 ఎకరాలు అసైండ్ భూమి సిద్ధం చేశారు. ఇందు కోసం భూసేకరణ కింద 10 కోట్ల రూపాయలు కూడా ప్రభుత్వం విడుదల చేసింది. అంతే కాకుండా ఎన్నికల ప్రచారంలో భాగంగా సీఎం కేసీఆర్ ములుగు బహిరంగ సభలో తిరిగి అధికారంలోకి రాగానే ములుగును జిల్లా కేంద్రంగా చేస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి హామీ ఇచ్చిన్నట్లుగానే జిల్లా ఏర్పాటుకు వేగంగా అడుగులు పడుతున్నాయి. ఇటీవలే ములుగు జిల్లా కేంద్రంగా చేస్తూ గెజిట్ నోటిఫికేషన్ కూడా విడుదల అయ్యింది.

తెలంగాణలో చేతులెత్తేసిన బాబు

- అసెంబ్లీ ఎన్నికలల్లో టీడీపీకి కోలుకోలేని దెబ్బ
- 2014లో బీజేపీతో కలిసి పోటీ చేసినా ఒక్క ఎంపీ సీటుకే పరిమితం
- వచ్చే పార్లమెంట్ ఎన్నికలల్లో పోటీ చేసేది ప్రశ్నార్థకమే
- త్వరలో టీఆర్ఎస్ గూటికి చేరనున్న గెలిచిన ఇద్దరు ఎమ్మెల్యేలు?
- దిక్కుతోచని స్థితిలో తెలంగాణ తమ్ముళ్లు




హైదరాబాద్, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ అధినేత, ఏపీ సీఎం నారా చంద్రబాబునాయుడు వ్యవహారం చూస్తే..ప్రస్తుతం ఆ పార్టీ ఒక్క ఏపీకి మాత్రమే పరిమితం కానున్నట్లు రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. అసలు తెలంగాణ పేరెత్తితేనే... బాబులో భయం పుడుతోంది. మొన్నటికి మొన్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో అక్కడి ప్రజల చేతిలో చావు దెబ్బ తిన్న చంద్రబాబు.. తెలంగాణలో మొత్తంగా పార్టీని ఎత్తేసే దిశగా ఆలోచన చేయక తప్పడం లేదంటున్నారు. తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు ముగిసినా... ఏపీ అసెంబ్లీ ఎన్నికలతో పాటు జరగనున్న పార్లమెంటు ఎన్నికల్లో ఇటు ఏపీతో పాటు అటు తెలంగాణలోనూ టీడీపీ పోటీ చేయాల్సి ఉంది. అయితే తెలంగాణ ప్రజలు కొట్టిన దెబ్బకు ఇప్పుడు తెలంగాణలో పోటీ అంటేనే బాబు భయకంపితులవుతున్నట్లు భావిస్తున్నారు. తెలంగాణలో తమ పార్టీ పోటీ చేసేది లేదని అదే సమయంలో కాంగ్రెస్ తో పొత్తు ఉన్నా కూడా తాను తెలంగాణలో ప్రచారం నిర్వహించలేనని కూడా బాబు దాదాపుగా ఓ సంచలన నిర్ణయం తీసుకున్నారట. ఈ మాటను ఆయన నేరుగా కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీకే చెప్పేసినట్టు కూడా ఇప్పుడు కథనాలు వినిపిస్తున్నాయి. ఇక తెలంగాణలో గెలిచిన ఇద్దరు ఎమ్మెల్యేలు సైతం కారెక్కనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్రను తమ పార్టీలో చేర్చుకునేందుకు పూర్తి సంసిద్ధత వ్యక్తం చేసిన కేటీఆర్.. అందుకు ఓ షరతు మాత్రం విధించారట. ఒంటరిగా వస్తే పార్టీలోకి తీసుకోబోమని - టీడీపీ తరఫున తెలంగాణలో గెలిచిన మరో ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వర రావు(అశ్వారావుపేట)ను కూడా తీసుకురావాలని స్పష్టం చేశారట. తెలంగాణలో టీడీపీ ఉనికిని పూర్తిగా తుడిచిపెట్టాలని కేసీఆర్ భావిస్తున్నారని తెలిపారట. అందుకే మెచ్చను కూడా తీసుకువస్తేనే సండ్రను పార్టీలో చేర్చుకొని మంత్రి పదవి ఇస్తామని తేల్చిచెప్పారట. ఒంటరిగా మాత్రం సండ్రను చేర్చుకునేది లేదని స్పష్టం చేశారట. కాగా.. జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పుతానంటూ ఇటీవల ఆసక్తికర ప్రకటనలు గుప్పిస్తున్న చంద్రబాబు... నాలుగేళ్ల పాటు తాను కాపురం చేసిన బీజేపీకి ప్రధాని నరేంద్ర మోదీకి వ్యతిరేకంగా కూటమిని ఏర్పాటు చేస్తున్నానంటూ కలరింగ్ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే ఆయన ఏ పార్టీకి అయితే వ్యతిరేకంగా టీడీపీ పుట్టిందో... అదే కాంగ్రెస్ పార్టీతో జట్టు కట్టేందుకు చంద్రబాబు వెనుకాడలేదు. పార్టీ సిద్ధాంతాలను అటకెక్కించిన చంద్రబాబు... టీఆర్ ఎస్ పాలనకు తెలంగాణలో చరమ గీతం పాడేస్తానంటూ బీరాలు పలికారు. అయితే టీడీపీ కాంగ్రెస్ పొత్తును జీర్ణించుకోలేని జనం బాబు యత్నాలను ఆదిలోనే సమాధి చేసేశారు. ఈ



నేపథ్యంలో ఏపీలో కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకోవడమా? లేదంటే సింగిల్గానే బరిలోకి దిగుదామా? అన్న విషయంపై ఏదో ఒక నిర్ణయం తీసుకోలేక సతమతం అవుతున్న చంద్రబాబు... మొన్నటి ఢిల్లీ పర్యటనలో రాహుల్ గాంధీతో భేటీ అయ్యారు. ఈ భేటీలో తనకు మూడు చెరువుల నీళ్లు తాగించి ముచ్చెమటలు పట్టించిన తెలంగాణ అంశం కూడా ప్రస్తావనకు వచ్చిందట. దీంతో తన మనసులోని అసలు విషయాన్ని బయటపెట్టేసిన చంద్రబాబు... తెలంగాణ గురించి ఇక తనను అడగవద్దంటూ రాహుల్‌కు తేల్చి చెప్పారట. లోక్ సభ ఎన్నికల్లో తాను తెలంగాణలో ప్రచారం నిర్వహించలేనని అంతేకాకుండా లోక్ సభ ఎన్నికల్లో తెలంగాణకు సంబంధించిన స్థానాల్లో తాను తన పార్టీ అభ్యర్థులతో పోటీ కూడా చేయించలేనని చంద్రబాబు తేల్చి చెప్పినట్లు తెలిసింది.

గడచిన ఎన్నికల్లో టీడీపీ కేవలం మల్కాజిగిరి స్థానంలో మాత్రం విజయం సాధించింది. అది కూడా అక్కడ నిలబడ్డ మల్లారెడ్డి సొంత ఇమేజీతోనే విజయం సాధించారని అక్కడ టీడీపీ ఇమేజీ ఏమాత్రం పనిచేయలేదని కూడా విశ్లేషణలు వెలువడ్డ సంగతి తెలిసిందే. ఇక మొన్నటి తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో మరింతగా దెబ్బ తగలడంతో బాబు తెలంగాణలో ఎన్నికల పేరు వింటేనే భయపడిపోతున్నారట. తాను ప్రచారానికి రాలేనని తన పార్టీ అభ్యర్థులు కూడా పోటీకి దిగేది లేదని తేల్చేసిన చంద్రబాబు... వచ్చే లోక్ సభ ఎన్నికల్లో తెలంగాణలోని మొత్తం 17 ఎంపీ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులనే బరిలోకి దించుకోండని రాహుల్కు చెప్పేశారట. చంద్రబాబు తీసుకున్న ఈ నిర్ణయం కారణంగా ఇప్పుడు తెలంగాణలో తెలుగు దేశం పార్టీ అనే మాటే వినిపించని పరిస్థితి నెలకొందని తెలుగు తమ్ముళ్లు అగ్గి మీద గుగ్గిలం అవుతున్నారట. తెలంగాణలో పార్టీనే వదిలేసిన చంద్రబాబు... పార్టీ కార్యకర్తల ఆవేదనను పట్టించుకుంటారా వేచి చూడాల్సిందే.

ఏపీలో అమిత్‌షా పర్యటన



న్యూఢిల్లీ,సూర్యబ్యూరో: భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు అమిత్ షా ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించనున్నారు. జనవరి 18న కడప, ఫిబ్రవరి 1న విశాఖలో ఆయన పర్యటించనున్నారు. అలాగే బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ ఇచ్ఛాపురం నుంచి చిత్తూరు వరకు.. 15రోజుల పాటు బస్సు యాత్ర చేయనున్నారు. ఈ సందర్భంగా కన్నా బస్సు యాత్రను అమిత్ షా ప్రారంభించనున్నారు.

పంచాయియతీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

రాష్ట్ర ఎన్నికల అధికారి నాగిరెడ్డి



హైదరాబాద్, మేజర్‌న్యూస్ తొలి విడతలో జరిగే పంచాయతీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు రాష్ట్ర ఎన్నికల అధికారి నాగిరెడ్డి తెలిపారు. సూర్యాపేట జిల్లాలో రాష్ట్ర ఎన్నికల అధికారి నేడు పర్యటించారు. పోలీసు అతిథిగృహంలో పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లపై నోడల్ అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ అమయ్‌కుమార్, ఎస్పీ వెంకటేశ్వర్లు, జిల్లా ప్రత్యేక ఎన్నికల అధికారి చిరంజీవులు పాల్గొన్నారు. అదేవిధంగా చివ్వెంలలో పంచాయతీ ఎన్నికల నిర్వహణపై పీవోలకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో నాగిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తొలి విడత ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. వేలం ద్వారా పంచాయతీలను ఏకగ్రీవం చేయడం నేరమన్నారు. సంక్రాంతి సెలవుల్లో సైతం సిబ్బంది పనిచేయడం హర్షణీయమని కొనియాడారు. ఎంపీడీవోలు సర్పంచ్ ఎన్నికకు చేసే వ్యయాలను లెక్కిస్తారన్నారు. ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామన్నారు. పోలింగ్ శాతం భారీగా నమోదయ్యేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

నేటి నుంచి పంచాయితీ ఎన్నికల ప్రచారం



హైదరాబాద్, మేజర్‌న్యూస్: సోమవారం నుంచి పంచాయతీ ఎన్నికల ప్రచారం హోరెత్తనున్నది. ఆదివారం మధ్యాహ్నం మూడు గంటల తర్వాత తొలి విడుత పంచాయతీ ఎన్నికల్లో బరిలో నిలిచే అభ్యర్థుల తుది జాబితా ఖరారు చేశారు. దీనితోపాటే ఆయా అభ్యర్థులకు కేటాయించిన గుర్తులను రిటర్నింగ్ అధికారులు ప్రకటించారు. తొలి విడుతలో నామినేషన్లు దాఖలుచేసిన అభ్యర్థులు పోటీ నుంచి తప్పుకోవడానికి ఆదివారం మధ్యాహ్నం వరకు అవకాశం ఉండగా, చాల గ్రామాల్లో ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయి. ఎన్నికలు ఏకగ్రీవం కాని చోట్ల సోమవారం నుంచి తమకు కేటాయించిన గుర్తులతో అభ్యర్థులు ప్రచారం నిర్వహించుకోనున్నారు. ఉదయం పది గంటల నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు మైకులతో ప్రచారం చేసుకోవచ్చునని, దానికి అనుమతి తప్పనిసంటూ రాష్ట్ర ఎన్నికల సంఘం స్పష్టంచేసిన విషయం తెలిసిందే.

త్వరలో ఎమ్మెల్సీ పోరు!

- ఫిబ్రవరి చివర్లో నోటిఫికేషన్?
- మార్చి 29నాటికి ఎనిమిది మంది ఎమ్మెల్సీలు
- మే 1న ఒక ఎమ్మెల్సీ పదవీకాలం పూర్తి
- ఇప్పటికే ఖాళీగా నాలుగు స్థానాలు
- ఫిరాయించిన ముగ్గురిపై టీఆర్ఎస్ ఫిర్యాదు
- ఈ మూడు స్థానాలకూ ఎన్నికలు జరిగే అవకాశం






హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: ఎమ్మెల్సీ ఎన్నికల నగారా మోగ నుంది. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఎమ్మెల్సీల భర్తీతో పాటు ఖాళీ అయ్యే ఎమ్మె ల్సీల ఖాళీలను భర్తీ చేసేందుకు ఎన్నికల సంఘం దృష్టిసారించింది. ఫిబ్రవ రిలో ఇందుకు నోటిఫికేషన్ విడుదల చేసేందుకు కేంద్ర ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లు చేస్తున్నది. ఇప్పటికే ఖాళీ అయిన, త్వరలో ఖాళీ కాబోతున్న స్థానాలకు ఏకకాలంలో ఎన్నిక నిర్వహించాలని ఈసీ భావిస్తున్నట్టు సమాచారం. శాసనమండలిలో మొత్తం 40 స్థానాలు ఉండగా, ప్రతి రెండేండ్లకోసారి మూడోవంతు స్థానాలు ఖాళీ అవుతాయి. కేంద్ర ఎన్నికల సంఘం వాటికి ఎన్నికలు నిర్వహించి ఆయా స్థానాలను భర్తీ చేస్తుంది. మార్చి 29నాటికి ఎనిమిది, మే 1నాటికి ఒక ఎమ్మెల్సీ పదవీకాలం ముగియనున్నది. ఇక అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన మైనంపల్లి హన్మంతరావు, పట్నం నరేందర్‌రెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఎమ్మెల్సీ పదవులకు రాజీనామా చేశారు. వరంగల్ స్థానిక సంస్థల ద్వారా ఎమ్మెల్సీగా గెలిచిన కొండా మురళి టీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరి పదవికి రాజీనామాచే శారు. మొత్తం 13 ఎమ్మెల్సీ స్థానాలు మండలిలో ఖాళీగా ఉండబోతున్నందున భర్తీ ప్రక్రియను ఈసీ వేగవంతం చేసింది. ఇందులో భాగంగానే ఫిబ్రవరి మూడోవారంలో ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసి మార్చి రెండోవారంనాటికి ప్రక్రియను ముగించాలని భావిస్తున్నది. ఎమ్మెల్సీల పదవీకాలం పూర్తయ్యే పదిరోజుల ముందుగానే కొత్త ఎమ్మెల్సీల ఎంపిక కూడా ముగుస్తుంది.

16 స్థానాలకు ఎన్నికలు జరిగే అవకాశం : 13 స్థానాల ఎన్నిక విషయంలో ఇప్పటికే స్పష్టత వచ్చినప్పటికీ మరో మూడుస్థానాల్లో మాత్రం స్పష్టతరాలేదు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు టీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన రాములు నాయక్, ఆర్ భూపతిరెడ్డి, కే యాదవరెడ్డి సభ్యత్వాలను రద్దు చేయాలని టీఆర్ఎస్ ఇటీవల శాసన మండలి చైర్మన్‌కు ఫిర్యాదు చేసింది. ఫిరాయింపుల చట్టం ప్రకారం ఈ ముగ్గురిపై చర్యలు తీసుకుంటే మరో మూడుస్థానాలు ఖాళీ అవుతాయి. దీంతో ఇప్పటికే ఉన్న 13 స్థానాలకు ఈ మూడుస్థానాలు కలిపి 16 స్థానాలకు ఈసీ నోటిఫికేషన్ జారీ చేస్తుంది.

పదవీకాలం ముగిసే ఎమ్మెల్సీలు : ఎమ్మెల్యే కోటా: షబ్బీర్ అలీ, పొంగులేటి సుధాకర్‌రెడ్డి, టీ సంతోష్‌కుమార్, మహమూద్ అలీ, మహ్మద్ సలీం, ఉపాధ్యాయుల కోటా: పాతూరి సుధాకర్‌రెడ్డి, పూల రవీందర్, పట్టభద్రుల కోటా: స్వామిగౌడ్, హైదరాబాద్ స్థానిక సంస్థలు: ఎంఎస్ ప్రభాకర్

ఉప ఎన్నిక జరిగే స్థానాలు : నల్లగొండ స్థానిక సంస్థల నుంచి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, రంగారెడ్డి స్థానిక సంస్థల నుంచి పట్నం నరేందర్‌రెడ్డి, వరంగల్ స్థానిక సంస్థల నుంచి కొండా మురళీధర్‌రావు, ఎమ్మెల్యే కోటాలో మైనంపల్లి హన్మంతరావు.పార్టీ ఫిరాయింపు ఫిర్యాదు ఎదుర్కొంటున్న వారుగవర్నర్ కోటా రాములునాయక్, నిజామాబాద్ స్థానిక సంస్థల నుంచి ఆర్ భూపతిరెడ్డి, ఎమ్మెల్యే కోటాలో కే యాదవరెడ్డి.

ఎంపికలో కేటీఆరే కీలకం? : ప్రస్తుతం టీఆర్ఎస్ వ్యవహారాలన్నీ కేటీఆరే చూస్తున్నారు. జిల్లాలు, నియోజకవర్గాలవారీగా పర్యటనలు చేస్తున్నారు. పార్టీ పరంగా కేటీఆరే సుప్రీం అనే స్థాయికి వచ్చేశారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికలో కూడా ఆయన తన మార్క్‌ను చూపించనున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలోనే అభ్యర్థుల ఎంపిక జరగనున్నప్పటికీ.. కేటీఆర్ కీలక పాత్ర పోషిస్తారన్న చర్చ టీఆర్ఎస్ వర్గాల్లో నడుస్తోంది. ఈ క్రమంలోనే కేటీఆర్ అనుచరులుగా ముద్రపడిన యువనేతల పేర్లు ఎమ్మెల్సీ రేసులో ముందు వరుసలో ఉంటాయని పార్టీ వర్గాలు అంటున్నాయి.

రాహుల్ వస్తారు మీ జీవితాల్లో వెలుగులు నింపుతారు : ఏలూరి రామచంద్రారెడ్డి హామీ



ప్రకాశం, మేజర్‌న్యూస్ : రాహుల్‌గాంధీ ప్రధాని అయ్యాక రైతుల జీవితాల్లో వెలుగులు వస్తాయని ఏపీ పీసీసీ అధికార ప్రతినిధి ఏలూరి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. రెండురోజుల ప్రకాశం జిల్లా పర్యటనలో భాగంగా ఆయన యర్రగొండపాలెం నియోజకవర్గంలో పర్యటించారు. ఈ సందర్భంగా పంట పొలాలను పరిశీలించి రైతుల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వర్షాలు లేక వేసిన పంట ఎండిపోయిందని రైతులు తెలియజేశారు. మరో మూడు నెలలలో కేంద్రంలో కాంగ్రెస్ సర్కార్ వస్తుందని, రాహుల్ ప్రధానిగా బాధ్యతలు చేపట్టి మిమ్ములను ఆదుకొంటారని ఈ సందర్భంగా రైతులకు ఏలూరి హామి ఇచ్చారు. అనంతరం ఏలూరి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ రైతుల సమస్యలు వింటుంటేగుండె బరువెక్కుతోందని ఆవేదన వ్యక్తంచేశారు. కాంగ్రెస్ హయాంలో సుభిక్షంగా ఉన్న అన్నదాతలు ఇవాళ కడుపునింపుకోవడం కోసం కూలీగా మారుతుంటే బాధనిపిస్తోందన్నారు. కష్టాలు ఎప్పుడూ ఉండవని, మరో మూడు నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వస్తుందని, రైతు రుణమాఫిచేసి తమ ప్రభుత్వం ఆదుకొంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏలూరి రామచంద్రారెడ్డి వెంట యర్రగొండపాలెం కాంగ్రెస్ ఇంచార్జ్ ఆర్. శ్రీనివాసులు, ఇతర నేతలు, కార్యకర్తలు ఉన్నారు. రైతుకు ట్రాక్టర్ బహుకరణ యర్రగొండపాలెం నియోజకవర్గానికి చెందిన రైతు చంద్రశేఖర్ రెడ్డికి కిసాన్ కాంగ్రెస్ లో భాగంగా లక్ష రూపాయల ఆర్థిక సహకారంతో ట్రాక్టర్ బహుకరణ జరిగింది. ఏపీ కాంగ్రెస్ అధికార ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి ఈ ట్రాక్టర్‌ను రైతు చంద్రశేఖర్‌రెడ్డికి అందజేశారు.

బీసీ ఉద్యోగులకు పదోన్నతులు వద్దా?

- ఉన్నతస్థాయి ఉద్యోగాలలో బీసీల శాతం 8 మాత్రమే
- బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు ఇవ్వాలి
- బీసీ ఉద్యోగుల సంఘం సమావేశం డిమాండ్



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని తెలంగాణ రాష్ట్ర బీసీ ఉద్యోగుల సంఘం కార్యవర్గ సమావేశం డిమాండ్ చేసింది. ఆదివారం బీసీ భవన్ లో జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా వచ్చిన ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ, ఉన్నత స్థాయి క్లాస్ ఉద్యోగులలో బి.సి ఉద్యోగుల శాతం 8 దాటలేదు. కేంద్ర స్థాయి ఉద్యోగాల్లో 16 శాతం దాటలేదు. స్వాతంత్రం లభించి 71 సంవత్సరాల తర్వాత కూడా 56 శాతం జనాభా గల బీసీలకు ఇంత తక్కువ ప్రాధాన్యం ఉండటం చూస్తే ఈ వర్గాలకు ఎంత అన్యాయం జరుగుతుందో స్పష్టంమవుతుందన్నారు. ఈ సమావేశానికి సంఘం ప్రధాన కార్యదర్శి మన్నే వెంకటేష్ అధ్యక్షత వహించారు. సభకు గుజ్జ కృష్ణ సమన్వయం చేశారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ బీసీ ఉద్యోగులకు న్యాయం చేయడం లేదుకాని ఈ దేశాన్ని విద్యా, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాలను తమ గుప్పెట్లో పెట్టుకున్న అగ్రకులాలకు 10 శాతం రిజర్వేషన్లు పెట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడం దుర్మార్గమన్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం జరిపిన ఉద్యోగుల సర్వేలో ఎస్సీ లు 15 శాతం, ఎస్టీ లు 7 శాతం, లు ఓబీసీలు14 శాతం, అగ్రకులాలు 64 శాతం ఉద్యోగులు ఉన్నట్లు తెలిది. 15 శాతం జనాభా ఉన్న అగ్రకులాలకు 64 శాతం ఉద్యోగులుంటే ఇంకా వీరికి రిజర్వేషన్లా.! ఇక ఉన్నత స్థాయి అదికార పదవులలో మొత్తం 29 గవర్నర్ పదవులు, 21 వాణిజ్య బ్యాంక్ చైర్మన్లు, మేనేజింగ్ డైరెక్టర్ల పదవులన్నీ 100 శాతం అగ్ర కులాలకు దార దత్తం చేయబడినవి. ఇక న్యాయ వ్యవస్థలో ముఖ్యంగా సుప్రీంకోర్టు హైకోర్టు జడ్జీలలో మెజారిటి అగ్రకులాలే ఉన్నారు. దేశంలోని మొత్తం 749 హైకోర్టు జడ్జీల పదవులలో 39 బి.సిలు, 18 ఎస్.సి, 5 ఎస్.టి లు పోగా మిగిలిన 687 జడ్జీలు ఉన్నత కులాల వారే ఉన్నారు. ఇక ప్రభుత్వం వ్యవస్థలో భాగమైన మంత్రి వర్గ వ్యవస్థలో ఇంతవరకు కేంద్ర క్యాబినెట్లలో 70 శాతం మంత్రి పదవులు అగ్రకులాలవారే అయ్యారు. అలాగే ముఖ్యమంత్రి పదవులు, చైర్మన్ పదవులు అన్ని అగ్రకులాలకే రిజర్వు చేయబడినవి. ఈ సమావేశం లో యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు నీల వెంకటేష్, గుడి రామకష్ణ, విట్టాల్, కోట్ల శ్రీనివాస్, యం. మహేందర్ గౌడ్, యం.సుధాకర్ గౌడ్, ఉదయ్, విశ్వేశ్వర్ రావు, క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.


వైఎస్ జగన్ సంక్రాంతి శుభాకాంక్షలు



కడప, మేజర్‌న్యూస్: మకర సంక్రాంతి సందర్భంగా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఆత్మీయతలు, అనుబంధాలకు సంక్రాంతి పండగ ప్రతీక అని అన్నారు. భోగి మంటలు, రంగ వల్లులు, హరిదాసుల కీర్తనలు, గంగిరెద్దుల ఆటలు, గాలి పటాల సందళ్లు, పైరు పచ్చల కళకళల సంక్రాంతి పేరు చెబితే అందరికీ గుర్తుకొస్తాయని తన ప్రకటనలో తెలిపారు. అన్నపూర్ణగా పేరు గాంచిన తెలుగు నేల మీద రైతన్నలు, గ్రామీణ వృత్తుల వారు సుఖ సంతోషాలతో తులతూగాలని కోరుకుంటున్నట్లు శుభాకాంక్షల సందేశంలో జగన్ పేర్కొన్నారు

వేగమందుకోనున్న ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రాజెక్టుల పనులు

- డిండి ఎత్తిపోతల ప్రాజెక్టు పనులపై ప్రధానంగా దృష్టి
- రాష్ట్రంలోని ప్రాజెక్టులను ఇటీవల సందర్శించిన సీఎం కేసీఆర్



హైదరాబాద్, మేజర్‌న్యూస్: తెలంగాణ ముఖ్యమంత్రిగా రెండోసారి బాధ్యతలు చేపట్టిన సీఎం కేసీఆర్ సాగుతాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాల సత్వర పూర్తికి ఇటీవల ప్రాజెక్టుల సందర్శన బాట పట్టడం ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టుల పనులు త్వరతగతిన పూర్తవుతాయని స్థానికులు ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో సీఎం కేసీఆర్ స్వయంగా శంకు స్థాపన చేసిన డిండి ఎత్తిపోతల పథకంతో పాటు గత ప్రభుత్వాలు మొదలు పెట్టిన ఉదయ సముద్రం (బ్రాహ్మణవెల్లంల) ఎత్తిపోతల, ఎస్ఎల్‌బీసీ సొరంగం ప్రాజెక్టుల పెండింగ్ పనులపై ఉమ్మడి జిల్లా రైతులు ఆసక్తిగా ఎదురుచూ స్తున్నారు. అలాగే కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన గంధమల్ల, బస్వాపురం రిజర్వాయర్లు, వాటి కాలువలతో పాటు శ్రీరాంసాగర్ ప్రాజెక్టు కాలువలు జిల్లా సాగుతాగునీటి వసతుల కల్పన దిశగా పురోగతిలో ఉన్నాయి. సీఎం కేసీఆర్ సందర్శన, సమీక్షల అనంతరం ఇప్పటి వరకు నత్తనడకన సాగుతున్న ఉమ్మడి జిల్లా పెండింగ్ ప్రాజెక్టుల పనుల్లో కదలిక వచ్చి పనులు వేగవంతమవుతాయని జిల్లా వాసులు భావిస్తున్నారు. అదేవిధంగా సీఎం కేసీఆర్ 2015 జూన్‌లో శంకుస్థాపన చేసిన ఆర్.విద్యాసాగర్‌రావు డిండి ఎత్తిపోతల పథకం రెండున్నర ఏళ్లలో పూర్తి చేస్తామన్న హామీ నెరవేరడంలో తీవ్ర జాప్యం సాగుతోంది. దీంతో ఈ దఫా ప్రాజెక్టుల సందర్శనలో కాళేశ్వరం పిదప డిండి ఎత్తిపోతల పథకంపై కేసీఆర్ ప్రధానంగా దృష్టి సారిస్తుండటంతో పనుల్లో వేగం తథ్యమని భావిస్తున్నారు. రూ.6.500 కోట్ల అంచనా వ్యయంతో పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం నుండి వచ్చే అర టీఎంసీ వరద నీటిని డిండికి మళ్లించి మునుగోడు, దేవరకొండ నియోజకవర్గాలకు కృష్ణాసాగు, తాగునీటిని అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ ప్రాజెక్టు డిజైన్లలో తరుచూ మార్పు లు చోటుచేసుకోగా రిజర్వాయర్ల సంఖ్య, కాలువల దూరం పెరిగి ప్రస్తుతం 4.70 లక్షల ఎకరాల మేరకు సాగునీరందించాలని నిర్ధేశించారు. జిల్లాలో ప్రాజెక్టులో భాగంగా తొలుత చేపట్టిన శివన్నగూడెం, కిష్టరాంపల్లి, గొట్టి ముక్కల, సింగరాజుపల్లి, చింతపల్లి రిజర్వాయర్ల పనులు అసంపూర్తిగా ఉన్నాయి. మరోవైపు యాదాద్రి భువనగిరి, సూర్యాపేట జిల్లాలకు కాళేశ్వరం నీళ్లను అందించే బస్వాపురం, గంధమల్ల రిజర్వాయర్లు అసంపూర్తిగానే ఉండగా, కాలువల పనులు సగానికిపైగా పూర్తయ్యాయి. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు కాలువలకు జిల్లా పరిధిలో ఏటా గోదావరి నీటి కొరత ఏర్పడుతుండటంతో ఈ కాలువల పరిధిలోనికి ఆయకట్టుకు కూడా కాళేశ్వరం నీళ్లు అందించాలని డిజైన్ చేశారు.

జగన్ మేనిఫెస్టోను బాబు అమలు చేస్తున్నారు

ట్విట్టర్‌లో స్పందించిన సినీ విమర్శకుడు కత్తి మహేశ్

అమరావతి,సూర్యబ్యూరో: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుపై ప్రముఖ సినీ విమర్శకుడు కత్తి మహేశ్ విమర్శలు గుప్పించారు. ఏపీ ప్రతిపక్ష నేత, వైసీపీ అధినేత జగన్ ఎన్నికల మేనిఫెస్టోను చంద్రబాబు యథాతథంగా అమలు చేస్తున్నారని ఆరోపించారు. గత ఎన్నికల్లో ఇచ్చిన 600 హామీలను అమలు చేసి ఉంటే మహానాయకుడు అయ్యేవారనీ, బయోపిక్ కు అర్హత సాధించేవారని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. త్రుటిలో ఛాన్స్ మిస్ అయిపోయిందని వ్యాఖ్యానించారు.సోషల్ మీడియా ప్లాట్ ఫాం ట్విట్టర్ లో స్పందిస్తూ.. ప్రతిపక్ష నాయకుడి ఎన్నికల మ్యానిఫెస్టోని యథాతథంగా అమలుపర్చుతున్న నాయకుడు చంద్రబాబు గారు. ప్చ్...జస్ట్ ఛాన్స్ మిస్ అని ట్వీట్ చేశారు. అలాగే మరో ట్వీట్ లో శంకుస్థాపనలు...శంకుస్థాపనలు! ఉత్తుత్తి ఉక్కు ఫ్యాక్టరీ నుంచీ గాలిలో తేలే బ్రిడ్జీల వరకూ నాలుగున్నర సంవత్సరాల్లో చేయలేని పనులను ఎన్నికలకు 4 నెలల ముందు, వస్తే చేస్తాం అని భ్రమలు కల్పించడం బాబుగారికే చెల్లు సాహో చంద్రబాబు! అని వ్యాఖ్యానించారు.



వాళ్లకు మా పార్టీలో చేరే అర్హత లేదు

ప్రకాశం, మేజర్‌న్యూస్: ఫిరాయింపు ఎమ్మెల్యేలు మళ్లీ పార్టీలోకి వస్తానంటే తీసుకోమని, వారికి ఆ అర్హత లేదని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ వైఎస్ జగన్‌పై జరిగిన హత్యాయత్నం కేసులో కేంద్ర దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) విచారణ చేపడితే సీఎం చంద్రబాబుకు భయమెందుకని ప్రశ్నించారు. చంద్రబాబు వ్యవహారం చూస్తుంటే ఈ కేసులో ఆయనతో పాటు పలువురి ప్రముఖుల పాత్ర ఉన్నట్లు అర్థమవుతుందన్నారు. ఇప్పటికైనా హైకోర్టు మంచి నిర్ణయం తీసుకుందని, న్యాయం జరుగుతుందనే నమ్మకం ఏర్పడిందని అభిప్రాయపడ్డారు. రాష్ట్ర పెద్దల ప్రోద్బలంతోనే ఈ హత్యాయత్నం జరిగిందని ఆరోపించారు. సరిగ్గా ఎన్నికల ముందు పెన్షన్లు పెంచడం రాజకీయమేనని మండిపడ్డారు. చంద్రబాబు చిత్తశుద్ధితో అమలు చేస్తారనే నమ్మకం లేదన్నారు. మాజీ కేంద్రమంత్రి పురేందశ్వరి పార్టీలోకి వచ్చే విషయం తనకు తెలియదని, వస్తే మాత్రం ఆహ్వానిస్తామన్నారు. సంక్రాంతిలోపు వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేసి నీళ్లిస్తానని సీఎం చంద్రబాబు చెప్పా రని, కానీ పనులు ఇంతవరకు పూర్తి కాలేదన్నారు. వైఎస్ జగన్ సీఎం అయితే వెలిగొండ ప్రాజెక్టును ఏడాదిలో పూర్తి చేస్తామన్నారు. సుబ్బారెడ్డిని కలిసిన బ్రెజిల్ బృందంగేదెల వృద్ధి, పాల వృద్ధికి బ్రెజిల్ టెక్నాలజీ అందించాలని గతంలో బ్రెజిల్ పర్యటన సందర్భంగా ఆ దేశ ప్రభుత్వాన్ని వైవీ సుబ్బారెడ్డి కోరారు. ఈ నేపథ్యంలో రాష్ట్రానికి వచ్చిన బ్రెజిల్ బృందం ఆయనను కలిసి ఈ విషయంపై సానుకూలంగా స్పందించింది.

ఓబీసీ కంటే
మోడీకి ఈబీసీయే ముద్దా ?

- గత ఎన్నికల్లో బీసీ ముద్ర వేసుకొన్న నరేంద్ర మోడీ
- ఇప్పుడు ఈబీసీ ముద్రకోసం తహతహ ?
- మండిపడుతున్న బీసీలు
- మా ఓట్లు తప్ప మా ప్రయోజనాలు పట్టవా అని ఆగ్రహం
- గత ఎన్నికల్లో మా వల్లే మోడీ ప్రధాని ఆయ్యారు : బీసీ వర్గాల వెల్లడి
- మా ప్రయోజనాలకు భంగం కలిగితే ఊరుకోమని హెచ్చరిక

(ఏపీ–పొలిటికల్ బ్యూరో): వచ్చే ఎన్నికలను దృష్టిలోవుంచుకొని చట్టసభలో జనాభా దామాషా ప్రకారం తమకు సీట్ల కేటాయింపులు, ఆదిశగా రిజర్వేషన్ల హామీ వస్తుందని ఆశించిన బీసీ వర్గాలు ఇటీవల కేంద్రం ఆమోదించి ఈబీసీ బిల్లుపై భగ్గుమంటున్నారు. బీసీగా చెప్పుకొన్న ప్రధాని నరేంద్రమోడీ అదే వర్గానికి అన్యాయంచేయడంపై బీసీ వర్గాలు మండిపడుతున్నాయి. దేశ జనాభాలో బీసీలు యాభైశాతానికిపైగా ఉన్నాయి. అంటే బీసీలు దేశంలోని ఏ రాష్ట్రంలోనైనా సరే, అదే సందర్భంలో లోక్‌సభ ఎన్నికల్లో ప్రధాని అభ్యర్థి భవిత్వం నిర్ణయించడంలోనూ బీసీ ఓట్లే కీలకం. అందుకే ప్రతిపార్టీ బీసీ ఓట్ల కోసం ఎన్నికలకు ముందు ఏదో ఒక హామీతో ముందుకు రావడం పరిపాటిగా మారింది. ఇదే రీతిలో 2014 ఎన్నికలకు ముందు నరేంద్రమోడీ తనకు తాను బీసీ అభ్యర్థిగా ముద్రవేసుకొన్నారు. ఒకే కుటుంబం దేశాన్ని పాలిస్తోందని, ఓ బీసీ దేశానికి ప్రధాని కాకూడదా అని నాడు బీజేపీ నాయకత్వం పదేపదే చెప్పి నరేంద్రమోడీని తెరపైకి తెచ్చింది. ఒక సామాన్యుడి ప్రధాని అయితేనే ఈ దేశ పాలనా వ్యవస్థలో మార్పువస్తుందని బీజేపీ శ్రేణులు ఢంకాబజాయించాయి. ఈ నేపథ్యంలో గత ఎన్నికల్లో లోక్‌సభ అభ్యర్థులుగా బీజేపీ వారినే మెజార్టీగా బీసీలు గెలిపించారు. కానీ ప్రధానిగా నరేంద్రమోడీ బాధ్యతలు చేపట్టాక బీసీ వ్యతిరేక విధానాలే ఎక్కువగా అమలయ్యాయని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇటీవల అగ్రకులాలలోని పేదలకు కూడా 10శాతం ఈబీసీకోటా కింద రిజర్వేషన్ కేటాయిస్తూ బిల్లును కేంద్రం ఆమోదించిన విషయం తెలిసిందే. బీసీ రిజర్వేషన్లకు భంగం కలగకూడదన్న ప్రతిపక్షాల డిమాండ్‌ను సైతం పరిగణనలోకి తీసుకోకుండా, బీసీ ప్రయోజనాలు కాపాడే విషయంలో ఎలాంటి స్పష్టత ఇవ్వకుండా మోడీ సర్కార్ ఈ బిల్లును ఆమోదించడంపై బడుగువర్గాలు భగ్గుమంటున్నాయి. వచ్చే ఎన్నికల్లో తమ తడాక ఏమిటో బీజేపీ సర్కార్‌కు చూపిస్తామని బీసీ నేతలు హెచ్చరిస్తున్నారు. బీసీ అభ్యర్థిగా ప్రధాని నరేంద్రమోడీ ఈ సామాజిక వర్గాలకు మేలు చేసే విధానాలను అనుసరించాల్సిందిపోయి బీసీ వ్యతిరేక విధానాలు అవలంభించడం ఏమిటీ అని బడుగు వర్గాలు మండిపడుతున్నాయి.



బీసీ ఓటర్లతోనే బీజేపీకి మెజార్టీ సీట్లు...


గత 2014 ఎన్నికలో ఎన్నడూ లేని విధంగా బీజేపీ 282 ఈ సీట్లు గెలుచుకొని సొంతంగా అధికారంలోకి వచ్చింది. దీనికి కారణం ఆ ఎన్నికల్లో యూపీ, రాజస్థాన్, మధ్యప్రదేశ్, బీహార్, ఛత్తీస్‌ఘడ్‌ల్లో ఉన్న మొత్తం 186 సీట్లలో 157 స్థానాలను బీజేపీ కైవసం చేసుకోగలిగింది. ఇక్కడ బీసీలు వన్‌సైడ్‌గా ఎస్సీ, ఎస్టీలు కూడా బీజేపీకి బాసటగా నిలవడంవల్లే ఆ పార్టీ మెజార్టీ లోక్‌సభ సీట్లు సాధించుకోగలిగిందని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. ఇక రాజస్థాన్ విషయానికి వస్తే 2014లో 25లోక్‌సభ సీట్లుకు గానూ 25 సీట్లను అక్కడ బీజేపీ గెలుచుకొంది. రాజస్థాన్‌లో అగ్రవర్ణాలు 17 శాతం కాగా, ఓబీసీలు 51 శాతం, దళితులు 31 శాతం దాకా ఉన్నారు. ఈ రకంగా చూస్తే బీసీలు వన్‌సైడ్‌గా బీజేపీ కేంద్రంలో సంపూర్ణ మెజార్టీతో అధికారంలోకి రాగలిగింది. కానీ బీజేపీ సర్కార్ మాత్రం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు బీసీ వ్యతిరేక విధానాలే అవలంభిస్తోందని బీసీ వర్గాలు మండిపడుతున్నాయి. బీసీ వర్గానికి చెందిన నరేంద్రమోడీ అయినా తమ సామాజికవర్గానికి మేలు జరిగే ఒక విధానపరమైన నిర్ణయం కూడా జరగలేదని పేర్కొంటున్నారు. పైగా బీసీ వ్యతిరేక విధానాలనే మోడీ సర్కార్ అవలంభిస్తోందని వారు మండిపడుతున్నారు.

మా తడాఖ చూపినా మార్పురాదా...?

దేశంలో మెజార్టీ ఓటర్లు బీసీలే. బీసీ వ్యతిరేక విధానాలను బీజేపీ అవలంభించిన ప్రతిసారి ఈ వర్గాలు ఏకమై బుద్ధిచెప్పాయి. ఇందుకు మంచి ఉదాహరణ బిహార్ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు. నాడు బీమార్ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలను తీసుకొంటే బడుగు వర్గాలే నిర్ణయాత్మక పాత్ర పోషిస్తాయి. 2015 అసెంబ్లీ ఎన్నికల ప్రచార సమయంలో ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భాగవత్ రిజర్వేషన్ల విధానంపై సమీక్ష జరగాలని పిలుపిచ్చారు. ఆ వ్యాఖ్య ప్రభావం ఎన్నికల్లో కనిపించింది. బీజేపీ కొన్నిచోట్ల ఓటమి పాలైంది కూడా అని రాజకీయ పరిశీలకులు పేర్కొంటున్నారు. ఇటీవల మధ్యప్రదేశ్, రాజస్థాన్, చత్తీష్‌ఘడ్ రాష్ట్రాలలో బీజేపీ ఓటమిపాలైన విషయం తెలిసిందే. ఇలా బీసీ వ్యతిరేక విధానాలతో బీజేపీ ఓటమిపాలవుతుంటే అదే బీసీలతో చెలగాటమాడే ప్రయత్నం కమలం పార్టీ నాయకత్వం చేయడం రాజకీయంగా దుమారం రేపుతోంది. ఇదే విషయమై బీసీ వర్గాలు సైతం ఆగ్రహం వ్యక్తంచేస్తున్నాయి. తమ తడాఖ ఏమిటో చూపినా కేంద్రంలోని బీజేపీ సర్కార్ తీరులో మార్పురాకపోతే 2019 ఎన్నికల్లో తమ సత్తా ఏమిటో చూపిస్తామని బీసీ వర్గాలు సంఘటితమవుతున్నాయి.

20శాతం లోపు అగ్రకుల ఓట్లతో బీజేపీ నెగ్గుకొస్తుందా....?

దేశంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, ముస్లిం, మైనార్టీలు పోగా మిగిలిన అగ్రకుల జనాభా కేవలం 20లోపే. కొన్ని రాష్ట్రాలలో 10శాతంలోపు, కొన్ని రాష్ట్రాలలో 15శాతం లోపు, మరికొద్ది రాష్ట్రాలలో మాత్రమే 20శాతం లోపు ఓటర్లు అగ్రకులాలకు చెందిన వారు ఉన్నారు. 2014 ఎన్నికలకు ముందు బీసీ ముద్రవేసుకొన్న ప్రధాని నరేంద్రమోడీ ఈ సారి బీసీలను పక్కనెట్టి ఓసీలను దగ్గరచేసుకోవడం వెనక ఉన్న ప్రధాన ఉద్దేశం ఏమిటీ అని బీసీ వర్గాలు ప్రశ్నిస్తున్నాయి. ఏ పార్టీ విజయానికైనా సరే తమ మెజార్టీ ఓట్ల అవసరమని, కానీ మోడీ సర్కార్ ఏ ధైర్యంతో తమను కాదని కేవలం ఓసీలను దగ్గరకు చేర్చుకొంటోందని బీసీ వర్గాలు ప్రశ్నిస్తున్నాయి.



కాపీ కొట్టే నిన్ను నమ్మే పరిస్థితి లేదు

విజయసాయిరెడ్డి ట్వీట్



హైదరాబాద్, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ విజయసాయిరెడ్డి మరోసారి వ్యంగ్యోక్తులు సంధించారు. 'మా పార్టీ అధినేత జగన్ ప్రకటించిన నవరత్నాలను కాపీకొట్టి పింఛన్‌లు పెంచుతూ ఎన్నికల ముందు మీరెన్ని ప్రకటనలు చేసినా ప్రజలు మిమ్మల్ని నమ్మరు' అని ఎద్దేవా చేస్తూ ట్వీట్ చేశారు.

ప్రజలు అధికారం అప్పగిస్తే నాలుగున్నరేళ్లపాటు రాష్ట్రాన్ని గాలికి వదిలేసి అవినీతి సామ్రాజ్యాన్ని విస్తరించుకున్నారని, ఇప్పుడు మీకు ప్రజలు గుర్తుకు వచ్చారా అని ప్రశ్నించారు. రోగిని కోమాలోకి నెట్టేసి వెంటిలేటర్ పెట్టినట్లు మీ తీరుందని ఎద్దేవా చేశారు.

హైదరాబాద్‌లో గ్యాంగ్ రేప్

16 ఏళ్ల బాలికపై 11 మంది దుండగుల అత్యాచారం



హైదరాబాద్, మేజర్‌న్యూస్: నగరంలోని కామాటీపురా పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం చోటు చేసుకుంది. గొల్లాకిడికి చెందిన 16 ఏళ్ల మైనర్ బాలికపై 11మంది దుండగులు సామూహిక అత్యాచా రానికి పాల్పడ్డారు. కామాటీపుర పోలీస్ స్టేషన్‌లో బాధితురాలి కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేయ డంతో విషయం వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గొల్లాకిడికి చెందిన 16ఏళ్ల బాలికపై 11 మంది కామాంధులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. అత్యాచారం చేసిన సమయంలో వీడి యోలు తీసి బాధితురాలిని బెదిరిస్తూ నరకం చూపించారు. ఈ విషయాన్ని బయటపెడితే సోషల్‌మీడియాలో వీడియో పెట్టి వైరల్ చేస్తామని బెదిరింపులకు దిగారు. కామాంధుల చేష్టలతో విసిగిపోయిన బాధితురాలు ఈ విషయాన్ని కుటుంబసభ్యులకు చెప్పింది. దీంతో తల్లిదండ్రులు గత నెల 24న కామాటీపుర పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాలికపై గత నాలుగేళ్ల నుంచి అత్యాచారానికి పాల్పడినట్లుగా వైద్యుల రిపోర్టులలో తేలిందని తల్లిదండ్రులు చెప్పారు. ఆదివారం సుమారు 200 మంది స్థానికులు పోలీస్‌స్టేషన్ వద్దకు చేరుకుని ఆందోళన చేపట్టారు. నిందితులకు పోలీసులు సహకరిస్తున్నారని బాలిక తల్లిదండ్రులు ఆరోపించారు. బాలికకు నరకం చూపించిన కామాంధులను కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు.

'బాబు కూడా జగన్ బాటలోకి'



విజయనగరం, మేజర్‌న్యూస్: ఏపీ ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాదయాత్రని విజయవంతం చేసినవారికి వైసీపీ ఎమ్మెల్సీ కోలగట్ల వీరభద్రస్వామి ధన్యవాదాలు తెలిపారు. సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న ప్రజలకు జగన్ పాదయాత్ర భరోసాని, ధైర్యాన్ని ఇచ్చిందని అన్నారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పాదయాత్రకు భయపడి దిక్కులేని పరిస్థితిలో చంద్రబాబు ఫించన్లను పెంచారని పేర్కొన్నారు. జగన్ అధికారంలోకి రాకముందే విజయం సాధించారని ఆయన వ్యాఖ్యానించారు. ఏపీకి ప్రత్యేక హోదా కోసం వైసీపీ అలుపెరగని పోరాటం చేస్తోందనీ, చంద్రబాబు యూటర్న్ తీసుకుని జగన్ బాటలోకి వచ్చారని తెలిపారు. బీజేపీ, టీడీపీలకు దోస్తీ చెడితే అది రాష్ట్రానికి ఆపాదించడం ఎంతవరకు సరిఅని ఆయన ప్రశ్నించారు. కేసుల నుంచి తప్పించుకోవడానికీ, రాజకీయ అండకోసం చంద్రబాబు కాంగ్రెస్ పంచన చేరారని విమర్శించారు. జగన్‌పై జరిగిన దాడి కేసును ఎన్ఐఏ నుంచి పక్కదారి పట్టించాలని చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. ఎన్ఐఏ దర్యాప్తులో పూర్తి నిజనిజాలు వెలుగులోకి వస్తాయని ఆయన అన్నారు.

కిట కిటలాడుతున్న ప్రయాణ ప్రాంగణాలు

- ఆటోలు, క్యాబ్‌లు... మెట్రోలోను రద్దీ
- ప్రత్యేక బస్సులు నడుపుతున్న ఆర్టీసి



హైదరాబాద్, మేజర్‌న్యూస్: సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రయాణ ప్రాంగణాలు జనం తాకిడితో కిటకిటలాడుతున్నాయి. సంక్రాంతి పండుగ నేపథ్యంలో బస్సులు, రైల్వే ఆపరేటింగ్ పాయింట్ల వరకు చేరుకోవడానికి మెట్రోరైలులో ప్రయాణికులు ఆశ్రయించారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రాంతాలకు వెళ్లడానికి నగరంలోని వివిధ ప్రాంతాల ప్రజలు ఉప్పల్, ఎల్బీనగర్, నాగోల్‌కు మెట్రోరైలులో వచ్చి, అక్కడి నుంచి బస్సులను ఆశ్రయించారు. రైళ్లలో స్వగ్రామాలకు వెళ్లేవారందరూ సికింద్రాబాద్‌తోపాటు నాంపల్లి రైల్వేస్టేషన్లకు మెట్రోరైలు ద్వారా చేరుకున్నారు. నగరంలో ఉంటున్న చాలా మంది ఆంధ్రప్రదేశ్, తెలంగాణ గ్రామీణ ప్రాంతాల నుంచి వలసవచ్చి ఉద్యోగులుగా, వ్యాపారులుగా, కార్మికులుగా స్థిరపడ్డవారున్నారు. వీరందరికీ సంక్రాంతి ముఖ్య పండుగ కావడంతో పండుగ సంబురాలు నిర్వహించేందుకు కుటుంబంతో సహా పల్లెలకు బయలుదేరుతున్నారు. పండుగకు ఎక్కువమంది గ్రామాలకు వెళ్తారని, ప్రయాణికులకు అనుగుణంగా అంచనావేసి రెగ్యులర్ బస్సులతో పాటు 5,252 ప్రత్యేక బస్సులను టీఎస్‌ఆర్టీసీ కేటాయించింది. ప్రత్యేక బస్సులను ఈ నెల 10వ తేదీ నుంచి 14వ తేదీ వరకు తెలుగు రాష్ట్రాలకు నడుపడంతోపాటు తిరుగు ప్రయాణం కోసం కూడా బస్సులను ఏర్పాటు చేస్తుంది. దీనికితోడు ఏపీఎస్‌ఆర్టీసీ కూడా తమ సర్వీసులను అందుబాటులోకి తెచ్చి హైదరాబాద్ కేంద్రం నుంచి సీమాంధ్ర ప్రాంతాలకు బస్సులను నడిపిస్తుంది. ప్రత్యేక బస్సులను నడిపించేందుకు ఉప్పల్, దిల్‌సుఖ్‌నగర్, ఎల్బీనగర్, ఆరాంఘర్, మియాపూర్, కూకట్‌పల్లి, లక్డీకపూల్, అమీర్‌పేట, ఎంజీబీఎస్, జేబీఎస్, కాచిగూడ, ప్రాంతాల నుంచి ఆపరేట్ చేస్తున్నాయి. ఇక ప్రైవేటు బస్సులు ఎప్పటి మాదిరిగానే డిమాండ్ ఉన్న ప్రాంతాలకు తమ సర్వీసులను నడిపిస్తున్నాయి. దక్షిణమధ్య రైల్వే పండుగకు కొన్ని నెలల ముందే ప్రత్యేక రైళ్లను ప్రకటించింది. ఇప్పటి వరకు 203 ప్రత్యేక రైళ్లను ఆపరేట్ చేస్తుంది. ఇందులో 60 అన్‌రిజర్వుడ్ రైళ్లను నడిపిస్తున్నది. విద్యార్థులకు సంక్రాంతి సెలవులు ప్రకటించడం, ఐటీ, ప్రభుత్వ ఉద్యోగులకు శని, ఆదివారాలు సెలవు కావడంతో పండుగ సెలవులు కలిసి రావడంతో చాలా మంది గ్రామాలకు ప్రయాణాలు మొదలుపెట్టారు. దీంతో నగరంలోని బస్టాండ్లు, రైల్వేస్టేషన్లు, ముఖ్య కేంద్రాలు జనంతో కిటకిటలాడుతున్నాయి. మరికొద్ది మంది ట్యాక్సీలు అద్దెకు తీసుకుని వెళ్తున్నారు.

బీజేపీ మళ్లీ అధికారంలోకి రాకూడదని కృషి చేస్తున్నా

ప్రజా శాంతి పార్టీ వ్యవస్థాపకుడు కేఏ పాల్



అమరావతి,సూర్యబ్యూరో: వచ్చే ఎన్నికల్లో తప్పకుండా తాము అధికారంలోకొస్తామని ప్రజా శాంతి పార్టీ వ్యవస్థాపకుడు కేఏ పాల్ మరోసారి జోస్యం చెప్పారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, వచ్చే లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ కు 100–110, బీజేపీకి 125 సీట్లు, తాను ఏర్పాటు చేయబోయే సేవ్ సెక్యులర్ ఇండియాకు 300 సీట్లు లభిస్తాయని జోస్యం చెప్పారు. బీజేపీ అధికారంలోకి రాకూడదని సుమారు రెండేళ్లుగాకృషి చేస్తున్నానని, టీడీపీకి ఓటేస్తే బీజేపీకి వేసినట్టేనని, ఎందుకంటే, ఎన్నికల తర్వాత మళ్లీ బీజేపీతో ఆ పార్టీ కలిసిపోతుందన్న అనుమానం వ్యక్తం చేశారు. మొన్నటి వరకూ రాహుల్ గాంధీని తిట్టిన తిట్టు తిట్టకుండా తిట్టిన చంద్రబాబు, ఇప్పుడు ఆయనతో కలిసి తిరుగుతున్నారని ఎద్దేవా చేశారు. అసలు, చంద్రబాబు పాలసీలు తనకు అర్థం కావట్లేదని, అందుకే, చంద్రబాబును చర్చకు రమ్మంటున్నానని అన్నారు. రూ. లక్షల కోట్లు తెచ్చి అభివృద్ధి చేస్తానని చెబుతున్న తనను చంద్రబాబు ఎందుకు పిలవట్లేదని ప్రశ్నించారు. చంద్రబాబుకు 82 సార్లు ఫోన్ చేసినా తనను పట్టించుకోలేదని చెప్పారు. రాష్ట్రాభివృద్ధిలో చంద్రబాబు ఎందుకు విఫలమయ్యారు? రాహుల్ ప్రధాని కారు, ప్రత్యేక హోదా ఎలా ఇస్తారు? అని ప్రశ్నించారు. పవన్ కల్యాణ్ తన తమ్ముడి లాంటి వాడని, తన సర్వే ప్రకారం ఆయన ఒంటరిగా పోటీ చేస్తే విజయం సాధించలేరంటూ వ్యాఖ్యలు చేశారు.

'ఏపీలో ప్రజాస్వామ్య వ్యతిరేక ప్రభుత్వం కొనసాగుతోంది'



న్యూఢిల్లీ,సూర్యబ్యూరో: వైసీపీ అధ్యక్షుడు, ఏపీ ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిపై హత్యాయత్నం కేసులో ఎన్ఐఏ చర్యలు చేపడితే మీకెందుకు భయం అంటూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి జీవీఎల్ నరసింహారావు ప్రశ్నించారు. వైఎస్ జగన్‌పై జరిగిన హత్యాయత్నాన్ని చంద్రబాబు డ్రామాగా చిత్రీకరించారంటూ మండపడ్డారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు రోజుకో మాట మాట్లాడుతున్నారని, అనేక సందర్భాల్లో ఆయన మాట మార్చారని అన్నారు. ఏపీలో ఉన్నది అధ్వాన్న ప్రభుత్వం అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్‌తో కుమ్మక్కైన వారు వేలకోట్ల రుణాలు లబ్ధిపొంది విదేశాలకు పారిపోయారని ఆరోపించారు.

ఏపీలో ప్రజాస్వామ్య వ్యతిరేక ప్రభుత్వం కొనసాగుతోందని విమర్శించారు. అవినీతి, అసూయతో ప్రభుత్వాన్ని కొనసాగిస్తున్నారని చెప్పారు.

పండుగ కోసం ప్రత్యేక రైళ్లు

దక్షిణ మధ్య రైల్వే సీపీఆర్వో రాకేష్



హైదరాబాద్,సూర్యబ్యూరో: సంక్రాంతి పండగ రద్దీ దృష్ట్యా ప్రయాణీకుల సౌకర్యం కోసం ఏడు ప్రత్యేక రైళ్లను దక్షిణ మధ్య రైల్వే ఏర్పాటు చేసింది. జనసాధారణ్ పేరు తో ఈ రైళ్లను ఆయా రూట్లలో నడప నున్నారు. హైదరాబాద్–విజయ వాడ,సికింద్రాబాద్– విజయవాడ, తిరుపతి–కాకినాడల మధ్య ఈ రైళ్లు అందు బాటులో ఉంటాయని దక్షిణ మధ్య రైల్వే సీపీఆర్వో రాకేష్ పేర్కొన్నారు. మరో వైపు పండగ డిమాండ్‌ను అధిగమించేందుకు మరికొన్ని రైళ్లకు అదనపు బోగీల ను ఏర్పాటు చేశారు. సంక్రాంతి పండగకు ఇళ్లకు చేరేందుకు ప్రజలు పెద్ద సంఖ్యలో చేరుకుంటుండటంతో ప్రధాన రైల్వేస్టేషన్లు ప్రయాణీకులతో కిక్కిరిశాయి.

శ్రీశైలం సమీపంలో లోయలోకి దూసుకెళ్లిన బస్సు



కర్నూలు,సూర్యబ్యూరో: జిల్లాలోని శ్రీశైలం సమీపంలో ఆదివారం ఉదయం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. శ్రీశైలం దగ్గరలోని చిన్నారుట్ల వద్ద ఓ ప్రైవేట్ బస్సు అదుపుతప్పి లోయలోకి దూసుకెళ్లింది. ఘాట్ రోడ్డులో బస్సు ప్రహరీగోడను ఢీకొట్టడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. అయితే డ్రైవర్‌చాకచక్యం వల్ల ఈ ప్రమాదం నుంచి ప్రయాణీకులు సురక్షితంగా బయటపడ్డారు. ఈ ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో దాదాపు 50 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. బస్సు బ్రేకులు ఫెయిల్ కావడంతో ప్రమాదం జరిగిందని డ్రైవర్ చెప్పారు. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు పరిస్థితిని సమీక్షించారు. ప్రయాణీకులను సురక్షితంగా బస్సులోనుంచి కిందకు దించారు. బస్సులో ఉన్న ప్రయాణికులందరూ మహారాష్ట్రకు చెందినవారని పోలీసులు వెల్లడించారు.

'వైఎస్సార్ ఎప్పటికీ కాంగ్రెస్ నాయకుడే'



కడప, మేజర్‌న్యూస్: అఖిల భారత కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి మొయిప్పన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖరరెడ్డి కాంగ్రెస్ నాయకుడని, ఎప్పటికీ ఆయన తమ పార్టీ సొత్తు అని అన్నారు. వైఎస్ వారసుడిగా జగన్ చెప్పుకుంటున్నా, అది చెల్లుబాటుకాదన్నారు. కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రాజశేఖర్‌రెడ్డిని ముఖ్యమంత్రి చేసింది కాంగ్రెస్ పార్టీ అని, ఆయన అమలు చేసిన పథకాలు కూడా కాంగ్రెస్ సొంతమన్నారు. తమ పార్టీ పథకాలను కాపీకొట్టి జగన్ ప్రకటిస్తున్నారని ధ్వజమెత్తారు. బీజేపీతో ఆయన ఇప్పటికే మిలాఖత్ అయ్యారని, ప్రత్యేక హోదా ఇవ్వమని బీజేపీ తేల్చిచెప్పినా పాదయాత్రలో కనీసం ఆ పార్టీని ప్రశ్నించలేకపోయారని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి హోదా ఇచ్చే విషయంలో తమ పార్టీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ స్పష్టమైన వైఖరితో ఉన్నారన్నారు. దుబాయ్‌లో జరిగిన కార్యకర్తల సమావేశంలోనూ హోదాపై రాహుల్ మాట్లాడిన విషయాన్ని గుర్తు చేశారు. రాష్ట్రంలో టీడీపీ, కాంగ్రెస్ పొత్తు అంశం అధిష్ఠానం చూసుకుంటుందని చెప్పారు. రానున్న ఎన్నికల్లో సమర్థులకే టికెట్లు కేటాయిస్తామని తెలిపారు. పదవుల కోసం కాంగ్రెస్ పాకులాడదని, ప్రజా సంక్షేమమే తమకు ముఖ్యమని చెప్పుకొచ్చారు. బూత్ స్థాయి అధికారులకు త్వరలో శిక్షణ ఇస్తామని చెప్పారు. హైకమాండ్ శక్తి ప్రాజెక్టు ద్వారా కార్యకర్తలు తమ పేర్లను మొబైల్, ఓటరు గుర్తింపు కార్డు ద్వారా నమోదు చేసుకోవాలని, రాహుల్‌గాంధీ కార్యకర్తలతోనే నేరుగా మాట్లాడుతారని చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ భిన్నమైన పరిస్థితి ఎదుర్కొంటున్నా పుంజుకుంటోందని తెలిపారు.

ఏపీ రేషన్ డీలర్లకు సంక్రాంతి కానుక



అనంతపురం,సూర్యబ్యూరో: రేషన్ డీలర్లకు ప్రభుత్వం సంక్రాంతి కానుక ప్రకటించింది. ప్రస్తుతం ఇస్తున్న కమీషన్ పెంచడంతోపాటు ప్రతినెలా 85శాతం సరుకులు పంపిణీ చేసిన డీలర్లకు ప్రోత్సాహకంగా రూ.2వేల నగదు ఇవ్వాలని నిర్ణయించింది. జిల్లావ్యాప్తంగా 2,900 ఎఫ్‌పీ షాపులు నడుస్తున్నాయి. ఇదివరకు క్వింటాల్ సరుకు పంపిణీకి 70పైసలు కమీషన్ ఇచ్చేవారు. దాన్ని ప్రస్తుతం రూ.1కి పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. తద్వారా కరువు జిల్లాలో డీలర్లకు లబ్ధిచేకూరనుంది. జిల్లాకు ప్రతినెలా 20వేల మెట్రిక్ టన్నుల బియ్యం సరఫరా అవుతోంది. అలాగే 700 మెట్రిక్ టన్నుల రాగులు, 250 మెట్రిక్‌టన్నుల జొన్నలు సరఫరా అవుతున్నాయి. ఇదివరకు క్వింటాల్ బియ్యం, రాగులపై 70పైసలు కమీషన్ ఇస్తూవచ్చారు. తాజాగా రూ.1లు చొప్పున ఇవ్వనున్నారు. ఒక్కో కార్డుదారుడికి బియ్యానికి బదులుగా 2 కేజీల జొన్నలు, 3 కేజీల రాగులు పంపిణీ చేస్తున్నారు. అలాగే జొన్నలు, గోధుమ పిండికి ఇదివరకే క్వింటాల్‌కు రూ.1 చొప్పున ఇస్తున్నారు. ప్రభుత్వ నిర్ణయంపై ఎఫ్‌పీ షాపు డీలర్ల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటరామిరెడ్డి, నాయకులు పరంధామచౌదరి, కొండయ్య, శ్రీనివాస చౌదరి, శీనా, అల్తాఫ్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు. పలు రకాల డిమాండ్లతో ఇటీవల తాము సమ్మెలోకి వెళ్లాలని నిర్ణయించగా ప్రభుత్వం చర్చలు జరిపి హామీ ఇవ్వడంతో విరమించామని ఆ సంఘం నాయకులు తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు కమీషన్ పెంచడం శుభపరిణామన్నారు.

వెన్నెల ముంగురులు



వెన్నెల ముంగురులు వుడమిపై జీరాడు వేళ
చల్లని నడిరేయి సడి చేయువేళ
అలసిన నువ్వు,నిదుర కౌగిట బిగియువేళ
నిన్నలా చూస్తూనే వుంటాను
మురిపెం గా..అపురూపంగా.
గాఢ నిద్దురలోనూ ముద్దొచ్చే అధరాలు
నిగూఢంగా నవ్వు రవ్వల్ని వెదజల్లుతాయి
ప్రగాఢంగా ప్రణయముద్రలు వేస్తుంటాయి
గూఢచారినై కలల్ని వెంబడిస్తాను
నీ గుండెలోని నా ప్రతిబింబం వెక్కిరిస్తుంది
వెనక్కి వస్తాను.. నీకు మెలకువ వచ్చేలోగా
వేకువ పొడిచేలోగా.

–డా.డి.వి.జి.శంకరరావు, విజయనగరం
9440836931.


నిత్య సూర్యుడై



నరేంద్రుడు వివేకానందుడై
కాషాయ వస్త్రము కట్టి
కమండలము చుట్టి
నిత్య సూర్యుడై వెలుగుతూ
ఆకర్షణీయమైన రూపంతో
మెరుస్తున్న కళ్ళుతో
రాజాది రాజై హిందుత్యం
కోసం జీవితాన్ని అర్పించి
పూరిగుడిసెల్లో గుడారాలో
తలదాచి కటిక నెలలో నిద్రించి
కాలినడకన నడిచి
అనేక మంది సాధువుల
సాంగత్యంలో గడిపి
ప్రజలే తన ఆస్తి
హిందుత్వమే తన ఊపిరిగా
భరతమాత ముద్దు బిడ్డగా
నలుమూలలు బ్రహ్మరదం పట్టగా
దేశదేశాంతరాలలో గురువుగా
వీదేశీయులే నమస్కరించగా
మహా మహులే తలలు దించగా
అధ్యాత్మికతే ఊపిరిగా
భగవంతుడి సేవలో తడిసి
పదిమంది యువకుల్ని నాకివ్వండి
ఈ దేశ స్వరూపాన్నే మార్చేస్తానని
.యువతరానికి స్ఫూర్తిగా
తన మాటలతో అందరిని
ప్రోచ్ఛహిస్తూ
భారతదేశాన్నికి నిరంతరం శ్రమించి
తనుమనః ప్రాణాలన్ని అర్పించి
అమర వీధుడై నాలుగు దశాబ్దాలకే
వీరమరణం పొందెను....
ఓ యువతా మేలుకో దేశంకోసం
శ్రమించు
అవినీతిని ప్రశ్నించు నీవు ఓ
వివేకానందుడు కావాలి
భారతదేశ కీర్తి పతాకాన్ని
ఎగురవేయాలి
స్వామి వివేకానందుడి ఆశల్ని
ఆశయాల్ని
నెరవేర్చు జై హింద్

– శివేగారి చిన్నికృష్ణ
పలమనేరు

మోచీ



ఆ కళ్ళలోని చూపులు
దారిన నడిచే పాదాలను
స్పర్శిస్తుంటాయి
ఆ పాదాలు తమ వద్దకు
సమీపిస్తున్నప్పుడు
గుండెలో ఎన్నో ఆశలు జన్మిస్తాయి

ఆకలి వలయంలో చిక్కిన
ఆ శ్రమ జీవుల బంధాలు
ఏ పలకరింపుల కోసం వేచి చూడవు
తమ రెక్కల శ్రమనే నమ్ముకున్న
ఆ జీవితాల బ్రతుకు చిత్రమే
'తెగిన చెప్పులు'

కుట్లు వేయడమో !
రంగు వులమడమో ! ... తప్పించి
ఎదురు నిలబడ్డ వ్యక్తి గురించిన
ఏ విషయాన్ని...
ఏ కోణంలోనూ చూడరు
ఎందుకంటే ! వారి జీవన బ్రతుకు
ఆ తెగిన చెప్పులే కాబట్టి

అర్ధాంతరంగా ఆగిన నడకలు
తెగిన చెప్పులు
వారి చీకటి బ్రతుకులకు
వెలుతురు కిరణాలు

ప్రతి ఉదయం....
వారి హృదయం
ఫుట్ పాత్ ల పైన
ఆశల ఆలయాలను
నిర్మించుకుంటూ
సరిపోని ఆదాయలతో
బ్రతుకు పోరాటం సలువుతుంది

కలలు కళ్ళలోనే కరిగిపోతూ
భవిష్యత్తు ఆశలు
కాలంలో కన్నీరౌతూ
జీవిత అక్షరాలు.... తెగిన చెప్పులపై
సంతకం పెడుతూనే వుంటాయి

నిశ్శబ్దం నుండి శబ్దం కోసం
చీకటిలో నుండి వెలుతురు కోసం
ఆకలి నుండి రక్షణ కోసం
'మోచీ' జీవితం స్వప్నిస్తూనే
ఉంటుంది

– మహ్మద్ నసీరుద్దీన్
9440237804

ఇలాంటి కవిత్వం ఇంకా ఇంకా కావాలి

కవిత్వమొక తీరని దాహం... ఈ వాక్యం పోలిక సరిగ్గా ఇలాంటి సందర్భంలోనే సరిపోతుంది...ఎందుకంటే ఈ కవి మామూలోడు కాదు... చేను గట్టును పియానో చేసి పంట కాల్వ లాంటి పదాలను గలగల పారించగలడు.... పూలండోయ్ పూలు అంటూ తన కవిత్వ వాక్యసుమాలను పరిచయం చేయగలడు...అమ్మను వాస్తు శిల్పిని చేసి నాన్నను చెట్టు తో పోలుస్తారు, స్నేహాన్ని అపురూపంగా రాస్తూ మిత్రుడొచ్చిన వేళ అంటారు...ఇదిగో ఇప్పుడేమో ఇలా దేశంలేని ప్రజలు అంటూ నిరసన గంప తలకెత్తు కున్నారు...

ఈయన కవిత్వం ఏడు రంగుల భావాల కలనేత, ఈయన ప్రతి వస్తువు తోను మాట్లాడతారు, ఇప్పుడు తన తాజా కవిత్వంలో అలలకు కలలకు శిరసు వంచి విన మ్రంగా ఆయన కవిత్వాన్ని అంకితమిచ్చారు.

// ' // Things don't go away, They become you. There is no end T.S.Eliot //


ఈయన పేరు ప్రసాదమూర్తి...తను పంచే అక్షరాలన్నీ కళ్ళకద్దుకోవలసినవే ... భక్తితో కాదు ప్రేమతో..

ఇదిగో ఇందాక గుడికాడ కలిసి ఆయన ప్రసాదం పెట్టిన నా పిడికిలి పొట్లం విప్పుతున్నాను.. ఈ కవితా సంపుటి // **దేశం లేని ప్రజలు** // లో ఎవరెవరు ఎలా ఎందుకు నిరాశ్రయులయ్యారో వారికి ఈయన హృదయ దేశం లో ఎలా ఆశ్రయం కల్పించారో చూద్దాం రండి...

ముందుగా టైటిల్ కవిత ...ఈ ఒక్క కవిత చాలు ఈయనకు ఒక గొప్ప అవార్డు దక్కటానికి నేను గట్టిగా అనుకున్నా...అయిపోతుంది వచ్చి తీరుతుంది...చదివితే మీరుకూడా అంటారు...నామాట నిజమని....

కొన్ని కులాలు జాతులకు జాతీయంగా అంతర్జాతీయం గా ఎదురవుతున్న అభద్రతా భావం గురించి నిఘా చూపులు నింద మాటలు దిగబడి అల్లాడుతున్న ఆ బాధితు ల పక్షాన ఈ కవి తన గొంతుక వినిపించారు...// అక్కర్లేని మిగులు జనం// **గుండెల్ని చీల్చి దేశ పటాన్ని చూపించినా** // // **మొలకెత్తిన చోటు నాదే అని మొక్క మొరాయిస్తే కుదరదు.**// ..ఈ వాక్యాల్లో అభాగ్యుల దుస్థితిని ఎలా ఎరుక చేశారో కదా...చదువుతున్నంత సేపు రోహింగ్యాలు , సిరియాలు సముద్రాలను ఈదుతూ కనిపించారు..

// **కళ్ళారా ఏడిస్తే ఎంత బావుంటుందో మనసారా స్నాన ం చేసినట్టు** // వహ్ ఇంతకన్నా గొప్ప రిలీఫ్ వాక్యమేముం టుంది...// **పిల్లలకు చేయిపట్టి నడవటం నేర్పినట్టు మన సుకు ఏడువు నేర్పాలి.**// ..అరె..అరరే...ఇక ఒక్క సారన్నా ఈ వాక్యంకోసం ఏడవ కుండా ఉంటా రే... చదివిన వారెవరైనా... కొండంత బాధను గుండెల్లో ఒంపుకొని సముద్ర మంత దుఖా న్ని కళ్ళలో నింపుకొని ఉంటే ఆ బరువు కుంగ దీస్తుంది మనిషిని... కానీ ఆ కష్టాన్ని తలు చుకొని ఒక్కసారి ఏడ ిస్తే మనసు వాన వెలిసి న ఆకాశంలా మారు తు ంది... ఎందుకంటే అప్పటి వరకూ ఆవరించిన వేదనపేరు దిగు లు మబ్బు కనుక..



పుస్తక సమీక్ష

కొంచెం స్వేచ్ఛ అనే కవితలో .... //**కొంచెం స్వేచ్ఛ చాలు ప్రాణాలదేముంది నేను నడవకూడదంటే కాళ్లు రాయ కూడదంటే చేతులు నరుక్కోండి**

నేను చూడకూడదా ! నా కళ్ళు పీకండిమాట్లాడకూడ దా నా నాలుక చీల్చండి పిడికెడు స్వేచ్ఛ మిగిలిన చాలు//

స్వేచ్ఛ కోసం ఈ కవి ఎక్కడ దాకా అయినా వెళ్లేందుకు సిద్ధ పడతారు **ప్రాణం పోతే ఏ తల్లి కడుపులోన మళ్లీ ఊపిరి పోసుకుంటా నంటూ ప్రాణాలదేముంది** అంటారు, స్వేచ్ఛ కోసం చిట్టి చివరి నిద్ర బొట్టు దాకా శ్రమిస్తాం అంటారు, నిజమే కదా స్వేచ్ఛ లేని జీవితం కటకటాల చీకటి గుహ, ఆ గుహలో ఎవరైనా ఉండడానికి ఇష్టపడరు **ఉన్నవాళ్లంతా బానిస బతుకు బతుకుతున్నవారే అలాంటి బానిస బతుకు తనకొద్దు** అంటారు కవి ఇక్కడ..

చెరువు కేరింత చూపిస్తారు ఈ కవితలో //**నన్ను చూస్తే మా ఊరి చెరువు నిక్కరు విప్పి గంతులేసేది నాకు తెలుసు తనతో పాటు తనలో ఆటలు ఆడుకుందాం రమ్మని ఆ కవ్వింపు** //

చెరువు గురించి మాట్లాడేందుకు ప్రతి కవి ఇష్టపడతారు కానీ ఈ కవి ఏకంగా చెరువు నిక్కర్ విప్పి గంతులేస్తుంది అంటారు, కానీ చెరువు చూస్తే మొత్తం మారిపోయినట్టు అనిపిస్తుంది అంటూ నాస్టాల్జియా చేస్తారు ,**ఒకప్పుడు పెద్ద పెద్ద తామరాకుల మీద సూర్యుడి నడిచేవాడనీ పదిలపరుచుకున్న జ్ఞాపకం** అలా లేదని వాపోతారు

// **నేనే దారి తప్పానో మా ఊరే దారి తప్పిందో కొంచెం తికమక**// ఈ మాటల్లో ఎంత బాధ కల్లాకపటం లేని చెరు వు చల్లా చెదురైందన్న దిగులు, ఒకప్పటి తేట నీళ్లు ఇప్పు డు పసరు కంపుకొడుతున్నాయి అంటూ ఎంత బాగా చెబు తారో, ప్లాస్టిక్ మహమ్మారి తన చెరువుని కబలించిం దని, చెరువు మారిపోయిందని తారుమారయిందని, చెరువు నీరు తాగి ఇంత వాడినయ్యానని ఇప్పుడు ముక్కు మూసు కొని నడవమని ఆ చెరువే పేదరాశి పెద్దమ్మ ల చెబుతుంటే గుండె చెరువు అయిందని, ఊరికి చిరునామా అయిన చెరువు చేతబడి చేసిన చిన్నపిల్లలా ప్లాస్టిక్ మైకం కమ్మి నన్ను నన్నుగా చూడడం మానేసిందంటారు

షేరింగ్ ఆటోకవితలో... //**వచ్చిన ప్రతి ఆటో ఎక్కను ఏదో రా బాబు ఆటోలో ఆమె ఉండాలి ఆమె ఉంటే బతుకు వాసన వేస్తుంది**// గొప్ప కవిత బాగా నచ్చిన కవిత

హ్యాండ్ బ్యాగ్‌లో సంసారం సర్దుకుని అంటూ తాగు బోతు భర్త బెదిరింపు మాటల తో సెల్ ఫోన్ కి చెమటలు పడతాయి అంటూ పనికి వెళ్లే ప్రతి సామాన్య స్త్రీ మూర్తిని ప్రస్ఫుటిస్తారక్కడ, మౌనం చెప్పే కథలు గొప్పవంటారు..

// **చీకటి తలువులు తోసుకొని ఇంట్లో అడుగు పెడుతుంది పిల్లలు భర్త ఆమెను వాటేసుకుంటారు ఎవరి ఆకలి వారిది**// అంటారి ఇంకో కవితలో.. చాలు ఈ మాట లు చాలు ఆమెను ఆమె గా చూసే మనుషులెందరో తెలియ దు కానీ ఆమెను చూసిన కవి మాత్రం ప్రసాద మూర్తి , ఎవరాకలి వారిదే అంటూ గొప్ప సత్యాన్ని మరొకసారి మనందరికీ గుర్తు చేస్తారు, ఎంతమందో ఎన్నో ముసు గుల్లో మౌనంగా బతుకుతుంటారు వారందరికీ ఈ కవిత అంకితం చేసినట్టే..

తాతకోసం కవితలో // **అతని ముఖం నిండా ముడత లు పడ్డ చరిత్ర** // తాత వారసత్వానికి ఊట ముడుతలు పడ్డ చరిత్ర అంటూ ఎంత బాగా చెప్పారు, సరళమైన భాష తో సంక్లిష్టమైన భావాలను తన కలం నుండి అందించిన ప్రసాద మూర్తి గారి కవిత్వం అద్భుతం.

ఇలా చెబుతూ పోతే ఒక కవిత కాదు అన్ని అన్ని దేనికదే ప్రత్యేకం, వస్తువేదైన అరుదైన టోన్ తో వ్యక్తీకరిం చడం ఈకవికి అలవాటు,మనుషల్లా మసలాల్సిన వాళ్ళు మృగాలైనప్పుడు దేశంలో బ్రతకాల్సిన ప్రజలు వలస వాద నల్లో బలైతున్నప్పుడు ఈ కవిత్వం నోరువిప్పుతుంది ప్రతి పరిస్థితిని కళ్ళకు కట్టినట్లు చూపెడుతుంది, నెగిటివిటీ ని ఎండగడుతూ పాసిటివిటీ వైపు అడుగులు వేస్తోంది,

చాలా చోట్ల జరుగుతున్న విషయాలను సందర్భాను సారంగా అసంబద్ధ ప్రక్రియల జోలికి పోకుండా మనల్ని ఆ కవిత్వంలోకి తీసుకెళతారు ఈ కవి ..ఇలాంటి కవితా సంపుటిలు మరిన్ని రావాలని కోరుతూ

– సుభాషిణి తోట

వాడిని చూస్తుంటే..!



నిరంతరం కాలంతో పోటీపడుతూనే
వాడితో కరచాలనం
చేయాలనిపిస్తుంది
వాడి బాల్యంలోకి తొంగిచూస్తూనే
పసిమొగ్గలా వికసించాలనిపిస్తుంది

బయటికెళ్ళి సమస్యల
గుదిబండతోఇంటిలో
కడపను దాటి అడుగు పెడతానా
వాడి ముఖం
వాసంతసమీరంలా ఎదురొస్తుంది
వికసించే మల్లెపూవై
పరిమళాన్ని వెదజల్లుతుంది

సమాజంలోని గంపెడు సంతనంతా
మోయలేని భారంతో మోసుకొస్తానా
వాడి పలకరింపు ఔషధంలా
పనిచేస్తుంది
పన్నీటి జల్లై ఒళ్ళంతా
వులకరింపజేస్తుంది

అనంతసందేహాలతో
సతమతమవుతూ
అలసిపోయి ఇంటికి వస్తానా
వాడి చిరునవ్వు ఆయుస్సు పోస్తుంది
మనసంతా లేపనమై
అల్లుకుంటుంది

దిగులు శిశిరంతో దిగాలుపడుతూ
భారమైన మనస్సుతో
అడుగులు వేస్తానా
వాడి చిలుకపలుకులు ప్రేమను
పంచుతాయి
తొలకరి జల్లులా ఆనంద
సంబరాలవుతాయి
వాడి ఉత్సాహం ముందల
అలసట అమాంతం ఎగిరిపోతుంది
వాడి ఉల్లాసం ముందల
మనస్సు కొత్త ఊపిరి
పోసుకుంటుంది

వాడిని చూస్తుంటే.....
నాకెందుకో బాల్యంలోకి
వెళ్ళాలనిపిస్తుంది
పసిపిల్లాడినై వాడితో జత
కట్టాలనిపిస్తుంది
వాడితో ముచ్చట్లాడి
ముద్దివ్వాలనిపిస్తుంది

వాడినే చూస్తుంటే.....
ఎప్పుడూ బాల్యాన్నై
ఉండిపోవాలనిపిస్తుంది
తొలకరిమేఘమై
వసంతమవ్వాలనిపిస్తుంది
వాడితో పూలబాటై
నడవాలనిపిస్తుంది
వాడితో పూలబాటై
నడవాలనిపిస్తుంది

– డాక్టర్ భీంపల్లి శ్రీకాంత్
9032844017

తండ్రి ఆవేదన



రెక్కలు ముక్కలు చేసి
అల్లారుముద్దుగా పెంచి
అందరికి కంటే గొప్పగా
అంగరంగ వైభవంగా
కళ్యాణం జరిపించి
ఓ ఇంటివాన్ని చేస్తి
అష్ట ఐశ్వర్యం చేతికిచ్చి
ఆనందంగా వుండమంటి

కాలం కన్నెర్ర జేసే...
పిల్ల గుడ్డునెక్కిరించే..
నేను భారమని చెప్పి...
బయటకు గెంటివేసే...
రాబందుల బిడ్డలు....
రాక్షస బుద్ధులు....
జాలిలేని మనుషులు
దయలేని కఠినాత్ములు
కనికరం లేని కసాయిలు....

నడవలేని కాలం....
మోయలేని భారం
బ్రతుకు భారమాయె
గుండె మండిపోయె....
ఆకలి అలమటింపులు
ఓపిక లేని బతుకులు
ఎన్నాళ్లు ఇలా జీవనం
అలుపెరుగని ప్రయాణం
ఆలి లేని అంధకార జీవనం....
చేతిలో నీళ్లుపోసే దిక్కులేక....
మంచి చెడు చూసే తోడులేక
దిక్కులేని వాడినై
ఊపిరి గాల్లో
దేహం మట్టిలో
కలిసిపోయేలా ఉంది
కనీసం చివరి శ్వాసలో
నా బిడ్డల్ని చూడాలని
నిరీక్షిస్తూ.... ఓ తండ్రి

– శివేగారి చిన్నికృష్ణ.
6300318230

మా ఊరి పెద్ద పండగ



మా పల్లె జానపదం జాతర చేస్తున్నది
పెద్ద పండగ కోలాహలం కళ్ళ ముదరుంచినది.
మూడు రోజుల పండగ ముస్తాబవుతున్నది
ముత్యాల ముగ్గుల ముంగిలి మురిసిపోయింది.
ఏ లోగిలిలో చూసినా
ఎన్నో రంగుల రమణీయత ఉన్నది.
ప్రతి ఇల్లూ ఒక రైతు దేవాలయమైనది.
సూర్యుని కాంతుల మెరిసే పల్లెలు
సూడముచ్చటగున్నవి ,
గొబ్బిళ్ళ వాకిళ్ళు గొప్పగా గోచరిస్తున్నది .
కొత్త బియ్యం పొంగలి
కుత కుత ఉడుకుతున్నది.
పడుచుల పట్టు పరికిణీలు ప్రణయగీతం
పాడి పరవశింప చేస్తున్నవి.
మకర రాశి మనుష్యుల మధ్య
దూరాలను చెరిపేస్తున్నది.
హరిదాసుల తత్వాలు జీవిత
తాత్పర్యాలు తట్టి చెబుతున్నది.
ఎంతో గొప్పగా వస్తున్న పిండి వంటల
వాసనలు నిండు నూరేళ్ళ తృప్తినిస్తున్నవి.

–సింగంపల్లి శేష సాయి కుమార్,
8639635907

ఆవిష్కరణ సభ

రమేష్ కార్తీక్ నాయక్ (బల్దేర్ బండి) కవిత్వ సంపుటి 20 జనవరి 2019 రోజున రవీంద్రభారతి మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో కవి యాకూబ్ అధ్యక్షతన సౌభాగ్య ఆవిష్కరి స్తారు.గుంటూరు లక్ష్మి నర్సయ్య, ఆచార్య సూర్య ధనంజ య్, మామిడి హరికృష్ణ, మెర్సీ మార్గరెట్ గారు పాల్గొం టారని నిర్వాహకులు ప్రకటించారు.

సానిటరి ప్యాడ్



చేతిరుమాలు గురించి మాట్లాడేవారు
రక్తరూమలు గురించి మాట్లాడటానిక
;సిగ్గెందుకు
ముక్కు నుండి రాలేది మలినమే
రక్తం మలినం కాదు; మరణమో,జననమో

నా రక్తాన్ని దోసిల్లలోకి తీసుకున్నవారికి
దండాలు
కడువులో రక్తవుముద్ద పగిలింది
వువ్వుపై రక్తవు మరకలు;
ఎర్రవుప్పందాన్ని
కూడా వదలని నీచుల సంగతి తేల్చాలి

బంతివువ్వుపై వురుగు పాకినట్లు
శరీరంపై నాలుకలు పాకుతాయి
నాలుకలకు సమాధులు కట్టాలి
సమాధులపై వారి నీచ దృశ్యాలను
ఆవిష్కరించాలి

పారే నది అపవిత్రం ఎలా అవుతుంది?
నదిపై పడవ కదలడానికి తెడ్డు కావాలి
తెడ్డు చరిత్రలు ఎవరికి తెలియదు
ఈదడానికి ఎంత రక్తాన్ని వెన్నక్కి నెట్టిందో

చీకిచెట్లు చరిత్రను కప్పేస్తున్నాయి
పచ్చని గడ్డిపై పొగతాగిన పెదవులు
కుప్పగా వేసిన ఎరువు వాసనెలా
అవుతుంది
అది మరో ప్రపంచాన్ని సృష్టించగల శక్తి
నా రక్తం పాపమైతే
నీ వీర్యం రాక్షతత్వమే కదా
నీ దీపం వెలుగుతోందంటే
అందులో మరిగేది నా రక్తమే

మనిషంటే ఎవరనుకున్నారు?
నాలోని ఒక రక్తపు బొట్టే కదా
ఇప్పుడు వుడమిపై ఉన్నది మనుషులు
కాదు
నా లోలోన ప్రవహించిన రక్తపు చుక్కలు

ఎనుము పొదుగును పితికితే
అన్నపూర్ణ ఉదరంలో తేలుతుంది
అదే పొదుగులో ముల్లులు గుచ్చితే
పాలపై రక్తవు పొర తేలుతుంది

చెనిక్కాయను నేలకేసి ముట్టితే
సూర్యచంద్రులు వెలుగుతారు
ఇక్కడ వెలుగు పగిలింది
నాకొక సానిటరీ ప్యాడ్ ని అందివ్వండి


చర్చలు చర్చలుగా చర్చ జరగాలి
రక్తం గురించి విశ్వమంత చర్చ జరగాలి
సందేహాలు పటాపంచలైపోవాలి
స్వేచ్ఛగా చర్చ జరగాలి
పంటికింద మాట విడిగి
ఎర్ర మందారంలా వికసించాలి

అదిగో రక్తం కళ్ళ నిండా రక్తం
కాదు కాదు కడువునిండా రక్తం
పగిలితే ఏమైంది?
ఇప్పుడు రక్తానికి స్వేచ్ఛ లభించింది

నెలసరి గురించి తప్పుగా మాట్లాడితే
గొంతుల్లో మూత్రాన్ని వదలండి
గోడలు కట్టే వారి చేతులకి,మాటలకి
రక్తరుమాలును చుట్టేసేయండి...

– జె.బి.చరణ్, 7259511956

మూడు పుస్తకాల ఆవిష్కరణ



సామాజిక సమస్యల సాధన వేదిక వ్యవస్థాపకులు సంద బాబు రచించిన, ఇకనైన మారు! ఒక్కటైన ఆచరిం చు! తెలియనివి తెలుసుకో! మూడు వుస్తకాల ఆవిష్కరణ జయ శంకర్ జిల్లాలోని ములుగు పట్టణంలోని మహర్షి కళాశాలలో ఉదయం 11.30 గం.లకు ఆవిష్కరించ నున్నట్టు ప్రకటించింది. ఈ కార్యక్రమంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రత్యేక విషయ సలహా కమిటీ మాజీ సభ్యులులు ప్రొఫెసర్ డా.ఎస్.ప్రభాకర్, సోఫార్, బాల వికాస సంస్థ వ్యవస్థాపకులు సింగారెడ్డి బాలథెరిసా జింగ్రాస్ (కెనడా), కేంద్ర సాహిత్య అకాడమీ తెలుగు సలహామండలి సభ్యులు, కవిసంగమం వ్యవస్థాపకులు, కవి యాకూబ్, ములుగు శాసనసభ్యులు దనసరి సీత క్క, పార్లమెంట్ సభ్యులు అజ్మీర సీతారాంనాయక్, హాజ రు కానున్నట్టు తెలిపింది. వీరితో పాటు ఈ సభకు పలు వరుఇతర విశిష్ట ప్రముఖులు హాజరవుతారని, వీరి చేతుల మీదుగా ఆవిష్కరించనున్నట్టు తెలిపారు.

ఆన్‌లైన్ కవితల పోటీ



కవిత్వమా కవిత్వమా నీవేమి చేయగలవు? నేను పోగులు పోగులు గా రాలుతున్న ప్రాణా న్ని నిలబెట్టగలను. తెర లు తెరలుగా జరుగు తున్న అవినీతికి చితి పేర్చగ లను, దూర–దూరంగా విడిపోతున్న బంధాలను అనం తమైన భావాలతో కలపగలను, విలవిలలాడుతూ రాలు తున్న విలువలను శిఖర కొనపై నిలబెట్టగలను, ఎదురు గా ఎవరున్న, వారెంతవారైన! తప్పు చేస్తే ప్రశ్నించ గలను? అది ఇది అని లేదు ఎక్కడైనా నేనే ఉంటానని జావాబు చెప్పుంది. ప్రతిలిపి తెలుగు విభాగం మొదటి నుండి కవిత్వాన్ని ఆదరిస్తూనే ఉంది. అందులో భాగంగా కవితోత్సవం– 2019 పేరుతో అతిపెద్ద కవితల పోటీ నిర్వహించడం జరుగుతున్నది. ప్రతి హృదయం కవిహృదయమేనని మేము బలంగా నమ్ముతున్నాము. ఈ పోటీలో కేవలం సీనియర్ కవులు మాత్రమే కాదు తొలిసారి కలం పట్టిన వారు కూడా పాల్గొనవచ్చు. కవితాంశం పూర్తిగా మీ సొంతం దేనిపై అయినా కవితలు రాయవచ్చు. ఆలస్యం చేయకుండా మీలోని కవిని ప్రతిలిపి ద్వారా అశేషమైన పాఠకుల ముందుకు తీసుకురావాలని ఆశిస్తున్నాము.
చివరితేది ఫిబ్రవరి 15– 2 – 2019.

సింగిల్ పేరెంట్ (షి)



అమ్మా ! రాముకి నాన్నున్నాడు
రమ్యకి నాన్నున్నాడు
మరి నాకెందుకు లేడమ్మా ?
ఆరేళ్ల తనయుడడిగిన ప్రశ్నకు
తమ్మిలేరు పొంగినంత దుఃఖం
తప్పు చేశానేమో అనే భావం
మొట్టమొదటి సారిగా మొలిచింది.

తలుపులేసుకున్నా...
మూసిన తలుపు సందుల్లోంచి ఏవో తలపులు
అహం(భావం)తో పండంటి సంసారం
కాలదన్నుకున్నావే అమ్మ అరుపులు శాపాల్లా
నువ్వూరుకో శాంభవీ నాన్న అనునయం
నిట్టాడిలా నేను, ఏ భావం లేకుండా
అసలు అనునయించాల్సిన జీవిత సహచరుడెక్కడా
పోతే పోనీ అని ఊరుకున్నాడే
నాదా, తనదా అహం !
అహం అడ్డుగోడ కాగా
మావిడాకులు విడాకులైన వేళ
ఒంటరిగా నేనే (బాబుతో)

తల విదిలించేశా..తలుపు గడియ తీశా
రారా నాన్నా..స్కూలుకెళదాం
నేను నీపేరెంట్‌ని అని చాటి చెప్దాం
నాన్న కాలమ్‌లో కూడా అమ్మ పేరే !
సంస్కారంలో నీవూ, నేనూ
భాగస్వాములం అనే సమభావం లేనప్పుడు
నేటి మహిళగా తీసుకున్న నిర్ణయం 'సింగిల్ పేరెంట్'

– లీలా చేమంతి, 98480 76205

స్మశానంలో అంతర్భాగమవుతూ

దెబ్బతిన్న కలం
నలిగిపోయిన కాగితంతో
సంగమించిన వేళ
త్రినేత్రుడి విశ్వరూపం
సమాజవు నడిబొడ్డున
శిగమెత్తుకుంటుంది
అర్ధ రాత్ర స్మశానంలో
కావు కాస్తూ
ఆత్మల నివేదనలు రిక్కించి
వింటుంది
దెయ్యవు కోటను కోవెలగా
కొలుస్తున్న
అంతరాత్మను వంచించిన
ఆత్మకు
అంతర్మథనంతో చికిత్స
చేస్తుంది
అదిగో అవుడే
అక్షరానికి సంకెళ్లు
పడతాయి
ఆ మరు క్షణం
భక్షకుడు సంధించిన
తూటా పేలుతుంది
ఎక్కడో చోట
ఏ సంఘ స్మశానంలోనో
దేశభక్తిని మరచిన వ్యక్తి
ముందో
సమాజం లోపలో
అతని గుండె చిక్కక పోదు
ఆ విప్లవ యవనిక నుండి
చిందిన ప్రతీ బొట్టూ
ఆ అవని గడ్డపై పారి
పాతాళ గంగలో
కలుస్తుంది
మరెన్నో గొంతుకలకు
విప్లవ
ఊపిరిని అందిస్తుంది
స్మశానాన్ని సంఘంగా
మార్చడం కోసం
తానూ స్మశానంలో
అంతర్ధానమవుతూ

– పరవస్తు
8328384951



ముద్ర రుణాలతో ఎన్‌పీఏల పెరుగుదల: ఆర్‌బీఐ

న్యూఢిల్లీ: చిన్న పరిశ్రమలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రధాన మంత్రి ముద్ర పథకం కారణంగా బ్యాంకింగ్ రంగంలో ఎన్‌పీఏలు పెరుగుతున్నాయని ఆర్‌బీఐ హెచ్చరించింది. భవిష్యత్తులో ఆ పథకం ఎన్‌పీఏలకు మూలంగా మారుతుందని పేర్కొంది. ఈ పథకం కింద ఇప్పటికే దాదావు రూ. 11,000 కోట్ల మేరకు మొండిబకాయిలు ఉన్నాయని వెల్లడించింది. ఒక్క 2017-18 సంవత్సరాల్లోనే ఈ పథకం కింద రూ. 2.46లక్షల కోట్ల మేరకు రుణాలు పంపిణీ చేశారు. వీటిల్లో మొత్తం 40శాతం మహిళలకు పంపిణీ చేశారు. మరో 33శాతం సామాజికంగా వెనుకబడిన వర్గాలకు అందజేశారు. ఈ పథకం మొత్తం 4.81 కోట్ల మంది లబ్ధి పొందారు.

ఐఎల్ అండ్ ఎఫ్ఎస్ సంక్షోభం కొనసాగుతున్న సమయంలో ఆర్‌బీఐ ముద్ర రుణాలపై కూడా హెచ్చరికలు జారీ చేసింది. 2015లో పీఎంఎంవై పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకం కింద చిన్న పరిశ్రమలు, వాణిజ్య సంస్థలకు బ్యాంక్‌లు రూ. 10లక్షల వరకు రుణాలు ఇవ్వాలి. మొత్తం మూడు విభాగాల్లో ఈ రుణాలను మంజూరు చేస్తారు. కాగా, భవిష్యత్తులో ఎన్‌పీఏలు మరింతగా పెరుగకుండా ముద్రా రుణాల విషయంలో కొన్ని కఠిన నిబంధనలు తీసుకురావాలన్న ఆలోచనలో రిజర్వ్ బ్యాంక్ ఉన్నట్టు సమాచారం.

అమెరికా వెళ్లాలనుకునేవారికి శుభవార్త

● ట్రంప్ నోట కొత్త మాట ● హెచ్-1బీ వీసా జారీ నిబంధనల్లో మార్పులు ● పౌరసత్వానికి సంభావ్య మార్గం తీసుకురానున్నాం ● ట్విట్టర్‌లో వెల్లడించిన డొనాల్డ్ ట్రంప్ ● ప్రపంచ బ్యాంక్ అధ్యక్ష పదవికి పోటీపడుతున్న ఇవాంక ట్రంప్ ● పోటీలో నిక్కీ హేలీ కూడా ● అధ్యక్ష పదవి నుంచి వైదొలగనున్న జిమ్ ● పోటీలో అమెరికాయేతరులు కూడా ● ప్రపంచబ్యాంకులో అత్యధిక వాటా అగ్రరాజ్యానిదే



వాషింగ్టన్: అమెరికా వెళ్లాలని భావించేవారికి అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ శుభవార్తను చెప్పారు. హెచ్-1బీ వీసా జారీ నిబంధనల్లో మార్పులు చేయనున్నట్టు ఆయన తెలిపారు. టెక్నాలజీ, ఆరోగ్య రంగంలో నిపుణులై, తమ దేశానికి రావాలని భావించే ఉన్నత విద్యావంతులకు తాత్కాలికంగా వీసాలను మంజూరు చేయనున్నట్టు పేర్కొన్నారు. ఈ మేరకు తన ట్విట్టర్ ఖాతాలో ఓ ట్వీట్ పెట్టారు. యునైటెడ్ స్టేట్స్ లో హెచ్-1బీ వీసాదారుల పౌరసత్వానికి సంభావ్య మార్గం తీసుకురానున్నాము. వీసా విధానం సరళతరం అవుతుంది. కచ్చితత్వం ఉంటుంది. అతి త్వరలోనే మార్పులు జరుగుతాయని హామీ ఇస్తున్నా అని ఆయన అన్నారు. అమెరికాలో తమ కెరీర్ వృద్ధిని కోరుకునే ప్రతిభావంతులను, అత్యంత నైపుణ్యం గల వ్యక్తులను ప్రోత్సహిస్తానని తెలిపారు. కాగా, ఆయన తన ట్వీట్‌లో 'పౌరసత్వానికి సంభావ్య మార్గం' అని వ్యాఖ్యానించగా, ఇది అస్పష్టంగా ఉందని పలువురు వ్యాఖ్యానించారు. ఇక గడచిన డిసెంబర్ లో యూఎస్ సీఐఎస్ (యూఎస్ సిటిజన్ షిప్ అండ్ ఇమిగ్రేషన్ సర్వీసెస్) విడుదల చేసిన వీసా నిబంధనలను మరోసారి మార్చనున్నారా? అన్న విషయంపై వైట్ హౌస్ స్పందించాల్సివుంది.

ప్రపంచబ్యాంక్ అధ్యక్ష పదవికి పోటీపడుతున్న ఇవాంక ట్రంప్: ఇదిలావుండగా, ప్రపంచ బ్యాంక్ ప్రస్తుత అధిపతి జిమ్ యంగ్ కిమ్ వచ్చే నెల ఒకటో తేదీ నుంచి పదవి నుంచి వైదొలగనున్న నేపథ్యంలో కొత్త అధిపతి కోసం అన్వేషణ మొదలైంది. ఈ పదవి కోసం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కుమార్తె ఇవాంక ట్రంప్ పోటీ పడుతున్నారు. ఆమెతోపాటు డేవిడ్ మల్పాస్, నిక్కీ హేలీ వంటి హేమాహేమీలు కూడా పోటీలో ఉన్నట్టు తెలుస్తోంది. ఇతర దేశాలకు చెందిన వారు కూడా పోటీలో ఉన్నప్పటికీ, అమెరికా మద్దతు ఉన్నవారికే ఈ పదవి దక్కుతుంది. ఎందుకంటే ప్రపంచ బ్యాంకులో అత్యధిక వాటా అమెరికాదే! కాగా, పదవి నుంచి వైదొలగనున్న జిమ్ యంగ్ కిమ్ మరో ప్రైవేటు సంస్థలో కీలక బాధ్యతలు చేపట్టనున్నారు.



ఇంటి నుంచి పారిపోయి థాయ్ లాండ్ చేరిన సౌదీ బిలియనీర్ కుమార్తె

ఆశ్రయమిచ్చిన కెనడా

● ఆస్ట్రేలియాకు వెళ్లబోయి థాయ్ లాండ్‌లో చిక్కుకుపోయిన అల్ ఖునన్ ● ఆశ్రయం ఇస్తామని ప్రకటించిన కెనడా ప్రధాని ● కెనడాకు చేరుకున్న అల్ ఖునన్‌కు స్వాగతం



టొరంటో: సౌదీ అరేబియాలో తన ఇంటి నుంచి పారిపోయి, ఆస్ట్రేలియాకు వెళ్లబోయి, మధ్యలో థాయ్ లాండ్ లో చిక్కుకుపోయిన యువతి రహాఫ్ ముహమ్మద్ అల్ ఖునన్ (18) చివరికి కెనడాకు చేరుకుంది. సౌదీలో తన కుటుంబానికి చాలా పరపతి ఉందని, తిరిగి ఇంటికి వెళితే, తనను చంపేస్తారంటూ ఆమె సోషల్ మీడియాలో వాపోవడంతో, ఐరాస సహా ఎన్నో స్వచ్ఛంద సంస్థలు కదిలాయి.

ఇంట్లో వేధింపులు తట్టుకోలేకపోతున్నానని ఆమె చెప్పగా, కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో ఆశ్రయం ఇస్తామని వెల్లడించడంతో ఆమె కష్టాలు తొలగాయి. శనివారం నాడు ఆమె టొరంటోకు చేరుకోగా, స్వాగతం చెప్పేందుకు స్వయంగా వచ్చిన ఆ దేశ విదేశాంగ మంత్రి క్రిస్టియా ఫ్రీలాండ్, ధైర్యవంతురాలైన కొత్త కెనడియన్ కు స్వాగతం అంటూ ఆమెను ఆహ్వానించారు. ఆమె ఇప్పుడు కెనడియన్ల మధ్యే ఉండనున్నారని, కొత్త ఇంటికి వచ్చారని ఫ్రీలాండ్ అన్నారు. కాగా, తనకు ఆశ్రయం ఇచ్చే విషయంలో ఆస్ట్రేలియా ఆలస్యం చేయడం వల్లే తాను కెనడాను ఎంచుకున్నానని విమానంలో వస్తూ, అల్ ఖునన్ తన సోషల్ మీడియా ఖాతాలో వ్యాఖ్యానించారు.

పండగ వేళ 'పెట్రో' బాదుడు

● 60 పైసలు పెరిగిన పెట్రోలు ధర
● డీజల్‌పై 75 పైసల వరకూ భారం
● ధరలను పెంచిన ఓఎంసీలు

న్యూఢిల్లీ : పండగ వేళ ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ కంపెనీలు పెట్రో భారాలు మోపాయి. గత మూడు రోజులుగా స్వల్పంగా పెరిగిన పెట్రో ఉత్పత్తుల ధరలు ఆదివారం మరింతగా భారమయ్యాయి. పలు చమురు మార్కెటింగ్ కంపెనీలు పెట్రోల్ ధరలను లీటర్‌కు 49 నుంచి 60 పైసల మధ్య పెంచగా, డీజిల్ ధరలు లీటర్‌కు 59 నుంచి 75 పైసల వరకూ భారమయ్యాయి. తాజా పెంపుతో హైదరాబాద్‌లో పెట్రోల్ లీటర్ రూ 73.47కు ఎగబాకింది. ఇక డీజిల్ ధర లీటర్‌కు రూ 69.24కు చేరింది. దేశ రాజధాని ఢిల్లీలో పెట్రోల్ లీటర్ రూ 69.75కు పెరిగింది. డీజిల్ ధర లీటర్‌కు రూ 63.69కు చేరింది. ముంబైల్‌లో పెట్రోల్ ధర లీటర్ రూ 75.39 పలికితే, డీజిల్ ధర 62 పైసలు పెరిగి రూ 66.66కు చేరింది. అంతర్జాతీయ మార్కెట్‌లో



ముడిచమురు ధరలు పెరగడంతో పాటు ముడిచమురు ఉత్పత్తులను రోజుకు ఎనిమిదిలక్షల బారెల్స్‌కు పరిమితం చేయాలన్న సౌదీ అరేబియా నిర్ణయంతో పెట్రో ఉత్పత్తుల ధరలు భారమయ్యాయి.

కార్పొరేట్ పన్నులో కోత

● కేంద్రానికి సూచించిన ఎఫ్ఐసీసీఐ ● కంపెనీలకు మేలు కలగాలి ● ఆర్థిక వృద్ధితో పాటు పన్ను ఆదాయం పెరుగుతుంది ● టర్నోవర్‌ను చూడకుండా రాయితీలు అందించండి ● మోడీ సర్కారుకు ఫిక్కీ వినతి

న్యూఢిల్లీ: త్వరలో కేంద్ర ప్రభుత్వ ప్రవేశపెట్టబోయే మధ్యంతర బడ్జెట్‌లో కార్పొరేట్ వర్గాలకు మేలు చేకూరేలా పన్నులు తగ్గించాలని పరిశ్రమల సంస్థ ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ(ఫిక్కీ) కోరింది. ఆర్థిక వృద్ధి , పన్ను ఆదాయం పెరగాలంటే టర్నోవర్‌తో సంబంధం లేకుండా కార్పొరేట్ పన్నును 25శాతానికి తగ్గించాలని ప్రతిపాదించింది. అంతేకాకుండా పన్ను శ్లాబులను సైతం సవరించాలని కోరింది.

ప్రస్తుతం వ్యాపార రంగం ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటోంది. వాటిలో అధికపన్నులు ఒకటి. దీని వల్ల ఉత్పత్తి వ్యయం పెరుగుతోంది. పెట్టుబడులు పెట్టడానికి, వ్యాపార విస్తరణకు అవకాశం లేకుండా పోతోంది. ప్రాథమికంగా 30శాతం పన్నురేటుతో పాటు డివిడెంట్ డిస్ట్రిబ్యూషన్ ట్యాక్స్ రూపంలో మరో 20శాతం



పడుతోంది. దీంతో కంపెనీలు అత్యధిక పన్ను చెల్లించాల్సి వచ్చింది. అని ఎఫ్ఐసీసీఐ పేర్కొంది.

బడ్జెట్‌కు ప్రభుత్వానికి పంపించే అభ్యర్థనల్లో భాగంగా ఫిక్కీ ఈ మేరకు కోరింది. ప్రపంచ వ్యాప్తంగా పలు దేశాల్లో పన్నురేట్లు తగ్గిస్తున్న నేపథ్యంలో భారత్ కూడా వాణిజ్యాన్ని ప్రోత్సహించే విధంగా అదే బాటలో పయనించాలని సూచించింది. ప్రస్తుతం కనీస ప్రత్యామ్నాయ పన్ను (మాట్) రేటు 18.5 శాతంగా ఉందని.. ఇది కూడా చాలా ఎక్కువ అని పేర్కొంది. దీనిని కూడా క్రమంగా తగ్గించాలని ఫిక్కీ ప్రభుత్వాన్ని కోరింది. పరిశోధనలకు, కార్పొరేట్ సామాజిక బాధ్యతగా వెచ్చించే మొత్తానికి మినహాయింపులను కొనసాగించాలని పేర్కొంది. దీంతోపాటు ఆదాయ పన్ను కనీస మినహాయింపు పరిధిని రూ. 3లక్షలకు పెంచాలని సూచించింది.

గురు గోవింద్ స్మారక నాణేలు విడుదల



న్యూఢిల్లీ : గురు గోవింద్ సింగ్ జయంతోత్సవాల సందర్భంగా ఆయన పేరిట స్మారక నాణేలను ఆదివారం ప్రధాని నరేంద్ర మోదీ విడుదల చేశారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ హాజరైన ఈ కార్యక్రమంలో ప్రధాని మోదీ మాట్లాడుతూ గురు నానక్ దేవ్ 550వ జయంతోత్సవాల నేపథ్యంలో కర్తార్‌పూర్ కారిడార్ ద్వారా సిక్కు సోదరులు పాకిస్తాన్‌లోని నరోవల్ దర్బార్ సాహిబ్‌కు వీసా లేకుండా ప్రయాణించవచ్చని చెప్పారు. సిక్కుల ఆరాధ్యదైవం కొలువైన ప్రాంతం కొద్ది కిలోమీటర్ల దూరంలోనే ఉన్నా 1947 దేశ విభజనలో పాకిస్తాన్ భూభాగంలోకి వెళ్లడం పెద్ద తప్పిదమన్నారు. దీన్ని మనం పొందలేకపోయినా కర్తార్‌పూర్ కారిడార్ ఆ బాధను కొంతమేర తగ్గిస్తుందని వ్యాఖ్యానించారు. కాగా, కార్యక్రమానికి ముందు జయంతోత్సవాల సందర్భంగా ప్రధాని మోదీ గురుగోవింద్ సింగ్‌కు నివాళి అర్పిస్తూ ట్వీట్ చేశారు.

తిరుపతి రైల్వే స్టేషన్‌కు వెళితే

ఫైవ్ స్టార్ హొటల్ అనుభూతి

● భక్తులకు సర్ ప్రయిజ్ ● 'అతిథి' ప్రీమియమ్ లాంజ్ త్వరలోనే ప్రారంభం ● ట్విట్టర్ లో వెల్లడించిన పీయుష్ గోయల్

న్యూఢిల్లీ: ఇది రైల్వే స్టేషనా లేక ఐదు నక్షత్రాల హోటలా? తిరుపతికి వచ్చి వెంకన్నను దర్శించుకునే భక్తులకు ఇదో సర్ ప్రయిజ్. 'అతిథి' ప్రీమియమ్ లాంజ్ ని తిరుపతి స్టేషన్ లో అందుబాటులోకి తెచ్చాం. దీన్ని త్వరలోనే ప్రారంభిస్తాం అని కేంద్ర రైల్వే మంత్రి పీయుష్ గోయల్ పెట్టిన ఓ ట్వీట్ ఇప్పుడు వైరల్ అవుతోంది. తన ట్వీట్ లో 'అతిథి'కి సంబంధించిన ఫోటోలను ఆయన పంచుకున్నారు. ఇక్కడ సౌకర్యవంతమైన రీక్లయినర్ సీట్లు, లగ్జరీగా ఉండే రెస్ట్ రూములు కనిపిస్తున్నాయి. శ్రీ వెంకటేశ్వరుని నిలువెత్తు చిత్రపటం కూడా ఉంది. కాగా, ఇదే స్టేషన్ లో త్వరలోనే ఓ మల్టీ ప్లెక్స్ కూడా రానుంది.





నోకియా, షియోమీలపై 'డబుల్ జీరో' ఆఫర్

హైదరాబాద్: ఈ సంక్రాంతి పండగ సీజన్ సందర్భంగా నోకియా, షియోమీ స్మార్ట్‌ఫోన్లపై ఆకర్షణీయ ఆఫర్లను అందించనున్నామని హోమ్ క్రెడిట్ ప్రకటించింది. ఈ ఆఫర్లు తెలుగు రాష్ట్రాలతో పాటు కేరళ, తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల్లో మాత్రమే అమలులో ఉంటాయని పేర్కొంది. కొత్త గాడ్జెట్లను కొనుగోలు చేసేవారికి నామమాత్రపు ఫీజుతో సులభతర రుణాలను అందించడమే తమ లక్ష్యమని సంస్థ చీఫ్ సేల్స్ ఆఫీసర్ ఆర్తెమ్ పోపోవ్ తెలిపారు. ఈ ఆఫర్ 18వ తేదీ వరకూ మాత్రమే అందుబాటులో ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

'గ్రేట్ ఇండియన్ సేల్'ను ప్రకటించిన అమెజాన్



బెంగళూరు: ఈ నెల 20 నుంచి నాలుగు రోజుల పాటు గ్రేట్ ఇండియన్ సేల్‌ను మరోసారి ప్రకటించింది అమెజాన్. ప్రైమ్ సభ్యులకు జనవరి 19న 12 గంటల ప్రత్యేక సేల్ ఉంటుందని, కొత్త కస్టమర్లకు ఉచిత డెలివరీ సదుపాయాన్ని అందిస్తున్నామని తెలిపింది. ఇదే సమయంలో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు డెబిట్, క్రెడిట్ కార్డులపై 10 శాతం తక్షణ డిస్కౌంట్, బజాజ్ ఫిన్ సర్వ్ ఈఎంఐ కార్డుపై వడ్డీలేని నెలవారీ రుణ సదుపాయంతో పాటు ప్రత్యేక ఎక్స్ఛేంజ్ లాభాలను అందించనున్నామని సంస్థ కేటరిగీ మేనేజ్‌మెంట్ వైస్ ప్రెసిడెంట్ మనీష్ తివారీ వెల్లడించారు. పలు ప్రముఖ కంపెనీలకు చెందిన లక్షలాది బ్రాండ్లను అందుబాటులో ఉంచామని అన్నారు.

మార్కెట్లో మోంటే కార్లొ కలెక్షన్

హైదరాబాద్: ప్రముఖ ఫాషన్ బ్రాండ్ మోంటే కార్లొ, తన సరికొత్త కలెక్షన్‌ను మార్కెట్లో విడుదల చేసింది. శీతాకాలవు దుస్తులు విభాగంలో, శరీరానికి ఉష్ణాన్ని అందించేలా ఇవి ఉంటాయని, సౌలభ్యంతో పాటు సౌలభ్యంగానూ ఉంటాయని సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మోనికా ఓస్వాల్ ఓ ప్రకటనలో తెలిపారు. నాణ్యతగల ఉన్ని, పట్టుతో ఇవి తయారయ్యాయని, భారత వాతావరణానికి తగ్గట్టుగా వీటిని తయారు చేశామని ఆమె తెలిపారు. రెండు వేరియంట్లతో ఇవి లభిస్తాయని, వింటర్ వేర్‌గా వెరైటీ ఫ్యాషన్ కోరుకునే వారికి ఇవి నప్పుతాయని వెల్లడించారు.



10 లక్షల యూనిట్ల రక్త సేకరణ: హెచ్‌డీఎఫ్‌సీ



హైదరాబాద్: పరివర్తన రక్తదాన పథకంలో భాగంగా గత 12 సంవత్సరాల నుంచి ఇప్పటివరకూ 16 వలకు పైగా శిబిరాలను నిర్వహించి 10 లక్షల యూనిట్లకు పైగా రక్తాన్ని సేకరించినట్టు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ లిమిటెడ్ ప్రకటించింది. 18 నుంచి 65 సంవత్సరాల వయసున్న వారి నుంచి , 1100 నగరాలు, పట్టణాల్లో రక్తదాన శిబిరాలను నిర్వహించామని, 2007లో 4,385 యూనిట్లతో మొదలైన తమ సేకరణ, గత సంవత్సరం 3.10 లక్షల యూనిట్లకు పెరిగిందని బ్యాంక్ ఆపరేషన్స్ హెడ్ భవేష్ ఝవేరి తెలిపారు. గత 40 సంవత్సరాల నుంచి జ్యోతీంద్ర మిథానీ రక్తదానం చేస్తున్నారని ఈ సందర్భంగకా ఆయన గుర్తు చేశారు.

ఒడిశాలో అబాట్ అవగాహన కార్యక్రమాలు



భువనేశ్వర్: ఒడిశాలో మలేరియా వ్యాధి పెరగుతున్న ఏపథ్యంలో అబాట్ ప్రత్యేక అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని సంకల్పించింది. 'మలేరియా నో మోర్' పేరిట రాష్ట్ర వ్యాప్తంగా ప్రచారం నిర్వహించనున్నామని సంస్థ సీఈఓ మార్టిన్ ఎల్లుండ్ ఓ ప్రకటనలో తెలిపారు. తమకు సహకరించేందుకు ఒడిశా ప్రభుత్వం సైతం అంగీకరించిందని, ఇందుకు తాము కృతజ్ఞతలని ఆయన అన్నారు. తమ టీములు గ్రామీణ ప్రాంతాల్లో పర్యటించి, దాదాపు 4 కోట్ల మందికి మలేరియాపై అవగాహన కల్పించనున్నారని తెలిపారు. 10 లక్షల మంది అనుమానిత వ్యాధి గ్రస్తులకు ర్యాపిడ్ డయాగ్నోస్టిక్ పరీక్షలను నిర్వహించనున్నామని, ఇందుకోసం రూ. 5.20 కోట్లను కేటాయించామని తెలిపారు.

హైదరాబాద్‌లో లక్ష దాటిన ఫోన్ పే రిటైల్ స్టోర్లు

హైదరాబాద్: ఇండియాలో శరవేగంగా విస్తరిస్తున్న పేమెంట్స్ ప్లాట్‌ఫామ్‌గా ఉన్న ఫోన్ పే, హైదరాబాద్‌లో తమ మర్చంట్ బేస్ లక్ష దాటిందని తెలిపింది. ఈ స్టోర్లలో కొనుగోలు చేసేవారు తమ ఫోన్ పే యాప్ ద్వారా సులువుగా డబ్బు చెల్లించవచ్చని సంస్థ ఆఫ్‌లైన్ ఆర్గనైజ్డ్ బిజినెస్ హెడ్ యువరాజ్ సింగ్ షకావత్ వెల్లడించారు. ఇటీవలి కాలంలో తమ వ్యాపారం గణనీయంగా పెరిగిందని, తెలుగు రాష్ట్రాల్లో 1.40 లక్షల మందికిపైగా వ్యాపారులు, ఫోన్ పే ద్వారా చెల్లింపులను అంగీకరిస్తున్నారని ఆయన అన్నారు. నిత్యావసర వస్తువులతో పాటు ఇంధనం, ఔషధాలు తదితరాలను విక్రయించే ఎన్నో దుకాణాలు తమ గొడుగు కిందకు వచ్చాయని ఆయన అన్నారు.

ప్రపంచంలోనే అతిపెద్ద తాత్కాలిక నగరం

కుంభమేళా కోసం రూ. 2 వేల కోట్లతో నిర్మించిన యూపీ సర్కారు

● 15 నుంచి యూపీలో కుంభమేళా ● భారీ ఎత్తున ఏర్పాట్లు చేసిన యోగి సర్కారు ● హాజరుకానున్న 12 కోట్ల మంది యాత్రికులు



ప్రయాగ్‌రాజ్: మరికొన్ని రోజుల్లో కుంభమేళా ప్రారంభం కానున్న నేపథ్యంలో, ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం నిర్మించిన ప్రపంచంలోని అతిపెద్ద తాత్కాలిక నగరం, యాత్రికులు, భక్తులకు స్వాగతం పలికేందుకు ప్రయాగ్ రాజ్ (అలహాబాద్) లో సిద్ధమైంది. ఈ ఉత్సవాలకు కోట్లాది మంది హాజరుకానుండటంతో, యోగి ఆదిత్యనాథ్ సర్కారు రూ. 2,800 కోట్లను కేటాయించింది. ఇతర నిధులు, ఖర్చులు కూడా కలిపితే, కుంభమేళా నిర్వహణకు పెట్టబోయే ఖర్చు రూ. 4,300 కోట్లు దాటుతుందని అంచనా. కాగా, దాదావు 250 కిలోమీటర్ల పొడవైన రోడ్లు, 22 పంటూన్ వంతెనలు తాత్కాలిక నగరం కోసం ప్రభుత్వం నిర్మించింది. మొత్తం 40 వేల ఎల్ఈడీ బల్బులు ఈ నగరానికి కాంతులను అందించనున్నాయి. ఈ ఉత్సవాలకు భద్రతను కల్పించేందుకు భారీ ఏర్పాట్లు చేశారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ఇప్పటికే ప్రారంభమైంది. తాత్కాలిక నగరం మొత్తాన్ని సీసీటీవీ కెమెరాల నిఘాలో ఉంచారు. ట్రాఫిక్ కు ఇబ్బందులు లేకుండా, భక్తులు నది వద్దకు చేరడం, ట్రాఫిక్ మళ్లింపులు తదితరాలను ఈ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచే పర్యవేక్షిస్తారు. మొత్తం 20 వేల మంది భద్రతా సిబ్బంది విధులను నిర్వర్తించనున్నారని ప్రభుత్వం వెల్లడించింది. కుంభమేళాలో భద్రతా విధులు నిర్వహించే పోలీసులు శాకాహారం మాత్రమే తీసుకుంటారని, మద్యం ముట్టబోరని యూపీ డీజీపీ కేపీ సింగ్ వ్యాఖ్యానించారు. జనవరి 15 నుంచి కుంభమేళా ప్రారంభం కానుండగా, 192 దేశాల నుంచి సుమారు 12 కోట్ల మంది వరకూ వస్తారని అంచనా.

కుమారస్వామి కర్నాటక సీఎంలా కాకుండా క్లర్క్‌లా వ్యవహరిస్తున్నారు : ప్రధాని మోడీ ఎద్దేవా



న్యూఢిల్లీ : కర్నాటకలో కాంగ్రెస్ నేతల ఒత్తిడి భరించలేక ముఖ్యమంత్రి కుమారస్వామి క్లర్క్‌లా వారికి ఊడిగం చేస్తున్నారని ప్రధాని నరేంద్ర మోడీ సంచలన వ్యాఖ్యలు చేశారు. న్యూఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో జరిగిన భారతీయ జనతా పార్టీ కార్యవర్గ సమావేశంలో కర్నాటక గురించి ప్రత్యేకంగా ప్రస్తావించిన ప్రధాని కర్నాటకలోని కాంగ్రెస్-జేడీఎస్ సంకీర్ణ ప్రభుత్వంపై సెటైర్లు వేశారు. ముఖ్యమంత్రిగా స్వయం నిర్ణయాధికారం ఉన్నా కుమారస్వామి కాంగ్రెస్‌కు ఊడిగం చేస్తున్నారని విమర్శించారు. దీంతో ప్రధాని వ్యాఖ్యలపై సమన్వయక కమిటీ ఛైర్మన్, మాజీ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య నిప్పులు చెరిగారు. సమన్వయంతో సాగుతున్న సంకీర్ణ ప్రభుత్వంలో కుట్రతో చిచ్చు పెట్టే ప్రయత్నం ప్రధాని చేస్తున్నారని ధ్వజమెత్తారు. జేడీఎస్ నేతలు కాంగ్రెస్ నేతలపై వ్యతిరేకత పెంచుకునేలా ప్రధాని కుట్ర పన్నుతున్నారని ధ్వజమెత్తారు. సంకీర్ణ ప్రభుత్వం సజావుగా సాగుతోందని, ప్రధాని కుట్రలు ఫలించవని అన్నారు. మరో వైపు కాంగ్రెస పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు దినేష్ గుండూరావు కూడా ప్రధాని మాటలను తప్పు పట్టారు. ప్రధాని హోదాలో ఇటువంటి అనుచిత వ్యాఖ్యలు ఆయనకు సరి కాదని అన్నారు. కర్నాటకను ప్రధాని పదేపదే టార్గెట్ చేస్తున్నారని ఆయన విమర్శిస్తూ, ఇది ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. కర్నాటక కార్మిక శాఖ మంత్రి వెంకట రమణప్ప మాట్లాడుతూ, ప్రధాని తరహాలో కర్నాటక సీఎం ఏకఛత్రాధిపత్యం వహించడం లేదని, ఒక ముఖ్యమంత్రి పట్ల ఇలా వ్యాఖ్యానించడం సరి కాదని అన్నారు. పలువురు మంత్రులు కూడా ప్రధాని వ్యాఖ్యలను తప్పు పట్టారు. కాగా, బీజేపీ నేతలు ప్రధాని వ్యాఖ్యలను సమర్ధించారు. ప్రస్తుతం కుమారస్వామి ఎదుర్కొంటున్న పరిస్థితినే ప్రధాని ప్రస్తావించారని వెనకేసుకు వచ్చారు.

సీనియర్లకు సెలవేనా ?


అధికార టీడీపీలో 30 నుంచి 40 మందికి ఉద్వాసన ?

- రంగంలోకి ఇక జూనియర్లు
- కొంత మందిని లోక్‌సభకు పంపే అవకాశం
- అధికార పార్టీలో యువతకు ప్రాధాన్యం
- తెరపైకి కోడెల శివరాం, జేసీ పవన్, సోమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, రాయపాటి రంగారావు, పరిటాల శ్రీరామ్
- సర్వే ఫలితాల ఆధారంగానే టీడీపీ టికెట్లు
- పని తీరు సరిలేని వారికి ప్రాధాన్యత నిల్

(ఇస్కా రాజేష్‌బాబు, అమరావతి 'సూర్య' బ్యూరో చీఫ్) : 'నవ్యాంధ్ర రాజకీయాల్లో కీలక మార్పులు చోటుచేసుకోనున్నాయి. గతంలో జరిగిన ఎన్నికలకంటే భిన్నంగా ఈసారి ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో అధికార తెలుగుదేశం పార్టీ కొత్త 'ట్రెండ్'కు శ్రీకారం చుట్టేందుకు రంగం సిద్ధం చేసుకుంటోంది. ముందుగానే అభ్యర్థుల జాబితాను ప్రకటించి ప్రత్యర్థుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించాలని భావిస్తోంది. అలాగే సీనియర్ నేతలకు ఈసారి టికెట్లు కాకుండా వారి తనయులను రంగంలోకి దింపేందుకు ప్రణాళిక రూపొందిస్తోంది. సీనియర్ నేతల్లో కొంతమందిని మాత్రం లోక్‌సభకు పంపి వారి వారసులకు ఇక్కడ టికెట్లు ఇవ్వాలని ఆలోచిస్తోంది. అలాగే యువతకు ఎక్కువ సీట్లు ఇవ్వడం ద్వారా లోకేష్‌కు మార్గం సుగమమవుతుందని ముఖ్యమంత్రి, తెలుగుదేశం పారీట అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు భావిస్తున్నారు...'

ఎన్నికలకు ఇంకా సమయం ఉండగానే నవ్యాంధ్రలో టికెట్ల కోసం ప్రయత్నాలు ముమ్మరమయ్యాయి. ప్రస్తుతం సీనియర్ మంత్రులుగా ఉన్న కె.ఈ కృష్ణమూర్తి, కోడెల శివప్రసాదరావు, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ఎంపీలుగా ఉన్న రాయపాటి సాంబశివరావు, జే.సీ దివాకర్‌రెడ్డి తదితరులను ఈ సారి లోక్‌సభకు పంపేందుకు ముఖ్యమంత్రి ఆలోచిస్తున్నట్లు చెబుతున్నారు. వారి స్థానాల్లో కోడెల శివరామ్, సోమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, రాయపాటి రంగారావు, జేసీ పవన్‌ను, పరిటాల శ్రీరామ్ అసెంబ్లీ బరిలోకి దించాలని యోచిస్తన్నట్లు తెలిసింది. అలాగే పలువురు ఎమ్మెల్సీలను కూడా ఎంపీలుగా రంగంలోకి దించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. దీంతో చాలామంది సీనియర్ మంత్రులు, ఎమ్మెల్యేలకు ఇక్కడ టికెట్లు దొరకడం అనుమానంగానే ఉంది. దీంతో ఇప్పటి నుంచే అధినేత వద్ద తమ పేర్లు జాబితాలో ఉండేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

త్వరలోనే టీడీపీ జాబితా ప్రకటన : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో 40 మంది అభ్యర్థుల జాబితాను త్వరలో ప్రకటించబోతున్నారు. 30 నుంచి 40 మందికి ఉద్వాసన పలకబోతున్నారు. ఈ వడపోత కార్యక్రమం చురుకుగా సాగుతోందని తెలుసుకున్న తెలుగుదేశం ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జ్‌ల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. ఎన్నికలు సమీపించే నాటికి తమ జాతకం ఎలా ఉంటుందో తెలియక అందరూ ఆందోళన చెందుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఎనిమిది నెలల ముందే ఎన్నికల వేడి రాజుకుంది. అధికార కార్యక్రమాలతో తీరికలేకుండా ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు అప్పుడప్పుడు పార్టీ వ్యవహారాలపై దృష్టిపెడుతున్నారు. తెలంగాణలో ముందస్తు ఎన్నికల సందడి నెలకొన్న తరుణంలో ఆంధ్రాలో రాజకీయ పార్టీలు కూడా హడావుడి మొదలుపెట్టాయి. ఇదిలా ఉంటే, టీడీపీ అభ్యర్థుల ఖరారుపై సీఎం చంద్రబాబు కసరత్తు చేస్తున్నారు. ఇందులో భాగంగా వడపోత కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇటీవల చిత్తూరు జిల్లా మదనపల్లె టీడీపీలో చిత్రమైన పరిణామం సంభవించింది. వచ్చే ఎన్నికల్లో అక్కడ టీడీపీ తరపున పోటీ చేయాలనుకుంటున్న ముగ్గురు ఆశావహులు రాజీకి వచ్చారు. తమలో ఎవరికి టిక్కెట్ ఇచ్చినా ఫర్వాలేదనీ, అందరం కలిసి పనిచేసుకుంటామనీ ఆ ముగ్గురు నేతలు నేరుగా చంద్రబాబు వద్దకు వచ్చిచెప్పారు. టిక్కెట్ లభించని మిగతా ఇద్దరికి నియామక పదవులు ఇవ్వాలని వారే సూచించారు. స్థానికంగా ఉన్న నేతలే ఇలా సర్దుబాటు చేసుకోవడంతో అధిష్టానానికి ఆ తలనొప్పి తగ్గిపోయింది. ప్రస్తుతం రాష్ట్రంలోని అనేక స్థానాల్లో టీడీపీ టిక్కెట్ కోసం విపరీతమైన పోటీ ఏర్పడింది. దీంతో ఆయా నియోజకవర్గాల్లో కూడా మదనపల్లె ఫార్ములాని పాటించాలని నిర్ణయించారు. అయితే మదనపల్లె నేతల మాదిరిగా వారిలోనూ ఉదార స్వభావం ఉండాలి కదా? అన్నది కొందరు నేతల సూటి ప్రశ్నగా ఉంది. సార్వత్రిక ఎన్నికలకు ముందే 40 మంది అభ్యర్థులను ప్రకటించాలని టీడీపీ హైకమాండ్ ఒక నిర్ణయానికి వచ్చినట్టు సమాచారం. ఎవరెవరిని ప్రకటించాలనే అంశంపై పార్టీలో ఇప్పటికే స్పష్టత వచ్చిందట. ప్రత్యర్థుల వ్యూహాలను గమనిస్తూ జాబితాను విడుదల చేయాలని పార్టీ పెద్దలు భావిస్తున్నారు. ఎక్కడైతే పోటీ ఎక్కువగా ఉందో అటువంటి స్థానాల్లో నేతల మధ్య సఖ్యత లేనిపక్షంలో వారిని పిలిపించి మాట్లాడాలని చంద్రబాబు నిర్ణయించారు. అలాంటి నేతలకి త్వరలోనే ఆహ్వానాలు అందనున్నాయి. ఇక్కడ మరో ఆసక్తికరమైన ట్విస్ట్ కూడా ఉంది. ప్రస్తుత సిటింగ్‌లలో కొందరికి వచ్చే ఎన్నికల్లో టిక్కెట్లు లభించే అవకాశం లేదు. అలాంటి వారి జాబితాను కూడా తెలుగుదేశం సిద్ధంచేస్తోంది. ఈ నాలుగేళ్లలో అవినీతి ఆరోపణలు ఎదుర్కొని సీఎం పలుమార్లు పిలిపించి మాట్లాడినప్పటికీ ప్రవర్తన మార్చుకోని వారికి ఉద్వాసన పలకాలని టీడీపీ నాయకత్వం డిసైడ్ అయ్యింది. నియోజకవర్గాల్లో సర్వేలు చేపట్టినప్పుడు కొన్నిచోట్ల టీడీపీ కార్యకర్తలు, నేతలు ఒక మాటని స్పష్టంచేశారు. స్థానిక అభ్యర్థిని మారిస్తేనే పార్టీ గెలుస్తుందని కుండ బద్దలుకొట్టేశారు. ఇటీవల చంద్రబాబు చేయించిన ఒక సర్వేలో ఇలాంటి ఆసక్తికరమైన విషయాలెన్నో వెలుగులోకి వచ్చాయి. ఉదాహరణకు గుంటూరు జిల్లాలో రెండు నియోజకవర్గాల్లో ఎమ్మెల్యే అభ్యర్థులను మార్చకపోతే పార్టీ తుడిచిపెట్టుకుపోవడం ఖాయమని బలమైన సంకేతాలు అందాయి. అలాంటివారికి టిక్కెట్ నిరాకరించినప్పటికీ పార్టీకి వారు చేయగలిగే నష్టం ఏమీ ఉండదని కార్యకర్తలు చెప్పుకొచ్చారు. 2014 ఎన్నికల సమయంలో టిక్కెట్లు పొందిన ఆయా నేతల గురించి తెలుగు తమ్ముళ్లకు ఏమీ తెలియదనీ, కేవలం తెలుగుదేశంపై అభిమానంతోనే వారికి జైకొట్టామనీ పలువురు పేర్కొన్నారు.



సర్వే ఫలితాలతోనే టికెట్లు : తాము చేయించిన సర్వే ఫలితాలను పరిశీలించిన ముఖ్యమంత్రి టీడీపీకి గుదిబండగా మారిన వారిని వచ్చే ఎన్నికల్లో మార్చివేయాలనే గట్టి నిర్ణయానికి వచ్చారు. రాష్ట్రంలో 30 నుంచి 40 మంది వరకు ప్రజాప్రతినిధులు ఈ జాబితాలో ఉన్నారు. 2014 ఎన్నికల్లో ఓడిపోయినవారిలో కొందరు నియోజకవర్గాల ఇన్‌ఛార్జ్‌లుగా వ్యవహరిస్తున్నారు. అలాంటివారిలో కొందరు చక్కటి ప్రతిభ కనబరుస్తున్నారనీ, వారి పేర్లు కూడా తొలి జాబితాలో చోటుచేసుకునే అవకాశముందనీ టీడీపీ పెద్దల కొందరు చెబుతున్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ నుంచి తెలుగుదేశం పార్టీలోకి పెద్ద నేతలు వలస వచ్చిన సందర్భాలు అనేకం ఉన్నాయి. అలాంటి చోట్ల స్థానికంగా పాత, కొత్త నేతల మధ్య విభేదాలు కొనసాగుతున్నాయి. ఈ సమస్యపై దృష్టి సారించాలని పార్టీ హైకమాండ్‌పై తెలుగు తమ్ముళ్లు వత్తిడి తెస్తున్నారు. కొత్త ఏడాదిలో తెలుగుదేశంలో కీలక పరిణామాలు చేటుచేసుకుంటాయని ఆ పార్టీ వర్గాలే అంటున్నాయి.

మొదటి పేజీ తరువాయి

సంక్రాంతి శోభ



కట్టడి చేయడానికి గత ఏడాది జూదక్రీడలకు సంబంధం ఉన్న వ్యక్తులపై కేసులు నమోదు చేశారు. కొంత మందిపై బైండోవర్ నమోదు చేశారు. మామిడితోటల యజమానులకు నోటీసులు జారీ చేశారు. చివరికి పోలీసులు ప్రేక్షక పాత్రకే పరిమితమయ్యారు. భారీస్థాయిలో కోడి పందేలు నిర్వహించగా, రూ.కోట్లు చేతులు మారాయి. సంక్రాంతి పర్వదినం సందర్భంగా సంస్కృతి, సంప్రదాయంగా వస్తున్న కోడిపందెం జూదక్రీడగా మారింది. మూడు రోజుల పాటు జరిగే పందేలు, కోసు (పేకాట) వంటి జూదాల్లో సామాన్యులు పెద్దమొత్తంలో డబ్బులు పోగొట్టుకొని అప్పులపాలవుతున్నారు. ఆస్తులను సైతం పోగొట్టుకున్న వారికి కొదవే లేదు. గతంలో పందెంరాయుళ్లుగా పేరుగాంచిన నిర్వాహకులే చాటుమాటుగా నిర్వహించగా, నాయకుల రంగప్రవేశంతో రాజకీయరంగు పులుముకుంది. విస్తృతంగా ప్రచారం చేస్తూ బాహాటంగానే నిర్వహిస్తున్నారు. సంక్రాంతికి ముందు హడావుడి చేసే పోలీసులు చివరకు చూసీచూడనట్లు వ్యవహరించాల్సి వస్తోంది. కోడిపందేలకు ఎలాంటి అనుమతులు లేవని, ఏవరైనా నిర్వహించినా, ప్రోత్సహించినా అరెస్టు చేయటమే కాకుండ రౌడీషీట్లు తెరుస్తామని చేస్తున్న హెచ్చరికలు ప్రకటనలకే పరిమితమవుతున్నాయి. నిర్వాహకులు రెండు వర్గాలుగా విడిపోయి కోడిపందేలు నిర్వహిస్తారు. బరి స్థాయిని బట్టి రూ.లక్ష, రూ.50 వేలు, రూ.25 వేలు, రూ.10 వేలుగా నిర్ణయించి వేస్తారు. ఆసక్తి, ఆర్థికస్థోమతను పరిగణనలోకి తీసుకుంటూ పైపందేలు కాస్తుంటారు. ఇలా మూడు రోజుల పాటు పెద్దఎత్తున రూ.కోట్లు చేతులు మారుతున్నాయి. ఒకప్పుడు కొన్ని గ్రామాలకే పరిమితమైన పందేలు ఇప్పుడు పల్లెలతో పాటు పట్టణాలకు పాకాయి.

మూడు రోజుల పాటు జరిగే కోడిపందేల వల్ల పెద్దఎత్తున బరులు సిద్ధం చేసిన నిర్వాహకులకు పెద్దగా ప్రయోజనం లేదు. ఒక్కో పందేనికి ఒప్పందం చేసుకునే మొదలు బరిలోకి దింపి పూర్తి చేసే సరికి కనీసం గంట సమయం పడుతుంది. ముందుస్తుగా చేసుకున్న ఒప్పందాలు ఉంటే మాత్రం అర గంటకో పందెం వేస్తారు. ఖర్చుల రూపంలో వసూలు చేసే 10 శాతం మొత్తం బరులు సిద్ధం చేసినందుకు చేసిన ఖర్చులకు కూడా రాకపోవటం వల్ల గిట్టుబాటు కాదు. దీంతో కోసుగా పిలిచే పేకాట శిబిరాలను నిర్వహిస్తున్నారు. ఇక్కడ క్షణాల్లో భవితవ్యం తేలిపోతుండగా, అదే సమయంలో అవగాహన లేకుండా ఆడితే మాత్రం జేబులు ఖాళీ చేసుకుని ఒట్టిచేతులతో ఇంటి ముఖం పట్టాల్సి ఉంటుంది. నిర్వాహకులు అనుభవజ్ఞులైన తమ అనుయాయులతో పేకాట శిబిరాలు ఏర్పాటు చేస్తున్నారు. ఒకవైపు కోడిపందేలతో పాటు పక్కనే పేకాట జరుగుతోంది. పలుకుబడి మరింత ఎక్కువగా ఉన్న చోట రాత్రి పూట ఫ్లడ్‌లైట్ల వెలుగులో తెల్లవార్లు నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఇక్కడ రూ.కోట్లలో పందేలు జరగటం వల్ల నిర్వాహకులకు లాభాలు మిగిలేందుకు అవకాశం ఉండటం, తమకు కూడా గిట్టుబాటు కావడంతో పేకాట శిబిరాలకు అనుమతులిస్తున్నారు. కాగా, పలు తెలుగు టెలివిజన్ చానళ్లు సంక్రాంతి సంబరాలను ప్రత్యక్షంగా ప్రేక్షకులకు చూపించేందుకు ఏర్పాట్లు చేశాయి. జీ తెలుగు చానల్ ఇప్పటికే పలువురు సెలబ్రిటీలతో సంక్రాంతి సంబురాలను పల్లెలకు వెళ్లి ప్రత్యేకంగా చిత్రీకరించింది. మా టీవీ, ఈటీవీ తదితర చానళ్లు సైతం సంక్రాంతి కోసం ప్రత్యేక కార్యక్రమాలను ప్రసారం చేయనున్నాయి.


అవినీతి పునాదులపై టీడీపీ



తెనాలిలోని పెదరా వూరులోని మాజీ స్పీకర్ నాదెండ్ల మనోహర్ వ్యవసాయ క్షేత్రంలో సంకాంత్రి సంబరాలు జరుపుకున్నారు. నంది వెలుగు అడ్డ రోడ్డు నుంచి నుంచి పెదరావూరు వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. సంక్రాంతి పండగ సందర్భంగా పెదరావూరులో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లే లక్ష్యంతో జాగోరే జాగో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం, భోగి సంబరాల్లో పవన్ పాల్గొన్నారు.తన జీవితంలో తెనాలి రావడం ఇదే మొదటిసారి అని, ఎంతో అద్భుతంగా తనకు స్వాగతం పలికారని, ఈరోజుని ఎప్పటికీ మర్చిపోలేనని జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. సందర్భంగా తెనాలిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, పెద్దలు, మహిళలు, రైతులు, యువత, కులాలకు మతాలకు అతీతంగా తనకు స్వాగతం పలికారని అన్నారు. ఈ సందర్భంగా ఇక్కడి బకింగ్ హామ్ కెనాల్ గురించి ప్రస్తావించారు. ఈ కెనాల్ ని మన పాలకులు అభివృద్ధి చేయలేదని, అందుకు, స్వార్థ రాజకీయాలే కారణమని విమర్శించారు. జనసేన ఎజెండాలో ఈ కెనాల్ ని అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చిన విషయాన్ని పవన్ ప్రస్తావించారు. రైతుల కష్టం తనకు తెలునని చెప్పిన పవన్, ఒకప్పుడు ఎకరా పొలంలో పండించి నష్టపోయిన విషయాన్ని గుర్తుచేసుకున్నారు. రుణమాఫీ ఇస్తామని వదిలేసే నాయకుల్లాంటి వాడిని తాను కాదని చెప్పారు. భవిష్యత్తులో తెనాలి శాటిలైట్ సిటీ కాబోతుందని అభిప్రాయపడ్డారు.రైతుల త్వరలో విధాన ప్రకటన చేస్తానని,ఫిబ్రవరి రెండో వారంలో ఈ విషయమై స్పష్టత ఇస్తానని పవన్ తెలిపారు. ఏపీలో టీడీపీ,వైసీపీ రెండు విఫలమయ్యాయని విమర్శించారు. తాను పదవుల కోసం రాజకీయాల్లోకి రాలేదని, మార్పు కోసం వచ్చానని మరోసారి స్పష్టం చేశారు. వ్యక్తుల వ్యవస్థలను నాశనం చేసినందుకే తాను రాజకీయాల్లోకి వచ్చాను తప్ప పదవుల కోసం కాదని అన్నారు. రాజకీయాల్లోకి వచ్చేందుకు తన వ్యక్తిగత జీవితాన్ని పణంగా పెట్టానని,ఒకప్పుడు ప్రాంతాల మధ్య వైషమ్యాలు ఉండేవని,ఇప్పుడు కులాల మధ్య చిచ్చు పెడుతున్నారని విమర్శించారు. పోరాటమే తనకు తెలిసిన విద్యఅని పోరాటం చేస్తాం,పోటీ చేస్తాం అని పవన్ పేర్కొనడంతో చప్పట్లతో మార్మోగిపోయింది.

పేదల కళ్లల్లో వెలుగులు

చేతులు లేని దివ్యాంగులకు రూ.10 వేలు ఇవ్వనున్నామని చంద్రబాబు తెలిపారు. రాష్ట్ర ప్రజలకు, దేశ విదేశాల్లోని తెలుగువారికి ముఖ్యమంత్రి భోగి, మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. తెలుగువాకిట వెలుగు ముగ్గులు వేసి మన సంస్క తిని ప్రపంచానికి చాటిచెప్పే సజనాత్మక వేడుక సంక్రాంతి పండుగ అని చంద్రబాబు అన్నారు. సూర్యుడు ఉత్తరాయణంలోకి ప్రవేశించే పుణ్యకాలమని అనాదిగా విశ్వాసం ఉందన్నారు. ధనుర్మాసంలో చలి వాతావరణం, పల్లె లోగిళ్లలో ఆహ్లాదం వెల్లివిరుస్తుందని, జానపద కళారూపాల సందడి నెలకొంటుందని చెప్పారు. భోగిమంటలతో ప్రారంభమయ్యే సంక్రాంతి సంబరాలు కనుమతో ముగించడం మన సంప్రదాయమని గుర్తు చేశారు. రంగురంగుల రంగవల్లులు, వైవిధ్యమైన ముగ్గులు తెలుగింటి ఆడపడుచుల కళా సజనకు నిదర్శనమని చెప్పారు. జీవన సమరంలో ఎక్కడో దూర తీరాల్లో ఉంటూ పండుగ వేళ కుటుంబ సభ్యులు, బంధు, మిత్రులు కలుసుకుంటున్నారని, ఇది మన దేశ కుటుంబ వ్యవస్థ గొప్పదనమని, పల్లె సీమల్లో వెల్లివిరిసే ఆత్మీయతకు, సుహృద్భావ సంబంధాలకు నిదర్శనమన్నారు. పంట చేతికొచ్చిన సంతోషంతో పండుగే సంక్రాంతి అని అందుకే ఇది రైతుల నిజమైన పండుగ అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. సంక్రాంతి నవ్యాంధ్రప్రదేశ్‌కు నవ క్రాంతి, నాలుగున్నర ఏళ్ల నాడు విభజన తర్వాత జరిగిన ఎన్నికల్లో ప్రజలు తన అనుభవానికి, పరిపాలనా దక్షతకు పట్టం కట్టారని, ఎక్కడా రాజీపడకుండా రాష్ట్ర పురోభివద్ధికి రోజుకు 18 గంటలు కష్టపడుతున్నానని, ప్రభుత్వ యంత్రాంగం, సిబ్బంది సహకారంతో రాష్ట్రం రెండంకెల వద్ధిరేటు సాధించిందని చంద్రబాబు గుర్తు చేశారు. గత నాలుగేళ్లుగా వర్షపాతం తక్కువగా ఉన్నా వ్యవసాయ రంగం వద్ధి రేటు 17.18- శాతం నమోదైందన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాల్లో రైతుల ఆదాయం రెట్టింపు అయ్యిందని, 2013-14కు రూ.1.28 లక్షల కోట్లు వచ్చిందని, 2017-18లో ఇది 2.53 లక్షల కోట్లకు పెరిగిందని (18.97శాతం) సీఎం వివరించారు. రైతుల పండుగ అయిన సంక్రాంతి ప్రకతికి కర్షకులు నివేదించే కతజ్ఞతల వేడుక అని చంద్రబాబు అభివర్ణించారు. పట్టిసీమ ద్వారా నాలుగేళ్లలో రూ. 44 వేల కోట్ల విలువైన పంట పండిందని గుర్తు చేశారు. ఇదే సమయంలో రాయలసీమకు కష్ణాజలాలు తీసుకెళ్లి చెరువులు నింపామని, క్రమక్రమంగా కరవుఛాయలు తొలగిపోతున్నాయని చెప్పారు. పట్టిసీమ స్ఫూర్తితో పంచనదుల మహా సంగమ పనులకు శ్రీకారం చుట్టిన విషయాన్ని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. పోలవరం ప్రాజెక్టు 65శాతంకు పైగా పూర్తయ్యిందని, ఇటీవల కాంక్రీటు పనులలో ప్రపంచ రికార్డులు నెలకొల్పిన అంశాన్ని సీఎం ప్రస్తావించారు. రాజధాని అమరావతి



నిర్మాణ పనులు శరవేగంతో పరుగులు తీస్తున్నాయని, కడపలో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం తథ్యమని, కియా మోటారు కార్ల పరిశ్రమను అనంతపురమునకు తెచ్చామని గుర్తుచేశారు. బిడ్డల భవితకు రాష్ట్రాభివ ద్ధిని కొనసాగించడానికి, సంక్షేమ కార్యక్రమాల అమలుకు తమకు తిరిగిమద్దతు పలకాలని, ఆశీర్వదించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర ప్రజలకు పిలుపునిచ్చారు.

కన్నుల పండువగా కైట్ ఫెస్టివల్ ప్రారంభించిన ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు



- సంక్రాంతి కళ.. ఈ వేడుకలో ఉట్టిపడుతుందని వ్యాఖ్య
- ఈ వేడుకలో పాల్గొన్న మండలి ఛైర్మన్ స్వామిగౌడ్, హోంమంత్రి మహమూద్ అలీ

హైదరాబాద్, మేజర్‌న్యూస్: సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో మూడు రోజుల పాటు జరగనున్న అంతర్జాతీయ కైట్, స్వీట్ ఫెస్టివల్ ప్రారంభమైంది. ఆదివారం ఈ వేడుకను ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం సంతోషకరం. పతంగులు, మిఠాయిల మేలు కలయికతో దీనిని నిర్వహించడం విశేషం. ఈవేడుక మూడో వార్షికోత్సవం జరుపుకోవడం సంతోషకరం. సంక్రాంతి కళ ఈ వేడుకలో ఉట్టిపడుతుంది. దేశంలోని వివిధ ప్రాంతాల్లో సంక్రాంతిని వివిధ పేర్లతో నిర్వహించుకుంటారు. ఇది రైతుల పండుగ. పూర్వం రాజులు తమ బలాన్ని చాటుకోవడానికి ఈ పండుగ నిర్వహించుకొనేవారు. 64 కళల్లో పతంగులను ఎగురవేయడం కూడా ఒక కళ. భారతీయ సంస్కృతిలో ప్రతి పండుగకు ఒక అర్థం ఉంటుంది. సంక్రాంతిలో కుటుంబం మొత్తం కలుసుకుంటుంది. ప్రభుత్వాలు పండుగలకు ప్రోత్సాహకాలను ఇవ్వడం హర్షణీయం. జీవితం అంటే బతకడమే కాదు.. సంతోషంగా బతకాలి. జీవితం అంటే పదవే కాదు.. అన్నిరకాల కళలను ఆస్వాదించాలి. శారీరక శ్రమ చేయాలి.. దానితోపాటు తీపిజీవితాన్ని కోరుకోవాలి. ఇన్‌స్టంట్ ఫుడ్ అంటే కాన్‌స్టెంట్ డిసీజ్ అని గుర్తుంచుకోవాలి. భారతీయ వంటకాలు కాలప్రవాహాన్ని తట్టుకొని నిలబడ్డాయి. భారతీయ సంస్కృతి జీవనానికి అలవాటు పడదాం అని వెంకయ్యనాయుడు అన్నారు.

అంతకు ముందు మండలి ఛైర్మన్ స్వామిగౌడ్ మాట్లాడుతూ తెలంగాణ, ఆంధ్ర ప్రాంతంలో ఎంతో ఘనంగా సంక్రాంతి పండుగ జరుపుకొంటాం. పతంగుల పండుగతో హైదరాబాద్‌కు అంతర్జాతీ స్థాయిలో పేరు వచ్చింది. వివిధ ప్రాంతాల రుచులు ఇక్కడ కొలువుదీరడం సంతోషకరం. అందరు ఈ కార్యక్రమాన్ని వీక్షించాలి అని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర హోం మంత్రి మహమూద్ అలీ, పర్యాటక శాఖ కార్యదర్శి బుర్రా వెంకటేశం తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఘనంగా స్వర్ణ భారతి ట్రస్టు ద్వితీయ వార్షికోత్సవం

రంగారెడ్డి జిల్లా ముచ్చింతల్‌లోని స్వర్ణభారతి ట్రస్టు ద్వితీయ వార్షికోత్సవం ఘనంగా జరిందీ. ఈ వేడుకల్లో ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ టీబీ రాధాకృష్ణన్, కేంద్రమంత్రి రవిశంకర్ ప్రసాద్, విశ్రాంత ఐపీఎస్ లక్ష్మీనారాయణ, దర్శకుడు రాఘవేంద్రరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వర్ణభారతి ట్రస్టు ఆధ్వర్యంలో సంక్రాంతి సంబురాలను ఘనంగా నిర్వహించారు. వేడుకలకు హాజరైన ప్రముఖులు గంగిరెద్దుల విన్యాసాలను తిలకించారు. సంక్రాంతి పండుగ విశేషాలను ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు వివరించారు.

మొదటి పేజీ తరువాయి

సాధికారతే ధ్యేయం

ప్రతిపక్షాలు అవకాశవాద కూటమి కోసం వెంపర్లాడుతున్నాయని అన్నారు. సొంత సామ్రాజ్యాలు కట్టుకోవాలని కూటమి నేతలు ప్రయత్నాలు చేస్తుంటే, ప్రజల సాధికారతకు బీజేపీ కట్టుబడి పని చేస్తోందని చెప్పారు. తమిళనాడులోని ఐదు పార్లమెంటరీ నియోజకవర్గాలకు చెందిన బూత్ స్థాయి బీజేపీ కార్యకర్తలకు మోడీ ఆదివారం దిశానిర్దేశం చేశారు. 'ఇతర పార్టీల్లా వోటు బ్యాంకు రాజకీయాలు, విభజించి పాలించే రాజకీయాలకు బీజేపీ పాల్పడదు. వీలు ఉన్నంత మేరకు దేశానికి సేవ చేయడమే పార్టీ ఉద్దేశం. రాబోయే ఎన్నికలు బీజేపీకి, దేశానికి చాలా కీలకం. అభివృద్ధి అజెండాను ముందుకు తీసుకువెళ్లడమే మన పని. అభివృద్ధి అజెండాకూ, ఆనువంశిక పార్టీలు, అవకాశవాద కూటములకు మధ్య ఈ ఎన్నికలు జరుగుతున్నాయి' అని మోడీ పేర్కొన్నారు. 'మోడీ చెడ్డవాడు, ప్రభుత్వం పని చేయలేదంటే ఈ కూటమి (ఏర్పాటు) ఎందుకు? మీ మీద మీకు నమ్మకం లేదా? మనది పని చేసే ప్రభుత్వం అని వారికీ తెలుసు' అని ప్రతిపక్షాలను ఉద్దేశించి మోడీ చురకలు వేశారు. బీజేపీ ప్రభుత్వంతో యువకులు, రైతులు, మహిళలతో సహా సమాజంలోని అన్ని వర్గాలకూ 'గట్టి బంధం' పెనవేసుకుందని ప్రధాని అన్నారు.

ఎవరి హక్కు వారిదే

ఉద్దేశించి ప్రసంగించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. రైతుల సమస్యలను ప్రధానంగా లేవెనెత్తుతూ ఇటీవల మధ్య ప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో చేపటిన వ్యవసాయ రుణాల మాఫీని ప్రజల ముందుకు తీసుకు వెళ్లేలా ఈ ర్యాలీలకు రూపకల్పన జరుగుతోందని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. కేంద్రంలో నరేంద్ర మోడీ సర్కార్ వైఫల్యాలు, వ్యవసాయ సంక్షోభం, రైతుల దుస్థితిని ఈ ర్యాలీల్లో రాహుల్ ప్రజల ముందు ఉంచనున్నారు. పశ్చిమ యూపీలోని హపుర్‌తో తొలి ర్యాలీని చేపట్టే రాహుల్ అనంతరం మొరదాబాద్, షహరన్‌పూర్, బరేలీ ర్యాలీల్లో పాల్గొంటారు. కాగా, యూపీలో కాంగ్రెస్‌తో పొత్తు ఉండదని అఖిలేష్, మాయావతి ప్రకటించిన నేపథ్యంలో యూపీపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని రాహుల్ పార్టీ నేతలకు సూచించారు. ఎస్పీ, బీఎస్పీ రాజకీయ నిర్ణయం తీసుకున్నాయని, కాంగ్రెస్ యూపీలో పూర్తి సామర్థ్యంతో పోరాడుతుందని దుబాయిలో మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రాహుల్ వ్యాఖ్యానించారు.

శబరిమలపై నా వైఖరి మారింది : శబరిమల అయ్యప్ప దేవాలయంలో అన్ని వయసుల మహిళల ప్రవేశంపై కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ వైఖరి మారింది. రెండు రోజుల పాటు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) పర్యటనలో ఉన్న ఆయన శనివారం విలేకరులతో మాట్లాడారు. అయ్యప్ప దేవాలయంలోకి మహిళల ప్రవేశాన్ని నిషేధించరాదని గతంలో రాహుల్ గాంధీ అన్నారు. దీనిపై యూఏఈలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, తన వైఖరి మారిందని చెప్పారు. మహిళల హక్కుల వాదనతో పాటు సంప్రదాయాలను పరిరక్షించాలని చెప్పేవారి వాదన కూడా బలంగా ఉందని చెప్పారు. 'సంప్రదాయాన్ని పరిరక్షించాలనే వాదనకు విలువ ఉందని భావిస్తున్నాను. అదే విధంగా మహిళలకు సమాన హక్కులు ఉండాలన్న వాదనకు కూడా విలువ ఉంది' అని చెప్పారు. కేరళ కాంగ్రెస్ నేతలతో మాట్లాడిన తరువాత తాను తన వైఖరిని మార్చుకున్నట్లు తెలిపారు. శబరిమల అయ్యప్ప దేవాలయంలో మహిళల ప్రవేశంపై అనుసరించవలసిన వైఖరిపై నిర్ణయం తీసుకునే బాధ్యతను కేరళ కాంగ్రెస్ నేతలకే అప్పగించినట్లు చెప్పారు.



సీతంపేటలో ప్రారంభమైన ఏరో స్పోర్ట్స్ ఫెస్టివల్

సీతంపేటలో ప్రారంభమైన ఏరో స్పోర్ట్స్ ఫెస్టివల్ (సూర్యబ్యూరో శ్రీకాకుళం) శ్రీకాకుళం జిల్లా సీతంపేట చారిత్రాత్మక ఘట్టానికి శ్రీకరం చుట్టింది. రాష్ట్రంలోనే ప్రప్రథమంగా ఏరో స్పోర్ట్సు ఫెస్టివల్ కు వేదిక అయింది. సీతంపేట ఎన్.టి.ఆర్ అడ్వంచర్ పార్కు(సాహస ఉద్యానవనం) ఉత్తరాంధ్రలో ఇప్పటికే ఒక నూతన ఒరవడికి శ్రీకారం చుట్టి ప్రసిద్ధి గాంచగా,జనవరి 13 నుండి 15వ తేదీ వరకు ఇదే పార్కు ఏరో స్పోర్ట్సు ఫెస్టివల్ కు వేదికగా నిలిచింది. సాహసం చేయరా డింభకా ... అనే నినాదంతో ఈ వేడుకలను మూడు రోజులపాటు నిర్వహించుటకు సమగ్ర గిరిజన అభివ ద్ధి సంస్థ ఏర్పాటు చేసింది. సాహసంతో కూడిన ఈ క్రీడలలో పాల్గొనుటకు అధిక సంఖ్యలో ఆన్ లైన్ లో పేర్లను నమోదు చేసుకున్నారు. సాహస విన్యాసాలు పలువురిని ఆకట్టుకుని ప్రేరణ కలిగించాయి. సాహసం చేయరా డింభకా ... ఏరో స్పోర్ట్సు ఫెస్టివల్ ను ఆదివారం సీతంపేటలో జిల్లా కలెక్టర్ కె.ధనంజయ రెడ్డి ప్రారంభించారు. హాట్ ఎయిర్ బెలూన్ లో జిల్లా కలెక్టర్ తోపాటు సమగ్ర గిరిజన అభివ ద్ధి సంస్థ (ఐటిడిఏ) ప్రాజెక్టు అధికారి లోతేటి శివశంకర్ విహరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ సాహస క్రీడలు నిర్వహించడం రాష్ట్ర, జిల్లా చర్త్రిలో వినూత్నమన్నారు. సీతంపేట మంచి పర్యాటక భవిత కలిగిన ప్రదేశమన్నారు. ఇటువంటి ప్రదేశాల్లో పర్యాటకులను ఆకర్షించుటకు ఏరో స్పోర్ట్సు వంటి క్రీడలు దోహదం చేస్తాయని చెప్పారు.

'ప్రశాంత ఆంధ్రప్రదేశ్'గా ఎపి



- ప్రజలకు చేరువవుతున్న పోలీసులు
- 11 శాతం తగ్గిన సాధారణ నేరాలు
- 19 శాతం తగ్గిన రోడ్డు ప్రమాదాలు

విజయవాడ, సూర్య బ్యూరో : నవ్యాంధ్ర ప్రదేశ్ 'ప్రశాంత ఆంధ్ర ప్రదేశ్'గా మారనున్నది. రాష్ట్ర విభజన నాటి నుంచి ఏటా పెరుగుతూ వస్తున్న సాధారణ నేరాల సంఖ్య 2018లో 11 శాతం తగ్గింది. గత ఏడాది మహిళలపై నేరాలు పెరగడంతో ఆరోపణలు ఎదుర్కొన్న పోలీసులు ఈ ఏడాది కఠినంగా వ్యవహరించడంతో మహిళలకు భరోసా ఏర్పడింది. ఫలితంగా మహిళలపై జరుగుతున్న నేరాలు 12 శాతం మేర తగ్గాయి. అదే విధంగా రవాణా శాఖతో కలసి పోలీసులు తీసుకుంటున్న చర్యల కారణంగా రోడ్డు ప్రమాదాలు 19 శాతం తగ్గాయి. అత్యాచారాలు, అపహరణలు, దొంగతనాలు, స్మగ్లింగ్, ఘర్షణలు ఇలా అన్ని నేరాలను తగ్గించగలిగినా సైబర్ నేరాలు మాత్రం విజృంభిస్తున్నాయి. రాష్ట్రంలో గత ఏడాది 1,27,917 కేసులు నమోదు కాగా ఈ ఏడాది 1,14,294 రిజిస్టర్ అయ్యాయి. అంటే, 2017తో పోల్చితే 2018లో 11 శాతం మేర నేరాలు తగ్గుముఖం పట్టాయి. ఏపీ పోలీసులు ఈ ఏడాది ప్రధానంగా మహిళలకు భద్రత, రోడ్డు ప్రమాదాల తగ్గించడంపై దృష్టి పెట్టారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సొంత జిల్లా చిత్తూరులో జిల్లా ఎస్పీ రాజశేఖర్‌బాబు (ప్రస్తుతం గుంటూరు రూరల్ ఎస్పీ) నలుగురు యువ మహిళా కానిస్టేబుళ్లతో జిల్లా మొత్తం సైకిల్ యాత్ర చేయించి ప్రజల్లో అవగాహన





కార్యక్రమాలతో పాటు భరోసా ఇచ్చారు. తరువాత కర్నూలు జిల్లా ఎస్పీ గోపీనాథ్ జెట్టి, ప్రకాశం ఎస్పీ సత్యయేసుబాబు, గుంటూరు అర్బన్ ఎస్పీ విజయారావు, విజయవాడ, విశాఖపట్నం కమిషనర్లు ఇలా ఎక్కడికక్కడ మహిళలపై నేరాలను కట్టడి చేసేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకున్నారు. షీ టీమ్స్, శక్తి బృందాలు, మహిళా రక్షక్, మహిళా పోలీసు వాలంటీర్లు, మేలుకొలుపు వంటి కార్యక్రమాలు మంచి ఫలితాలు ఇచ్చాయి. విజయవాడ సిటీ పోలీసులు మహిళా మిత్ర పేరుతో అబలలకు చేరువయ్యారు. రాష్ట్ర స్థాయిలో ముఖ్యమంత్రి చంద్రబాబు చైర్మన్‌గా, రాష్ట్ర డీజీపీ ఆర్పీ ఠాకూర్ సభ్యుడిగా ఉండే కమిటీ జిల్లాల్లో కలెక్టర్, ఎస్పీల నేతృత్వంలోని కమిటీల నిరంతరం శ్రమ గతంలో ఎన్నడూ లేని విధంగా వేలాది మంది ప్రాణాలు రోడ్డు ప్రమాదాల్లో పోకుండా కాపాడగలిగింది. 2018లో పోలీసులు, రవాణా శాఖ, వైద్య సిబ్బంది చర్యల వల్ల రోడ్డు ప్రమాద మతుల సంఖ్య 8060 (2017) నుంచి 6766కు తగ్గింది. ఒక్క ఏడాదిలో 19 శాతం రోడ్డు ప్రమాదాలు తగ్గించడం చరిత్రలో ఎన్నడూ లేదని రవాణా శాఖ ఉన్నతాధికారి ఒకరు వ్యాఖ్యానించారు. చిత్తూరులో ప్రతి మండలానికి ఒక ప్రభుత్వ పాఠశాలను దత్తత తీసుకుని 63 మండలాల్లోని పేద విద్యార్థులకు అండగా నిలిచారు ఎస్పీ రాజశేఖర్ బాబు. నిరుద్యోగ యువతకు ఉపాధి శిక్షణ ఇప్పించి బెంగళూరు, చైన్నైతో పాటు జిల్లాలోని శ్రీసిటీ వంటి చోట్ల ఉద్యోగాలు పొందేందుకు అవకాశం



కల్పించారు. పశ్చిమ గోదావరి జిల్లా ఎస్పీ రవిప్రకాశ్ జిల్లాలో వెనుకబడిన ప్రాంతంలోని గిరిజన యువతకు 'గిరితేజం' పేరుతో నైపుణ్య శిక్షణ ఇప్పించి స్వయం ఉపాధికి మార్గం వేశారు. వెనుకబడిన ఉత్తరాంధ్ర జిల్లాల్లోని విజయనగరంలో ఎస్పీ పాలరాజు వృద్ధులసేవ (వృద్ధ మిత్ర)లో పోలీసులను కీలక భాగస్వాములను చేశారు. రాష్ట్ర పోలీసులకు ఈ ఏడాది ప్రజాభిమానంతో పాటు జాతీయ స్థాయిలో అవార్డులు తెచ్చిన వాటిలో కీలకమైన వాటిలో ఎల్‌హెచ్‌ఎంఎస్ ముఖ్యమైంది. రెండేళ్ల క్రితం అనంతపురంలో ఇళ్ల దొంగతనాలను అరికట్టేందుకు అప్పటి జిల్లా ఎస్పీ రాజశేఖర్ బాబు సష్టించిన లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్ రాష్ట్రంలోని



మెజారిటీ ప్రజలకు అనతికాలంలోనే చేరువైంది. ఏపీలోని 50 శాతం పోలీసు స్టేషన్ల పరిధిలో ఈ ఏడాది అమలులోకి వచ్చిన ఎల్‌హెచ్‌ఎంఎసకు జాతీయ స్థాయి అవార్డు తెచ్చిపెట్టింది. ఒకప్పుడు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ అయిన ప్రకాశం జిల్లా ఎస్పీ సత్య యేసుబాబు అమలులోకి తీసుకు వచ్చిన 'పిన్స్'తో పాటు పాపిలాన్, ఈ-వెరిఫై, ఎర్ర దొంగలను పసిగట్టే రైజ్, అఫెండర్ సర్వేలెన్స్ వంటి వాటికి కూడా జాతీయ స్థాయి అవార్డులు దక్కాయి. పోలీసు కళ్లు గప్పి పారిపోయేవారి ఆట కట్టించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా 14770 సీసీ కెమెరాల ఏర్పాటుకు నడుం బిగించిన పోలీసు శాఖ 8 వేలకు పైగా ఏర్పాటు చేసింది. ఆంధ్రా- ఒడిసా సరిహద్దుల్లోని అడవుల్లో గంజాయి సాగు మొదలుకొని శేషాచలం అడవుల్లోకి చొరబడే ఎర్రచందనం స్మగ్లర్లను పసిగట్టేందుకు కెమెరా డ్రోన్లను ప్రయోగిస్తున్నారు. పోలీసులు ప్రజలలో మమేకమవుతూ మేమున్నామని భరోసా ఇస్తున్నారు.




ఏపీకి మోడీ వచ్చి ప్రత్యేక హోదాపై సరైన ప్రకటన చేయాలి



అమరావతి,సూర్యబ్యూరో: కేంద్రంలో కొంతమంది బీజేపీ ఎంపీలు ప్రత్యేక హోదాకు అనుకూలంగానే ఉన్నారని, ఏపీకి ప్రధాని మోదీ వచ్చి ప్రత్యేక హోదాపై సరైన ప్రకటన చేయాలని ప్రత్యేక హోదా సాధన సమితి నేత చలసాని శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ప్రత్యేక హోదా ను రాజకీయంగా ఉపయోగించుకోవద్దని పార్టీలకు సూచించారు. వచ్చే ఆదివారం విజయవాడలో సమావేశం ఏర్పాటు చేసి భవిష్యత్ కార్యాచరణపై చర్చిస్తామని వెల్లడించారు.ఢిల్లీలో ధర్నా చేస్తుండగా కేంద్ర బలగాలు దాడి చేశాయని, కేంద్ర ప్రభుత్వ క్రూరత్వానికి ఉద్యమకారులపై జరిగిన దాడే నిదర్శనమని అన్నారు. రూ.3.500 కోట్లు ఇచ్చాం, ఏపీలో ఒక్క ఇటుక కూడా వేయలేదని నాడు అరుణ్ జైట్లీ చేసిన వ్యాఖ్యలను ఈ సందర్భంగా చలసాని ప్రస్తావించారు.

20, 21, 22 తేదీల్లో ఫ్లెమింగో ఫెస్టివల్



మంత్రి నారాయణ

నెల్లూరు, సూర్య ప్రతినిధి : జనవరి 20, 21, 22 తేదీల్లో ఫ్లెమింగో ఫెస్టివల్ నిర్వహిస్తామని మంత్రి నారాయణ చెప్పారు. ఫ్లెమింగో ఫెస్టివల్ ఏర్పాట్లపై మంత్రి సమీక్ష నిర్వహించారు. ఫ్లెమింగో ఫెస్టివల్‌ను రాష్ట్ర పండుగగా ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు. నేలపట్టు, సూళ్లూరుపేట, ఆటగాని తిప్ప, బీవీ పాలెం ప్రాంతాల్లో ఫ్లెమింగో ఫెస్టివల్‌కు ఏర్పాట్లు చేశామన్నారు. 150 రకాల పక్షులు దాదావు 6 వేల కిలోమీటర్ల నుంచి ఇక్కడకు వస్తాయని, వేల సంఖ్యలో ఫ్లెమింగో పక్షులు ఇక్కడికి రావడం ప్రత్యేకత అని నారాయణ చెప్పారు.

టోల్ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలి

సిపిఐ రామకృష్ణ



విజయవాడ, సూర్య బ్యూరో : అక్రమంగా టోల్‌ఫీజు వసూలు చేస్తున్న టోల్‌గేట్ నిర్వాహకులపై తక్షణ చర్యలు తీసుకోవాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ఎపీ, తెలంగాణా ప్రభుత్వాలను డిమాండ్గ చేశారు. ఈ మేరకు కె.రామకృష్ణ నేడొక ప్రకటన విడుదల చేశారు. రెండు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు సంక్రాంతి రద్దీ దృష్ట్యా టోల్‌ఫీజును రద్దు చేసినా కూడా టోల్ నిర్వాహకులు ఫీజులు వసూలు చేస్తున్నారన్నారు. విజయవాడహైదరాబాద్ హైవేపై నిర్ధాక్షిణ్యంగా టోల్ ఫీజు వసూలు చేస్తూ ప్రభుత్వ ఆదేశాలు బేఖాతరు చేస్తున్నారన్నారు. ఎపీ, తెలంగాణా ప్రభుత్వాల అసమర్ధతకు, చేతగానితనానికి ఇది నిదర్శనమన్నారు. ప్రభుత్వాలకు చిత్తశుద్ధి ఉంటే తక్షణమే టోల్‌గేట్ నిర్వాహకులపై చర్యలు చేపట్టాలని డిమాండ్గ చేస్తున్నామన్నారు.

గుంటూరులో రానున్న 4 ప్రాంతీయ ఆసుపత్రులు



- ప్రతిపాదనలు సిద్ధం
- బొంగరాలబీడులోని ఆరెకరాల స్థలంలో నిర్మాణం

(గుంటూరు సూర్య ప్రత్యేక ప్రతినిధి) :రీజనల్ ఐ కేర్ సెంటర్, రీజనల్ డెర్మటాలజీ, లెప్రసీ హాస్పిటల్, రీజనల్ ఈఎన్‌టీ అండ్ స్పీచ్ థెరపీ హాస్పిటల్, రీజనల్ సైకియాట్రి అండ్ న్యూరోసైన్సెస్ హాస్పిటల్‌ను గుంటూరులో ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధవుతున్నాయి. బొంగరాలబీడులోని ఆరు ఎకరాల కార్మిక శాఖ స్థలంలో వీటిని నిర్మించేందుకు ప్రాథమికంగా నిర్ణయించారు. ఈ నాలుగు ప్రాంతీయ ఆసుపత్రులు ఈ ఆరెకరాల స్థలంలోనే నిర్మించవచ్చా? లేక మరికొంత స్థలం అవసరమవుతుందా? అనే అంశాలను ఇంజనీరింగ్ విభాగం పరిశీలిస్తోంది. ఇప్పటికే ఈ నాలుగు ప్రాంతీయ స్థాయి వైద్యశాలల నిర్మాణాలకు అనుమతులు ఇవ్వాలని కోరుతూ సిద్ధం చేస్తున్న దస్త్రాలను జిల్లా అధికార యంత్రాంగం తరఫున కలెక్టర్ కార్యాలయం పర్యవేక్షిస్తోంది. వీటికి సంబంధించిన నిధులు, ఇతర అనుమతులు మంజూరు చేయాలని కోరుతూ కలెక్టర్ కోన శశిధర్ ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు తెలిసింది.

ఈ వారంలోనే ఈ దస్త్రాలను ప్రభుత్వానికి పంపనున్నట్లు సమాచారం. డిసెంబర్ 19న గుంటూరు నగర పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు బొంగరాలబీడులోని కార్మిక శాఖ స్థలంలో నూతన ప్రభుత్వ ఆసుపత్రి, రీజనల్ ఐ కేర్ సెంటర్ నిర్మాణం చేపడతామని ప్రకటించిన సంగతి తెలిసిందే. వీటితో పాటు దీర్ఘ కాలికంగా పెండింగ్‌లో ఉన్న రీజనల్ సైకియాట్రి సెంటర్, లెప్రసీ హాస్పిటల్, ఈఎన్‌టీ ఆసుపత్రులను కూడా గుంటూరులో ఏర్పాటు చేసేందుకు అధికారులు కృషి చేస్తున్నారు.నాలుగు విభాగాల తరలింపు నవ్యాంధ్ర రాజధానిలోని గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రి స్టేట్ రిఫరల్ హాస్పిటల్ స్థాయికి చేరింది. గతంలో ఐదారు జిల్లాల నుంచి రోగులు ఇక్కడకు వైద్య సేవలకు వచ్చేవారు.

ప్రస్తుతం మోకీలు మార్పిడి, యాంజియోప్లాస్టీ, హార్ట్ ట్రాన్స్‌ప్లాంటేషన్, కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ తదితర శస్త్రచికిత్సలకు గుంటూరు జీజీహెచ్‌కు వస్తున్నారు. ఓపీ సంఖ్య రోజుకు సగటున నాలుగు వేలు దాటుతోంది. పలు వైద్య విభాగాల్లో రోగుల రద్దీ బాగా పెరుగుతోంది. దీంతో చర్మ వ్యాధులు, కుష్టు విభాగం, చెవి, ముక్కు గొంతు విభాగం, నేత్ర వైద్య విభాగం, మానసిక వ్యాధుల వైద్య విభాగాల కోసం ప్రత్యేకంగా ప్రాంతీయ స్థాయి ఆసుపత్రులు ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఏర్పడింది. ఈ నాలుగు విభాగాలకు జీజీహెచ్‌లో సరైన ఇన్‌పేషెంట్ వార్డులు కూడా లేవు. స్థలాభావంతో కొద్దిపాటి చిన్న గదుల్లోనే రోగులకు వైద్య సేవలు అందించాల్సి వస్తోంది. ప్రస్తుతం ఆసుపత్రిలో పలు నూతన నిర్మాణాలు సాగుతున్నాయి. భవిష్యత్తులో ఈ నాలుగు విభాగాల కోసం



కొత్త వార్డులు ఏర్పాటు చేసేందుకు తగిన స్థలం లభించే పరిస్థితి లేదు. ఈ అంశాలను పరిగణనలోకి తీసుకొని బొంగరాలబీడులోని ఆరు ఎకరాల స్థలంలో ప్రాంతీయ స్థాయి వైద్యశాలలు నిర్మించే ప్రతిపాదనలను సిద్ధం చేస్తున్నారు. ఈ రీజనల్ హాస్పిటల్స్ ఏర్పాటైతే జీజీహెచ్‌లోని ఈ నాలుగు వైద్య విభాగాలను అక్కడికి తరలించే అవకాశం ఉంటుంది. ఇప్పటికే వీటికి సంబంధించిన ప్రాథమిక ప్రతిపాదనలను ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ డీఎస్ రాజు నాయుడు సిద్ధం చేయించారు. వీటిని కలెక్టర్‌కు వివరించి ఆయన ఆమోదం పొందారు. కలెక్టర్ ద్వారా సీఎం చంద్రబాబుకు, ఆరోగ్య శాఖ మంత్రి ఫరూక్‌కు కూడా ఈ ప్రతిపాదనలు పంపనున్నారు. వీటికి ప్రభుత్వ ఆమోదం లభిస్తే రోగులకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఆస్కారం కలుగుతుంది.

కంద్ర పేట అగ్నిప్రమాద బాధితులకు రెడ్‌క్రాస్ ఆర్థిక సాయం



(మేజర్ న్యూస్ ఆమదాలవలస) ఆమదాలవలస , కంద్రపేటలో అగ్నిప్రమాదంలో ఇళ్లు కోల్పోయిన బాధితులకు రెడ్గక్రాస్ కిచెన్‌కిట్లు, బకెట్లు, దుప్పట్లు, చీరలు, పంచెలు, బెడ్గషీట్స్, బియ్యం, తదితర నిత్యవసర సరుకులు అందజేసారు. ఈ కార్యక్రమంలో రెడ్గక్రాస్ ఛైర్మన్ పి. జగన్మోహన్‌రావు , రెడ్గక్రాస్ సబ్‌బ్రాంచ్ ఛైర్మన్ డాక్టర్ తాతయ్యలు, రెడ్గక్రాస్ సభ్యులు, రెడ్గక్రాస్ సిబ్బంది, జగన్నాధరావు, కృష్ణ, సంతోషి, రెడ్గక్రాస్ అనురాగ నిలయం విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధి పై బహిరంగ చర్చకు సిద్ధం: కె.ఎ.పాల్

విజయవాడ, సూర్య బ్యూరో : విజయవాడలో అతి త్వరలో ప్రజాశాంతి పార్టీ రాష్ట్ర కార్యాలయం ప్రారంభిస్తామని ప్రజాశాంతి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కె.ఎ.పాల్ అన్నారు. ఆదివారం జరిగిన విలేకర్ల సమావేశంలో కె.ఎ.పాల్ మాట్లాడుతూ 175 నియోజకవర్గాల్లో మా పార్టీ కో ఆర్డినేటర్లను నియమించామన్నారు. చదువుకున్న వాళ్ళు, అన్నివర్గాల వారు ప్రజాశాంతి పార్టీలో కో ఆర్డినేటర్లుగా ఉన్నారన్నారు. 25 స్టెప్పులతో ప్రణాళిక రుపొందించి ముందుకెళుతున్నామన్నారు. మా ప్రణాళిక సక్సెస్ అయితే టీడీపీ, వైసీపీలకు పది సీట్లు కూడా రావన్నారు. ప్రజాశాంతి పార్టీ రాబోయే ఎన్నికల్లో 100 నియోజకవర్గాల్లో గెలుస్తోందన్నారు. టీడీపీ పాలనలో రైతులు, నిరుద్యోగులు, కార్మికులతో పాటు అంతా వ్యతిరేకతతో ఉన్నారన్నారు. నుంచుంటే రెండు వేలు, కూర్చుంటే 5 వేలు ఇస్తే ఏ పార్టీకైనా జనం వస్తారు అలానే వైసీపీకి జనాలు వస్తున్నారన్నారు. త్వరలో కో ఆర్డినేటర్లతో సమావేశం నిర్వహించి అభ్యర్థులను ఖరారు చేస్తామన్నారు. చంద్రబాబు, జగన్‌లతో రాష్ట్రాభివద్ధి పై



బహిరంగ చర్చకు సిద్ధమన్నారు. చంద్రబాబు, జగన్ డిబేట్ రాకపోతే వాళ్ళిచ్చిన హామీలు అబద్ధాలనుకోవాలన్నారు. అమెరికాలో ప్రెసిడెంట్లు, గవర్నర్‌లకు డిబెట్లు జరుగుతుంటాయి మరి ఎపిలో జరగకపోవడం అవినీతి బయటపడుతుందనే భయమా అని ప్రశ్నించారు. జనసేన సింగిల్‌గా పోటీ చేస్తే ఒక్క సీటు కూడా రాదు, పవన్ కూడా గెలవడన్నారు. పవన్‌కల్యాణ్ ఓడిపోకూడదని కోరుకుంటున్నా, మాతో కలిసి ఓట్ల చీలిక లేకుండా చూడాలన్నారు. పొత్తుల విషయంపై ఆలోచిస్తున్నాం, కలిసి వస్తామంటే కాదనమన్నారు. జనసేనతో కలవలాని అనుకుంటున్నా, వామపక్షాల పొత్తులతో పాటు మాతో కూడా కలిస్తే బావుంటుందన్నారు. అనంతరం నూతన కోఆర్డినేటర్లును నియమించారు. పార్టీ సెక్రటరీగా జ్యోతి బేగం, రాష్ట్ర కో ఆర్డినేటర్, జిల్లా కో ఆర్డినేటర్ మేదర్ సురేష్‌కుమార్, విజయలక్ష్మి, మంగపట్ల విజయలక్ష్మి, పాల్ ఆర్మీ జాలరాజు, కె.ఎస్.రావు తదితరులను నియమించారు.

'ఏపీలో ఓటు అడిగే హక్కు ఒక్క బీజేపీకే ఉంది'

న్యూఢిల్లీ,సూర్యబ్యూరో:నరేంద్రమోదీ పరిపాలన సువర్ణ అక్షరాలతో దేశ చరిత్రలో నిలిచిపోతుందని ఏపీ బీజేపీ అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కేంద్రం ఇచ్చిన నిధులను దోచుకొని చంద్రబాబు, లోకేష్ దాచుకున్నారని విమర్శించారు. ఏపీలో ఓటు అడిగే హక్కు ఒక్క బీజేపీకే ఉందన్నారు. జగన్‌పై కోడికత్తి దాడి కేసులో ప్రమేయం ఉంది కాబట్టే చంద్రబాబుకు భయం పట్టుకుందని అన్నారు. మేనిఫెస్టోలో ఇచ్చిన ఏ హామీని చంద్రబాబు నెరవేర్చలేదని, ప్రధానిగా మోదీ ఉంటేనే దేశ భద్రత పటిష్ఠంగా ఉంటుందని కన్నా అభిప్రాయం వ్యక్తం చేశారు.

టిడిపి పెన్షన్ పెంపు పేదలకు 'ఎర'



బిజెపి శ్రీకాకుళం అసెంబ్లీ కన్వీనర్ చల్లా వెంకటేశ్వర రావు

(మేజర్ న్యూస్ శ్రీకాకుళం) ఇంకో నెల రోజుల లో ఎలక్షన్ కోడ్ వస్తుందనగా, తెలుగు దేశం ప్రభుత్వం పేదలకు ఇస్తున్న పెన్షన్లు రెట్టింపు చెయ్యడం, ఓట్ల కోసం పేదలకు ఎర వెయ్యట మేనని, పేదలను శాశ్వతంగా చీకటిలోకి నెట్టే చర్య అని బిజెపి శ్రీకాకుళం అసెంబ్లీ కన్వీనరు చ ల్లా వెంకటేశ్వర రావు ఆరోపించారు. ఓటుకు రెం డు వేలు చొప్పున ఇవ్వటానికి తెలుగుదేశం నాయకులు సన్నిద్ధంగా ఉన్నారని వార్తలు వస్తున్నాయని, ఇంకో మూడునెలల్లో, గద్దె దిగబోయే తెలుగుదేశం ప్రభుత్వం, ఇప్పుడు పించన్లు పెంచడం, ప్రభుత్వ సొమ్ముతో ఓటర్లకు ఎర వెయ్యటమేనని ఆరోపించారు. మీ నాలుగున్నర ఏళ్ల పాలనా వైఫల్యాలను కప్పివుచ్చుకోవటానికి, పేదలకు, నిరుద్యోగులకు చివరి మూడు నెలల్లో ఎరలు వేస్తున్నారని, కానీ మిమ్మల్ని ఎప్పుడు ఇంటికి పంపిద్దామా అని ఓటర్లు ఎదురు చూస్తున్నారని చల్లా వెంకటేశ్వర రావు తెలిపారు. ప్రధాని మోడి అధికారంలోకి వచ్చిన వెంటనే అందరికీ ఇల్లు, అందరికీ మరుగుదొడ్లు, అందరికీ గ్యాస్, అందరికీ పించన్లు, అందరికీ ప్రమాద, జీవిత భీమా, అందరికీ బ్యాంకు అకౌంట్లు, అన్ని గ్రామాలకు కరెంటు, రోడ్లు వంటివి మొదలుపెట్టి, వాటిని పూర్తిచేసే దిశలో ఉన్నారని, కానీ ప్రజలు మీకు ఐదేళ్ళు అధికారం అప్పగిస్తే, మీరు ఇచ్చిన హామీలను మొదలు పెట్టడానికే నాలుగున్నరేళ్ళు పైగా పట్టిందని, మిమ్మల్ని జీతం తీసుకునే స్థితి నుండి పెన్షన్ తీసుకునే స్థితికి పంపడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు

పెండింగ్‌లో ఉన్న అనుమతులు రావడం సంతోషం


రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

అమరావతి, సూర్య బ్యూరో : సోమశిల జలాశయంలో నీటినిల్వకు సంబంధించి తుది పర్యావరణ, అటవీ అనుమతులు మంజూరు కావడంపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. ఈ నెల 9న తుది కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ అధికారులు అనుమతుల ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సోమిరెడ్డి మాట్లాడుతూ అటవీ అనుమతులు రావడంతో సోమశిల జలాశయంలో నీటి నిల్వ సామర్థ్యం 73 నుంచి 78 టీఎంసీలకు పెరిగిందన్నారు. సోమశిల ఉత్తర, దక్షిణ కాలువలతో పాటు కావలి కాలువ పరిధిలో అధికారికంగా 30 వేల ఎకరాలతో పాటు అదనంగా మరో పాతికవేల ఎకరాలు సాగులోకి రానుందన్నారు. ఈ అనుమతులకు సంబంధించి కేంద్రం అడిగిన సమాచారం సమాచారం ఇవ్వడంలో జరిగిన జాప్యం కారణంగా దశాబ్దాలుగా సమస్య అపరిష్క తంగా నిలిచిపోయిందన్నారు. ఈ అంశంపై గత ఏడాది ఏప్రిల్ 17న అమరావతిలోని నా ఛాంబర్‌లో అటవీశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ, చీఫ్ కన్జర్వేటర్, రెండు జిల్లాల కలెక్టర్లు, అటవీ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించానన్నారు. కేంద్రం కోరిన సమాచారం వెంటనే పంపాలని ఆ సమావేశంలో అధికారులను కోరానన్నారు. అధికారులు సమాచారం సిద్ధం చేసి జూన్ 30న కేంద్రానికి పంపారన్నారు. ఆ సమాచారాన్ని పరిశీలించిన




కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ అధికారులు డిసెంబర్ 19న ఢిల్లీలో మన రాష్ట్ర అధికారులతో మరో సమావేశం నిర్వహించారన్నారు. ఆ సమావేశంలో కేంద్రం లేవనెత్తిన సందేహాలను తగిన సమాచారంతో మన అధికారులు నివత్తి చేయడంతో తుది అనుమతులు మంజూరు చేశారన్నారు. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న అనుమతులు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. నెల్లూరు జిల్లా రైతుల దీర్ఘకాలిక కోరిక నెరవేరిందన్నారు. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన రెండు అటవీ అనుమతులు తేవడంలో విజయవంతమయ్యామన్నారు. 2015లో తెలుగు గంగకు సంబంధించి 313 హెక్టార్ల ఫారెస్ట్ క్లియరెన్స్ తెచ్చి లక్ష ఎకరాలుగా ఉన్న ఆయకట్టును 2.30 లక్షల ఎకరాలకు పెంచామన్నారు. ఇప్పుడు సోమశిలకు తుది అనుమతులు తెచ్చామన్నారు. రైతుల కోసం ఈ రెండు కీలక అటవీ అనుమతులు తేవడం చాలా సంతోషంగా ఉందన్నారు.

సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్



(మేజర్ న్యూస్ శ్రీకాకుళం కలెక్టరేట్) జిల్లా ప్రజలకు సంక్రాంతి పండగ శుభాకాంక్షలను జిల్లా కలెక్టర్ కె.ధనంజయ రెడ్డ తెలిపారు. సీతంపేట ఏరో స్పోర్ట్సు కార్యక్రమం ప్రారంభోత్సవంలో ఆది వారం పాల్గొన్న జిల్లా కలెక్టర్ జిల్లా ప్రజలు అందరూ సుఖసంతోషాలతో, హాయిగా ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. కొత్త పంట ఇంటికి వచ్చిన అనంతరం చేసుకునే పెద్ద పండగ సంక్రాంతి అన్నారు. ప్రతి కుటుంబం సుఖ సంతోషాలతో ఉండుటకు ఆర్థికంగా ముందడుగు వేయుటకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుని ప్రతి పండగ ప్రతి ఏటా ఆనందాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు.


ఎన్నికల సమరానికి ఆచితూచి అడుగులేస్తున్న సీఎం



విజయవాడ, సూర్య బ్యూరో : ఆంధ్రప్రదేశ్‌లో సంక్రాంతి పండుగ ముగిసిన వెంటనే మరో పండుగ రానుంది. ముఖ్యంగా పరోక్ష పద్ధతితో చట్టసభలకు ఎన్నికవ్వాలని భావించే రాజకీయ నాయకులకు ఇది పెద్ద పండుగ కిందే లెక్క. దాదావు 8 శాసనమండలి స్థానాలకు ఎన్నికలు రానున్నాయి. ఈ ఎనిమిదింటిలో ఐదు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ కాగా ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలు చెరొకటీ ఉన్నాయి. ఇటీవలే అమెరికాలో రోడ్డు ప్రమాదంలో మతి చెందిన ఎంవీఎస్.మూర్తి ప్రాతినిధ్యం వహించిన స్థానిక సంస్థల కోటా నుంచి మరొకదానికి ఎన్నికలు జరగనున్నాయి. అయితే ఎమ్మెల్సీగా అవకాశాలు ఉన్నవి 8 స్థానాలే అయినా అధికార టీడీపీలో పోటీ పడుతున్న వారి సంఖ్య లెక్కకు మిక్కిలి ఉంది. పై పెచ్చు ఈ 8 స్థానాల్లో 5 ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీల విషయానికి వస్తే ప్రతిపక్ష వైఎస్ఆర్సీపీకి ఉన్న శాసనసభ్యుల బలాన్ని బట్టి వీటిలో ఒకటి ఆ పార్టీకి పోతుంది. ఇక మిగిలేవి నాలుగు. ఎంవీఎస్. మూర్తి మరణంతో ఖాళీ అయిన విశాఖజిల్లా స్థానిక సంస్థల కోటాలో ఎమ్మెల్సీగా ఎన్నికయ్యే వారి కాలపరిమితి మూడేళ్లే ఉంటుంది. అది కూడా విశాఖజిల్లా వాసులకే కేటాయించాలి. ఇక సార్వత్రిక ఎన్నికలకు ముందు లేనిపోని ప్రయోగాలు చేసి విఫలమైతే ఆ ప్రభావం అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై ఉంటుందనే ఆలోచనతో పట్టభద్రులు, ఉపాధ్యాయుల శాసనమండలి నియోజకవర్గాలకు ఎన్నికలు జరిగే ఆ ఎన్నికల్లో పోటీ చేయకూడదని తెలుగుదేశం పార్టీ విధానపరమైన నిర్ణయం తీసుకుంది. దీంతో ఉన్న 8 శాసనమండలి స్థానాల్లో టీడీపీకి దక్కేవి 5 మ్రాతమే. ఈ ఐదు స్థానాలతో పార్టీలో ఎంత మందిని తప్తిపరచాలో అర్థంకాక టీడీపీ అధిష్టానం తలపట్టుకుంటోంది. పైగా సార్వత్రిక ఎన్నికల ముందు ఈ ఎమ్మెల్సీ ఎన్నికలు రావడంతో ఎవరికి అవకాశం ఇవ్వకపోతే ఎవరు హర్టవుతారో అనే ఆందోళనలో టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు ఉన్నారు.

అన్నదాతకు కొత్త సంక్రాంతి


● రైతులకు 9 గంటల ఉచిత విద్యుత్తు ●అమలుకు అవసరమైన ఏర్పాట్లు చేయండి ● విధివిధానాలను రూపొందించండి ● విద్యుత్తు సంస్థలకు సీఎం చంద్రబాబు ఆదేశం● మొత్తం మీద విద్యుత్ వ్యవస్థలో వ్యవసాయ రంగానికి భారీ ఎత్తున రూ. 7230 కోట్ల సబ్సిడీ ● 9 గంటల కరెంటు కోసం అదనపు ఖర్చు రూ. 1200 కోట్లు ● అదనంగా 2800 మిలియన్ యూనిట్లు అవసరం ● రైతుల లబ్ధికి ఎంత ఖర్చయినా పెట్టేందుకు సిద్ధం ● మార్చికల్లా వ్యవసాయ కనెక్షన్లు పెండింగ్ లేకుండా చూడాలి ● ముందు రైతులు నినాదానికి అత్యధిక ప్రాధాన్యమివ్వాలి ● ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యలు● ఒక్కో వ్యవసాయ పంపు సెట్‌పై లక్ష రూపాయలకు పెరిగిన సబ్సిడీ: మంత్రి కళా వెంకట్రావు● రైతులకు ఉచితంగా 42 వేల ఇంధన సామర్థ్య పంపుసెట్లు అందించాం● ఒక్కోటి రూ.40 వేలు విలువైనవి: అజయ్ జైన్ ● 9 గంటల విద్యుత్తుపై సీఎంకు సమగ్ర నివేదిక: విజయానంద్



విజ్యాడ్/అమరావతి, జనవరి 13: రాష్ట్ర రైతులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంక్రాంతి కానుక ప్రకటించారు. ఇక నుంచి రైతులకు 9 గంటల పాటు ఉచితంగా విద్యుత్ సరఫరా చేయనున్నారు. ప్రస్తుతం 7 గంటలు ఇస్తున్న ఉచిత విద్యుత్తును 9 గంటలకు పెంచాలని, ఇందుకు సంబందించిన విధివిధానాలను రూపొందించాలని , అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఇంధన శాఖ ,విద్యుత్తు సంస్థలను ఆదేశించారు. మార్చి నెలాఖరుకల్లా వ్యవసాయ కనెక్షన్లు పెండింగ్ లేకుండా చూడాలని డిస్కంలకు ఆదేశాలు జారీ చేశారు. 9 గంటల ఉచిత విద్యుత్తు వల్ల దాదావు 17 లక్షల మంది రైతులు లబ్ధి పొందుతారని, బంగారం లాంటి పంటలు పండించుకోవచ్చని అధికారులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్సులో ముఖ్యమంత్రి వెల్లడించారు.రైతులకు 9 గంటలు ఉచిత సరఫరా చేయడానికి 2800 మిలియన్ యూనిట్లు అదనంగా విద్యుత్తు కావాల్సి ఉంటుందని ప్రాథమికంగా అంచనా వేసినట్టు అజయ్ జైన్ ముఖ్య మంత్రికి వివరించారు. ప్రస్తుతం వ్యవసాయానికి వినియోగిస్తున్న 10831 మిలియన్ యూనిట్లకు ఇది అదనమన్నారు. ఇందుకోసం దాదావు రూ.1200 కోట్ల అదనపు వ్యయమవుతుందని వివరించారు. ఉచిత విద్యుత్తు, కొత్త కనెక్షన్లకు గాను ప్రస్తుతం వ్యవసాయ రంగానికి రాయితీ కింద రూ.6030.17 కోట్లు దీనిపై ఖర్చవుతుండగా.. 9 గంటలు ఉచిత విద్యుత్తు ఇవ్వడం వల్ల రూ.7230.17 కోట్లకు చేరుతుందని అజయ్ జైన్ తెలిపారు. స్పందించిన సీఎం.. నేను సీఎంగా ఉన్న సమయంలో 1994-2004 మధ్యకాలంలో తొమ్మిది గంటల ఉచిత విద్యుత్తును అమలు చేసాను. మళ్లీ ఇప్పుడు జన్మభూమి కార్యక్రమంలో భాగంగా 15 రోజుల క్రితమే 9 గంటల ఉచిత విద్యుత్తును ప్రకటించా. రైతుల సంక్షేమం తప్ప నాకింకేదీ ప్రధానం కానే కాదు. మనది రైతుహిత ప్రభుత్వం. రైతు శ్రేయస్సు కోరే ప్రభుత్వం ముందు రైతులు.. అన్నది మన నినాదం. అన్నదాతల లబ్ధి కోసం ఎంత ఖర్చు పెట్టేందుకైనా వెనకాడను. వ్యవసాయ రంగానికి ఉచిత విద్యుత్తు కోసం ఇంత భారీ మొత్తంలో రాయితీని దేశంలోని ఏ రాష్ట్రం ఇవ్వడం లేదు. నాణ్యమైన ఉచిత విద్యుత్తు, అనేక ఇతర సంక్షేమ పథకాల ద్వారా రైతుల సాధికారతకు కృాషి చేస్తున్నాం. వ్యవసాయ కనెక్షన్లన్నింటినీ మార్చి 2019 కల్లా పూర్తి చేయాలని విద్యుత్తు సంస్థలను ఈ సందర్భంగా ఆదేశిస్తున్నా అని చెప్పారు.వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడం, రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయడానికి తాను కట్టుబడి ఉంటానని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. రైతులకు ప్రతి ఎకరానికి నీటిని అందించడం, విద్యుత్ సరఫరా, ఆర్థిక భద్రత కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు చెప్పారు. పోలవరం ప్రాజెక్టు పూర్తయితే రాష్ట్ర ముఖచిత్రమే మారిపోతుందన్నారు. రాష్ట్రం సస్యశామలం అవుతుందన్నారు

247 విద్యుత్తు సరఫరా వల్ల రాష్ట్రానికి భారీగా లబ్ధి చేకూరుతుందని.. దాదావు 80 శాతం ప్రజలు విద్యుత్తు సరఫరాపై సంతృాప్తిగా ఉన్నారని సీఎం చెప్పారు. రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్ 22 మిలియన్ యూనిట్ల లోటుతో తీవ్ర విద్యుత్ సంక్షోభం ఎదుర్కొంది. నేను ముఖ్యమంత్రి అయిన తర్వాత చేపట్టిన చర్యలతో మిగులు విద్యుత్ రాష్ట్రంగా నిలిచింది. 2014లో 9వేల మెగావాట్లుగా ఉన్న స్థాపిత విద్యుత్ సామర్థ్యం 18వేల మెగావాట్లకు చేరింది. మన ప్రభుత్వ అద్భుత పనితీరుకు ఇదే నిదర్శనం అని చంద్రబాబు తెలిపారు. రైతులకు 16 లక్షల ఇంధన సామర్థ్య, సోలార్ పంపుసెట్లు అందజేయనున్న తొలి రాష్ట్రం ఆంధ్రప్రదేశేనన్నారు. పాత పంపుసెట్ల స్థానంలో ఒక్కొకటి రూ.40 వేల విలువైన పంపుసెట్లను నేటికీ దాదావు 42000 ఉచితంగా అందజేసినట్లు చెప్పారు. ఈ పంపుసెట్లు స్మార్ట్ ప్యానెల్, సిమ్ కార్డుతో ఉంటాయని.. దీనివల్ల రైతులు ఇంట్లో ఉండే ఫోన్ల ద్వారా తమకు అనుకూలమైన సమయాల్లో ఆన్, ఆఫ్ చేసుకోవచ్చని వివరించారు.ఇంధన సామర్థ్య పంపు సెట్ల ద్వారా 30 శాతం విద్యుత్తు ఆదా అవడమే గాక 15 శాతం నీటి పంపింగ్ సాధ్యమవుతుందన్నారు. ఇంధన సామర్థ్యంతో ఆదా చేసిన సొమ్మును రైతుల సంక్షేమానికే వినియోగిస్తాం. ఈ పంపు సెట్ల వల్ల రైతులకు ఐదేళ్ల పాటు నిర్వహణ ఖర్చుల భారం కూడా తప్పుతుంది అని సీఎం వివరించారు.రైతులకు కొత్తగా మౌలిక సదుపాయాలను కల్పించడం ద్వారా ప్రస్తుతం ఒక్కో వ్యవసాయ పంపుసెట్లపై ఉన్న రూ.35 వేల రాయితీ రూ.లక్షకు పెరుగుతుందని ఇంధన శాఖ మంత్రి కళావెంకట్రావు తెలిపారు.ఏపీ డిస్కంలు ఇప్పటికే రాష్ట్రంలో కొత్తగా 42000 ఇంధన సామర్థ్య పంపుసెట్లను అమర్చినట్లు ఇంధన శాఖ, ఐఐ, సీఆర్డీఏ ముఖ్య కార్యదర్శి అజయ్ జైన్ ముఖ్యమంత్రికి వివరించారు. ఈ ఏడాది రూ.2,625 కోట్ల వ్యయ అంచనాతో 75 వేల సౌర పంపుసెట్లు (ఒక్కోటి రూ.3.5 లక్షల విలువైంది) అమర్చనున్నట్లు తెలిపారు. 3 హెచ్‌పీ సామర్థ్యం కలిగిన సౌర పంపుసెట్లకు రైతులు రూ.55 వేలు మాత్రం చెల్లిస్తే సరిపోతుందన్నారు.తొమ్మిది గంటల ఉచిత విద్యుత్ సరఫరాకు సంబంధించి సమగ్ర నివేదికను త్వరలో ముఖ్యమంత్రికి అందజేయనున్నట్లు ఐటీ శాఖ ముఖ్యకార్యదర్శి, ఏపీ ట్రాన్స్‌కో సీఎండీ కె.విజయానంద్ తెలిపారు.ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అనిల్ చంద్ర వునేఠా, సీఎం ప్రత్యేక కార్యదర్శి సతీశ్ చంద్ర, సీఎం ముఖ్య కార్యదర్శి జి.సాయిప్రసాద్, ఇంధన శాఖ మంత్రి కళావెంకట్రావు , ఇంధన శాఖ, ఐఐ, సీఆర్డీఏ ముఖ్య కార్యదర్శి అజయ్ జైన్ ఏపీ ట్రాన్స్‌కో సీఎండీ కె.విజయానంద్ విద్యుత్ శాఖ సలహాదారు కె.రంగనాథం, ట్రాన్స్‌కో జేఎండీలు దినేశ్ పరుచూరి, ఉమాపతి, డిస్కంల సీఎండీలు ఎం.ఎం.నాయక్, హెచ్.వై.దొర, నెడ్‌క్యాప్ ఎండీ కమలాకరబాబు, ఏపీఎస్పీడీసీఎల్ ఎండీ ఆదిశేషు ఈ టెలికాన్ఫరెన్సులో పాల్గొన్నారు.

తెలుగు ప్రజలకు సీఎం సంక్రాంతి శుభాకాంక్షలు



అమరావతి, సూర్య బ్యూరో : ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తెలుగుప్రజలకు బోగి, మకర సంక్రాంతి శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగువాకిట వెలుగు ముగ్గులు వేసి మన సంస్క తిని ప్రపంచానికి చాటిచెప్పే సజనాత్మక వేడుక సంక్రాంతి పండుగని అన్నారు. ధనుర్మాసంలో చలి వాతావరణం, పల్లెల్లో ఆహ్లాదం వెల్లివిరుస్తుందన్నారు.

రంగురంగుల రంగవల్లులు, వైవిధ్యమైన ముగ్గులు, తెలుగింటి ఆడపడుచుల కళా సజనకు నిదర్శనమని ఆయన అన్నారు. పంట చేతికొచ్చిన సంతోషంతో జరుపుకునే పండుగే సంక్రాంతి అని చంద్రబాబు పేర్కొన్నారు.

రికార్డు స్థాయిలో టీడీపీ సభ్యత్వ నమోదు

విజయవాడ, సూర్య బ్యూరో : టీడీపీ సభ్యత్వ నమోదు తెలుగు రాష్ట్రాల్లో రికార్డులు తిరగరాస్తోంది. ఏపీలో 2018-20కి గాను సభ్యత్వం 65.29లక్షలు దాటింది. మంత్రి నారా లోకేష్ కార్యకర్తల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో కార్యకర్తలకు ఇప్పటిదాకా రూ.14 కోట్లకు పైగా సాయం చేశారు. ప్రమాదాల్లో చనిపోయిన 3,031 మందికి రూ.60.62 కోట్ల సాయం అందించారు. ప్రమాదాల్లో గాయపడిన 89 మంది కార్యకర్తలకు రూ.52.80 లక్షలు, 815మంది విద్యార్థులకు రూ.2.28 కోట్లకు పైగా సాయం చేశారు. 365మంది నూతన జంటలకు పట్టు వస్త్రాలు, కానుకలు అందజేశారు.

మేనిఫెస్టోలో ఇచ్చిన ఏ హామీని సీఎం నెరవేర్చలేదు : కన్నా



న్యూఢిల్లీ, సూర్య ప్రతినిధి : నరేంద్రమోదీ పరిపాలన సువర్ణ అక్షరాలతో దేశ చర్త్రిలో నిలిచిపోతుందని ఏపీ బీజేపీ అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కేంద్రం ఇచ్చిన నిధులను దోచుకొని చంద్రబాబు, లోకేష్ దాచుకున్నారని విమర్శించారు. ఏపీలో ఓటు అడిగే హక్కు ఒక్క బీజేపీకే ఉందన్నారు. జగన్‌పై కోడికత్తి దాడి కేసులో ప్రమేయం ఉంది కాబట్టే చంద్రబాబుకు భయం పట్టుకుందని అన్నారు. మేనిఫెస్టోలో ఇచ్చిన ఏ హామీని చంద్రబాబు నెరవేర్చలేదని, ప్రధానిగా మోదీ ఉంటేనే దేశ భద్రత పటిష్ఠంగా ఉంటుందని కన్నా అభిప్రాయం వ్యక్తం చేశారు.

ఏప్రిల్ 20 నుంచి ఎంసెట్



అమరావతి, సూర్య బ్యూరో : ఏపీ ఎంసెట్ ఏప్రిల్ 20 నుంచి 24 వరకూ జరగనుంది. ఇంజనీరింగ్ విభాగం పరీక్షలు 20 నుంచి 22 వరకూ, అగ్రికల్చర్ విభాగం పరీక్ష 24న నిర్వహిస్తారు. రెండు సెషన్లలో ఎంసెట్ జరుగుతుంది. ఆయా తేదీల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకూ, మధ్యాహ్నం 2:30 నుంచి 5:30 వరకూ ఈ పరీక్షలు జరుగుతాయి. ఎంసెట్‌తో సహా 7 ఉమ్మడి ప్రవేశ పరీక్షల (సెట్స్) షెడ్యూల్‌ను రాష్ట్ర మానవ వనరుల అభివ ద్ధిశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు విజయవాడలో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొ.ఎస్.విజయరాజు, వైస్ చైర్మన్లు పి.నరసింహారావు, కోటేశ్వరరావు, సెక్రటరీ ఎస్.వరదరాజన్, రాజ్యసభ సభ్యులు సి.ఎం.రమేశ్, ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులునాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి గంటా మీడియాతో మాట్లాడుతూ ఉమ్మడి ప్రవేశ పరీక్షలన్నీ ఆన్‌లైన్‌లోనే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రవేశ పరీక్షల నిర్వహణ, ఫలితాలు వెల్లడించే తేదీలపై ప్రభుత్వం పక్కా షెడ్యూల్ రూపొందించడంతో మన విద్యార్థులు పొరుగు రాష్ట్రాలకు వలస వెళ్లడం తగ్గిందని గంటా చెప్పారు.

ఫిబ్రవరి 15 నాటికి వీసీ పోస్టుల భర్తీ...


రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న వైస్‌చాన్సెలర్ల పోస్టులన్నింటినీ ఫిబ్రవరి 15లోగా భర్తీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి గంటా

ఫిబ్రవరి 15 నాటికి వీసీ పోస్టుల భర్తీ

శ్రీనివాసరావు తెలిపారు. ఆయా వర్సిటీలకు సంబంధించి సెర్చ్ కమిటీల సమావేశాలు జరుగుతున్నాయని చెప్పారు. విశ్వవిద్యాలయాల్లోని ఫ్యాకల్టీ నియామకాలపైనా కసరత్తు జరుగుతోందన్నారు. ప్రస్తుతం రెగ్యులర్ వీసీలు ఉన్న ఆరు విశ్వవిద్యాలయాల్లో ఇంటర్వ్యూల నిర్వహణకు వీలుగా షెడ్యూల్ సిద్ధమైందని చెప్పారు. అయితే ఫ్యాకల్టీ రిక్రూట్‌మెంట్‌కు ముందుగా కాంట్రాక్టు అధ్యాపకుల అంశాన్ని కూడా పరిష్కరించాల్సి ఉందన్నారు. ఇప్పటికే మంత్రుల కమిటీ సమావేశమై ఓ నిర్ణయానికి వచ్చిందని, ఈ నెల 21న జరిగే కేబినెట్‌లో చర్చించిన అనంతరం ఉత్తర్వులు వస్తాయన్నారు.

అప్పటి వరకు వర్సిటీల్లో ఇంటర్వ్యూలు నిర్వహించరాదని ఆయన రాష్ట్ర ఉన్నత విద్యా మండలికి సూచించారు.

సబ్‌కలెక్టర్ తీరుపై సీఎంకు ఎమ్మెల్యే ఫిర్యాదు




విజయవాడ, సూర్య బ్యూరో : ముఖ్యమంత్రి చంద్రబాబును పెనమలూరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్ కలిశారు. రైతు పొలంలో పొక్లయిన్‌ను సీజ్ చేసి జరిమానా విధించిన సబ్‌కలెక్టర్ తీరుపై ఎమ్మెల్యే బోడె ప్రసాద్ ఫిర్యాదు చేశారు. రైతులకు అండగా నిలబడటం తాను చేసిన తప్పా? అని ప్రశ్నించారు. పరిహారం చెల్లిస్తామని చెప్పినా సబ్ కలెక్టర్ ఉపేక్షించలేదని, 50 మంది పోలీసులతో వచ్చి తన ఆఫీసులో సోదాలు చేశారని అన్నారు. వణుకూరులో పంట కాలువ తవ్వకం దగ్గర వివాదం చోటుచేసుకుంది. ప్రభుత్వానికి చెందిన గట్టు తవ్వారని ప్రొక్లెయినర్‌ను సబ్‌కలెక్టర్ సీజ్ చేశారు. పంట కాలువ తవ్వుతుంటే పొక్లెనర్‌ను సీజ్ చేయడంపై రైతుల ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల ఆందోళనతో ఎమ్మెల్యే బోడే ప్రసాద్ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. వివాదం లేకుండా పొక్లెనర్‌ను బోడే ప్రసాద్ పంపించి వేశారు. ఎమ్మెల్యే చర్యపై సబ్ కలెక్టర్ మీషా సింగ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులతో పోరంకిలోని బోడే ప్రసాద్ ఆఫీస్‌కు సబ్‌కలెక్టర్ వెళ్లడంతో ఉద్రిక్తత చోటుచేసుకుంది. వివాదం తారా స్థాయికి చేరడంతో ఉన్నతాధికారుల జోక్యం చేసుకున్నారు.

రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు మంత్రులు దేవినేని ఉమా, కొల్లు రవీంద్ర



విజయవాడ, సూర్య బ్యూరో : భోగి భోగ భాగ్యాలను, సంక్రాంతి సుఖ సంతోషాలను, కనుమ కమ్మని అనుభూతుల్ని తెలుగు ప్రజలకు మనస్ఫూర్తిగా అందించాలని, జలవనరులశాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, క్రీడలు, యవజన సర్వీసుల శాఖల మంత్రి కొల్లు రవీంద్రలు రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆదివారం తమ కార్యాలయం నుండి విడుదల చేసిన ఒక ప్రకటనలో సంక్రాంతి సందర్భంగా తెలుగు ప్రజలకు మంత్రులు శుభాకాంక్షలు తెలియజేస్తూ అచ్చమైన తెలుగింటి పండుగైన సంక్రాంతిని బంధువులు, కుటుంబాల సమేతంగా పల్లెటూర్లలో చేసుకుని పల్లెల అందాలను ఆస్వాదించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ఉన్న తెలుగు వారు సంక్రాంతి పర్వదినాన్ని సుఖ సంతోషాలతో ఆనందంగా జరువుకోవాలని, దేశ, విదేశాలలో ఉన్న తెలుగువారందికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు మంత్రులు ఆ ప్రకటనలో తెలియజేశారు.

సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన మంత్రులు, ఎంపి



(మేజర్ న్యూస్ శ్రీకాకుళం) జిల్లా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలను రాష్ట్ర మత్రులు కింజరావు అచ్చెన్నాయుడు, కిమిడి కళావెంకట రావు, పార్లమెంటు సభ్యులు కింజరావు రామ్మోహన్ నాయుడు ఆది వారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు సుఖ సంతోషాలతో ఆనందంగా సంక్రాంతి పర్వదినాన్ని జరువుకోవాలని మంత్రి అచ్చెన్నాయుడు, పార్లమెంటు సభ్యులు రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. సంక్రాంతి కానుకగా సామాజిక భద్రత పించన్లను వెయ్యి నుండి రెండు వేల రూపాయలకు ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు హెచ్చింపు చేసారన్నారు.

ఆదరణ పథకం క్రింద కులవ త్తులు చేసుకునే అర్హమైన ప్రతి ఒక్కరికి పరికరాలను, అవసరం మేరకు నగదును అందించారని చెప్పారు. పేద కుటుంబం సైతం సంక్రాంతి పండగను ఆనందంగా జరువుకొనుటకు సంక్రాంతి కానుక కిట్లను అందించడం జరిగిందని ఆయన పేర్కొంటూ సంక్రాంతి ప్రతి ఇంటా ఆనందపరవశం కావాలని ఆకాంక్షించారు. ఇంధన శాఖ మంత్రి కిమిడి కళా వెంకట రావు మాట్లాడుతూ సంక్రాంతి పండగ సాంప్రదాయాలకు, సంస్క తికి ప్రతీక అన్నారు. సంక్రాంతి పండగ ప్రతి కుటుంబానికి ఆనందమయం కావాలని ఆకాంక్షించారు. అందరు కుటుంబ సభ్యులు ఒక చోటికి చేరుకుని హాయిగా గడిపే ఈ సంక్రాంతి పండగ అన్ని కుటుంబాలను శోభాయమానం చేయాలని ఆకాంక్షించారు.

నాలుగు జిల్లాల్లో 38.83 శాతం ఓటర్లు




విజయవాడ, సూర్య బ్యూరో : ఆంధ్రప్రదేశ్‌లో అత్యధిక ఓటర్లు కలిగిన జిల్లాల జాబితాలో తూర్పుగోదావరి జిల్లా అగ్రస్థానంలో ఉంది. ఆ తర్వాత వరుసగా గుంటూరు, కష్ణా, విశాఖపట్నం ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఓటర్లలో 38.83 శాతం మంది ఈ నాలుగు జిల్లాల్లోనే ఉన్నారు. ఇటీవల ప్రత్యేక సమగ్ర సవరణ-2019 (స్పెషల్ సమ్మరీ రివిజన్)ను చేపట్టిన ఎన్నికల సంఘం విడుదల చేసిన తుదిజాబితాలో రాష్ట్రంలో మొత్తం 3,69,33,091 మంది ఓటర్లు ఉన్నారని వెల్లడించిన విషయం విదితమే. అందులో 1,83,24,588 మంది (50.39శాతం) వురుషులు ఉండగా, 1,86,04,742 మంది

యువతుల కన్నా యువకుల ఓట్లే అధికం

(49.61శాతం) మహిళలు ఉన్నారు. అతి తక్కువ ఓటర్లు కలిగిన జిల్లాల జాబితాలో అట్టడుగు నుంచి విజయనగరం, ఆ తర్వాత వరుసగా కడప, శ్రీకాకుళం జిల్లాలు ఉన్నాయి. ఈ మూడు జిల్లాల్లో 15.85 శాతం మంది ఉన్నారు. ఒక్క విజయనగరం మినహా మిగిలిన అన్ని జిల్లాల్లోనూ ఓటర్ల సంఖ్య 20లక్షలు దాటింది. వురుషుల కంటే మహిళా ఓటర్ల సంఖ్య 2,80,154 అధికంగా ఉంది. అనంతవురం, శ్రీకాకుళం జిల్లాలు మినహా మిగతా అన్ని జిల్లాల్లోనూ వురుష ఓటర్ల కంటే మహిళలే అధికంగా ఉన్నారు. తూర్పుగోదావరిలో అత్యధికంగా, విజయనగరంలో అతి తక్కువ సంఖ్యలో వారు ఉన్నారు. అత్యధికంగా కష్ణాజిల్లాలో 2,52,470 మంది ఓటర్లు పెరిగారు. ఆ తర్వాత వరుసగా ఉభయగోదావరి జిల్లాలు నిలిచాయి. అతి తక్కువ సంఖ్యలో పెరిగిన వాటిల్లో శ్రీకాకుళం, విజయనగరం ఉన్నాయి. మొత్తం ఓటర్లలో 1.46శాతం మంది 18-19 ఏళ్ల వయోవర్గానికి చెందిన వారే ఉన్నారు. మొత్తం 5,39,804 మంది తొలిసారి ఓటు హక్కు పొందిన వారే. యువతుల కంటే 82,434మంది యువకులు ఎక్కువగా ఉన్నారు. ప్రవాస ఓటర్ల సంఖ్య భారీగా పెరిగింది. గతంలో ప్రవాస ఓట్లు 15 మ్రాతమే ఉండగా, తుది జాబితాలో అవి 2,520లకు పెరిగాయి. థర్డ్ జెండర్స్ ఓటర్లు 3,716 మంది ఉన్నారు. కర్నూలు జిల్లాలో వీరి సంఖ్య అత్యధికంగా ఉంది.

ముగిసిన పుస్తక ప్రదర్శన



విజయవాడ,సూర్య బ్యూరో : వుస్తక ప్రదర్శన ఆది వారంతో ముగియ నుంది. ఈ ప్రదర్శనను 13వ తేదీ వరకు పొడి గించినప్పటికీ సుదూర ప్రాంతాల నుంచి పబ్లిషర్లు, విక్రయదారులు దుకాణాలను సర్దేశారు. ఇప్పటికే చాలా స్టాల్స్ ఖాళీ అవుతున్నాయి. శనివారం నుంచి విద్యాసంస్థలకు సెలవులు కావడంతో విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో ప్రదర్శనకు వచ్చారు. ఆదివారం వుస్తకప్రియుల రద్దీ ఎక్కువగా ఉండే అవకాశాలు ఉన్నాయి. వాస్తవానికి వుస్తక ప్రదర్శన పూర్తయ్యే నాటికి సుమారుగా లక్షమంది సందర్శకులు వస్తారని విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ ప్రతినిధులు భావించారు. ఈసారి మ్రాతం ఆదివారం రోజే సందర్శకుల రద్దీ కనిపించింది. రెండు, మూడేళ్లతో పోల్చి చూస్తే ఈ ఏడాది సందర్శకుల సంఖ్య తగ్గిందని పలువురు చెబుతున్నారు. అదే సమయంలో ఈ ఏడాది స్టాల్స్ ఏర్పాటు బాగుందని అభిప్రాయపడుతున్నారు.


శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో విశేష పూజలు

చీమకుర్తి, మేజర్‌న్యూస్ ః కాందూరి అగ్రహారం శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ధనుర్మాసం, శ్రీ గోదాదేవి తిరుప్పావై వ్రత దీక్ష మహోత్సవం సందర్భంగా స్వామి వారి తిరుమంజన సేవ, ప్రత్యేక వూల అలంకరణ వేడుకలలో రాష్ట్ర పర్యావరణ, అటవీ మరియు శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి శిద్దా రాఘవరావు శిద్దా పద్మావతి దంపతులు, వారి తనయులు శిద్దా సుధీర్ కుమార్ పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో శిద్దా పాండురంగారావు, శ్రీమతి సుధవళి దంపతులు, శిద్దా వెంకట బాలాజీ దంపతులు, శిద్దా వెంకట సురేష్ దంపతులు, శిద్దా ప్రసాద్ గారు, శిద్దా హనుమంతరావు, శిద్దా వెంకటేశ్వర్లు, శిద్దా అంజనేయప్రసాద్, శిద్దా శ్రీనివాసరావు, శిద్దా సాయిబాబు, శిద్దా సుధాకర్, శిద్దా పెదబాబు, వరప్రసాద్, వెంకటేశ్వర ప్రసాద్, చలువాది బదరి నారాయణ, నూనె సుబ్రహ్మణ్యం, చీమకుర్తి కోటిలింగం పాల్గొన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీమాన్ శ్రీనివాస రాజగోపాల చార్యులు మంత్రి శిద్దా రాఘవరావు దంపతులకు, శిద్దా సుధీర్ కుమార్‌కి స్వామి వారి శేష వస్త్రం అందచేసి తీర్థప్రసాదాలు, ఆశీర్వచనాలు అందచేసారు. ఆలయ అర్చకులు టి.వి. ఆర్.ఆర్. ఆచార్యులు, రామానుజ చార్యులు,శేషా చార్యులు తిరుమంజన సేవకు సహకరించారు.

తిరుమంజన సేవలో మంత్రి శిద్ధా రాఘవరావు దంపతులు, కుటుంబ సభ్యులు




జగన్‌పై దాడి కేసు నిందితుడు హైదరాబాద్‌కు తరలింపు



విశాఖపట్నం, సూర్య ప్రతినిధి : ప్రతిపక్ష నేత జగన్‌పై దాడి కేసు నిందితుడు శ్రీనివాసరావును ఎన్ఐఏ అధికారులు విశాఖ నుంచి హైదరాబాద్‌కు తరలించారు. శనివారం అర్ధరాత్రి విజయవాడ జైలు నుంచి విశాఖకు తీసుకువచ్చిన ఎన్ఐఏ అధికారులు ఉదయం అతడిని ప్రశ్నించారు. న్యాయవాది సలీమ్ సమక్షంలో శ్రీనివాసరావును ఎన్ఐఏ అధికారులు విచారించారు. 3 గంటలపాటు ఎన్ఐఏ విచారించినట్లు సమాచారం. అయితే నిందితుడిని హైదరాబాద్‌కు తరలిస్తున్నామని సలీమ్‌కు ఎన్ఐఏ అధికారులు తెలిపారు. ఈ తర్వాత అతడిని విమానంలో హైదరాబాద్‌కు తరలించారు. అయితే శ్రీనివాసరావును హైదరాబాద్‌లోనే ప్రశ్నిస్తారా? లేక ఢిల్లీ, ముంబాయి, కోల్‌కతాలో విచారిస్తారా అనేది ఎన్ఐఏ గోప్యంగా ఉంచింది.

సీఎంకు భయం మొదలైంది : బీజేపీ ఎంపీ జీవీఎల్



న్యూఢిల్లీ, సూర్య ప్రతినిధి : ఎన్ఐఏ విచారణ అనగానే సీఎం చంద్రబాబు వెన్నులో వణుకు మొదలైందని బీజేపీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు ఎద్దేవాచేశారు. దేశంలో ఎక్కడైనా విచారణ చేపట్టే అధికారం ఎన్ఐఏకు ఉందని గుర్తు చేశారు. టీడీపీ ఎమ్మెల్యేలపై దాడి విషయంలో ఎన్ఐఏ విచారణను స్వాగతించి, జగన్ మీద దాడిపై ఎన్ఐఏ విచారణకు చంద్రబాబు ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నించారు. చంద్రబాబులో అసహనం పెరిగిపోయిందని, అధికారం పోతుందనే ఆందోళనలో చంద్రబాబు ఉన్నారని తెలిపారు. చంద్రబాబు రాజకీయాల్లో స్వయం కషితో ఎదగలేదని, కాంగ్రెస్‌తో కలవడంతోనే టీడీపీ పతనం మొదలైందని జీవీఎల్ నరసింహారావు వ్యాఖ్యానించారు.

అంతర్ జిల్లాల శాశ్వత బదలీలు

విజయవాడ, సూర్య బ్యూరో : ఆర్టీసీ కార్మిక సంఘాల వినతులు, అధికారులతో సమీక్ష తర్వాత ఎండీ సురేంద్రబాబు శాశ్వత ప్రాతిపదికన కోరుకున్న జిల్లాకు కార్మికులను బదిలీ చేసేందుకు సమ్మతించారు. ఈ మేరకు శనివారం ఒక సర్క్యులర్ జారీ చేశారు. రాష్ట్రంలోని 12 రీజియన్లలో పనిచేస్తున్న డ్రైవర్లు, కండక్టర్లు, శ్రామిక్‌లు శాశ్వతంగా ఏదైనా జిల్లాకు వెళ్లాలనుకుంటే ఈ నెల 31లోవు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. యాజమాన్యం నిర్ణయంపై కార్మిక సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. కాగా, వేతన సవరణ విషయంలో ఈ నెల 18న ఫలితం రాకుంటే తక్షణమే సమ్మెకు వెళ్లేలా కార్మికుల్ని సిద్ధం చేస్తున్నట్లు గుర్తింపు సంఘం ఈయూ తెలిపింది.



మనిషిలోని చెడు వీడమనే భోగి మంటలు



ఉత్తరాయణం రాబోతున్న రోజున గాలి వేగం ఎంతతో ఉందో, గాలి ఏ దిశగా వీస్తోందో, దానిలో తేమ ఎంత శాతముందో, దాన్ని బట్టి రాబోయే కాలంలో పంట దిగుబడిక్కావలసిన వర్షపాతాన్ని లెక్కించగలరు రైతులు. ఆ కారణంగా వాళ్లకి రాబోయే పంట సమాచారాన్ని తెలుసుకోగలిగామనే ఆనందానుభవం భోగి. భోగము అంటే పండుగ. అది కలిగినది భోగి అంటే పాము. ఆ కుండలిని శరీరానికి ఉత్తరంగా ఉండే శిరస్సులోనికి ప్రయాణం చేస్తూ మెల్లమెల్లగా సహస్రారంలో ఉండే దైవాన్ని దర్శించి ఆనందానుభవాన్ని పొందడం భోగి. ఇది యథార్థం కాబట్టే కార్తీక త్రయోదశి, చతుర్దశి, అమావాస్యలు కలిసిన అవమ తిథినాడు కురుక్షేత్రయుద్ధంలో పాల్గొన్న భీష్ముడు... మార్గశీర్ష శుద్ధ దశమినాడు అంపశయ్యని చేరే ఆనందానుభవం లభించే భోగిని దాటి, అష్టమీ తిథి రోహిణీ నక్షత్రంలో కృష్ణునిలో లీనమయ్యాడు.



వ్యవసాయం జీవనం. కానీ నేడు ఆ జీవనం తక్కువే. శ్రమ జీవులు, వినోదాలు, అవసరాలు వ్యవసాయదారుని ఆశ్రయించుకుని అతని చుట్టూ తిరిగాయి. క్రమంగా స్థితిగతులు మారిపోయాయి. వ్యవసాయానికి నాగలి నుంచి కొడవలి దాకా ఎన్నో పనిముట్లు కావాలి. అందు కోసం వడ్రంగి, కమ్మరి ఉండి తీరాలి. పొలానికి ఇంటికి బానలు, బుంగలు, కడవలు, పిడతలు, చట్లు, మూకుళ్లు, ప్రమిదలు కావాలి. ఇవన్నీ కనిపించనంత దూరంగా జరిగిపోయాయి. కారణాలు ఏవైనా పల్లెలు మాత్రం ఛిద్రమయ్యాయి. ఊళ్ళకి కళ తప్పింది. అనేక జానపద కళారూపాలు, జానపద వాద్యా లు కనుమ రు గయ్యాయి. బతుకు తెరువు కోసం వెళ్ళిపోయాయి. మొత్తం మీద ఒక గొప్ప పనితనాన్ని, సంస్కృతిని కోల్పోయిన మాట అయితే వాస్తవం.

మన తెలుగు వారి పెద్ద పండుగ మొదటి రోజున వచ్చేది 'భోగి' పండుగ. మూడు రోజుల పాటు జరిగే పండుగలో మొదటి రోజు 'భోగి'. భోగి పండుగ అనే పదానికి 'తొలినాడు' అనే అర్థం ఉంది. అనగా పండుగ తొలినాడు అని అర్థం. భోగి రోజున ఇంటి ముందర మంట వేస్తే ఇంటిలో ఉండే దారిద్ర్య దేవతను తరిమి నట్లేనని హిందువుల విశ్వాసం. దక్షిణాయనంలో ప్రజలు తాము పడిన కష్టాలను, బాధలను అగ్ని దేవుడికి ఆహుతి చేస్తూ రాబోయే ఉత్తరాయణంలో సుఖసంతోషాలను ఇమ్మని కోరుతూ వేసే మంటలు భోగి మంటలు. భోగి రోజు సాయంత్రం పిల్లలకు పోసే భోగి పళ్ళు సాక్షాత్తు శ్రీమన్నారాయణుడి దివ్యమైన ఆశీస్సులు. ఈ పండుగ నాడు సంక్రాంతి సంబరమంతా పిల్లలదే. తెల్లవారు ఝామున భోగి మంట లు వేయటం, సాయంత్రం భోగి పండ్లు పోయించుకోవడంతో హుషారుగా ఉంటారు. 'భగ' అనే పదం నుంచి భోగి అన్నమాట పుట్టిందని చెబుతారు.

సమస్త జీవరాసులకు భోగం

భగ' అంటే 'మంటలు' లేదా 'వేడి'ని పుట్టించడం అని అర్థం. భోగం కలిగిం ది భోగి. భోగమంటే ఆనందాన్ని అనుభవించడమని అర్థం. భూమి తాను సంతృప్తిగా ధాన్యాన్ని ఇచ్చాననే ఆనందాన్ని అనుభవిస్తూ, వృషభం తన శ్రమకి ఫలితం లభిస్తుంది. ధాన్యం ఇబ్బడి ముబ్బడిగా గాదెలకు చేర్చగలిగాననే సంతోషంతో యజమాని గాదెలన్నీ నిండాయనే ఆనందాన్ని అనుభవిస్తూ, పిచ్చుకలు- కంకులనిండా ఉన్న ధాన్యాన్ని తినగలుగుత న్నామనే తృప్తితో... ఇలా పశు, పక్షి, మానవ జీవరాశులన్నీ భోగంతో గడు పుకునే పండుగ కాబట్టి భోగి. నిజమైన భోగం ఆనందానుభవం ఎప్పుడంటే ఆకాశ వర్షం భూమికి చేరి పంట చేతికొచ్చినప్పుడే. అందుకే ధరణి నుంచి పుట్టిన గోదాదేవికి ఆకాశ రాజపుత్రుడైన రంగ నాథునితో కల్యాణాన్ని చేస్తారు. పంచభూ తాల్లో మొదటిదైన పృథివి ఆ చివరిదైన ఆకాశంతో సమన్వ యపడి ఉంటే ఇంక పంచ భూతాత్మక ప్రపంచానికి తిరుగే ముంది? కాబట్టి భోగి. ఒక ఆంతర్యం.

భోగిస్నాన ఆరోగ్య రహస్యం

ప్రాతః కాలంలోనే తల్లులం దరూ తమ పిల్లల్ని నిద్రలేపి వాళ్ల మాడున నువ్వుల నూనె ని అద్దు తూ ఆశీర్వచ నాలని హృదయ పూర్వ కంగా చేసి, ఎక్కడా ఏ రక్త నాళం లోనూ రక్తప్రస రణ మందంగా ఉండకుండా ఉండేలా బలంగా శరీరాన్ని మర్దిం చి నలుగుపెట్టి, శిరోజాల్లో క్రిమికీట కాలు చేరకుండా ఉండేలా కుంకు డు రసంతో రుద్ది, అభ్యంగస్నానాన్ని చేయించి వాళ్లకి సుఖనిద్ర కలిగేలా చేస్తారు. స్వేద రంధ్రాలన్నీ తెరుచు కున్న కారణంగా శరీరానికి ఆనందానుభవం కల్గిస్తుం ది ఈ పర్వ దినం. అందుకే ఇది భోగి. ఆరోగ్యపరమైన ఆంత ర్యం ఇది.

ఖగోళాన్ని చూపే ముగ్గులు

ఏ విధమైన పరిశోధనా పరికరం లేకుండా ఖగోళంలో ఉన్న గ్రహగత ల్నీ వాటిద్వారా వ్యక్తులకి కలిగే మేలు- కీడులని తెలియజేయడం కోసం ఈ నేలని ఆకాశంగా చేస్తూ గ్రహాలు తిరిగే మార్గాలని ముగ్గుగీతలుగా చేస్తూ, ఈ తీరుగ్రహ పరివర్తన కారణంగా వర్షం ఎంత పడుతుంది? ఎంత దూరంలో పడుతుంది? ఆ స్థాయి వర్ష బలంతో ఏ పంట పండు తుంది? వ్యవసాయ దారులు నేలమీదే చూసి తెలుసుకుని ఆనందా నుభూతితో గడుపుకునేది భోగి.

భోగి మంటలు ఆరోగ్యాన్నిచ్చేవే

సాధారణంగా అందరు చెప్పేది... ఇది చలి కాలం కనుక వెచ్చ దనం కోసం మంటలు వేస్తారని. కానీ నిజానికి భోగి మంటలు వెచ్చ దనం కోసం మాత్రమే కాదు... ఆరోగ్యం కోసం కూడా. ధనుర్మాసం నేలంతా ఇంటి ముందు పెట్టిన గొబ్బెమ్మలను పిడకలుగా చేస్తారు. వాటినే ఈ భోగి మంటలలో వాడుతారు. దేశి ఆవు పేడ పిడకలని కాల్చడం వలన గాలి శుద్ధి అవుతుంది. సుక్ష్మక్రిములు నశిస్తాయి. ప్రాణవాయువు గాలిలోకి అధికంగా విడుదల అవుతుంది. దాని గాలి పీల్చడం ఆరోగ్యానికి మంచిది. చలికాలంలో అనేక వ్యాధులు వచ్చే అవకాశం ఎక్కువ. ముఖ్యంగా శ్వాసకు సంబంధించిన అనేక రోగాలు పట్టి పీడిస్తాయి. వాటికి ఔషధంగా ఇది పని చేస్తుంది. భోగి మంటలు పెద్దవిగా రావడానికి రవి, మామిడి, మేడి మొదలైన ఔషధ చెట్ల బెరళ్లు వేస్తారు. అవి కాలడానికి ఆవు నెయ్యని జోడిస్తారు. అగ్ని హోత్రంలో వేయబడిన ఆవు నెయ్యి నుంచి 1 టన్ను ప్రాణ వాయువు విడుదల అవుతుంది. ఈ ఔషధ మూలికలు ఆవు నెయ్యి, ఆవు పిడ కలని కలిపి కాల్చడం వలన విడుదలయ్యే గాలి అతి శక్తి వంతమైంది. మన శరీరంలోని 72వేల నాడులలోకి ప్రవేశించి శరీరాన్ని శుభ్ర పరుస్తుంది. ఒకరికి రోగం వస్తే దానికి తగిన ఔషధం ఇవ్వ వచ్చు. అదే అందరికి వస్తే అందరికి ఔషధం సమకూర్చడం దాదావు అసాధ్యం. అందులో కొందరు వైద్యం చేయించు కొలేని పేదలు ఉంటారు. ఇదంతా ఆలోచించిన మన పెద్దలు భోగి మంటల్లో పాల్గొనే సంప్రదాయాన్ని తెచ్చారు. దాని నుంచి వచ్చే గాలి అందరికి ఆరోగ్యాన్ని ఇస్తుంది. కులాలకు అతీతంగా అందరు ఒక చోట చేరడం ప్రజల మధ్య అంత రాలను తగించి, ఐక్యమత్యాని పెంచుతుంది. అగ్నిదేవుడికి ఆరాధనా, మరో రకంగా గాలిని శుద్ధి చేస్తూ వాయుదేవునికి ఇచ్చే గౌరవం.



కలుషితం చేస్తున్న సృజనాత్మకత

కానీ సృజనాత్మకత పేరుతో రబ్బరు టైర్లను కాలుష్యాన్ని చేస్తూ మన ఆరోగ్యాన్ని పాడుచేసుకుం టున్నాం. పర్యావరణాన్ని నాశనం చేస్తుకొత్త రోగాలను కొని తెచ్చుకుంటున్నాం. ఇక భోగి మంటల్లో పనికిరాని వస్తువులను కాల్చండి అంటే రట్లో ఉండే ప్లాస్టిక్ కవర్లు, వైర్లు లాంటివి కావు. ఇలాంటి భోగిమంటల వల్ల వెచ్చదనం మాటేమోగానీ, ఊపిరితిత్తులు పాడవడం ఖాయమంటున్నారు. పైగా రబ్బర్, ప్లాస్టిక్, పెట్రోల్, కిరసనాయిల్ వంటి పదార్థాల నుంచి వెలువడే పొగతో అటు పర్యావరణమూ కలుషితం కావడం ఖాయం.మన పూర్వీకులలాగా పిడకలు, చెట్టు బెరడులు, ఆవునెయ్యి ఉపయోగించి భోగిమంటలు వేయలేకపోవచ్చు. కనీసం తాటి ఆకులు, పాత కలప, ఎండిన కొమ్మలు వంటి సహజమైన పదార్థాలతోనన్నా భోగిమంటలు వేసుకోమన్నది పెద్దల మాట. అలా నలుగురికీ వెచ్చదనాన్ని, ఆరోగ్యాన్నీ అందించే భోగిమంటలు వేసుకోవాలా! లేకపోతే నాలుగుకాలాల పాటు చేటు చేసే మంటలు వేసి సంప్రదాయాన్ని 'మంట' కలపాలా అన్నది మనమే నిర్ణయించుకోవాలి.

భోగిమంటలో వేసే వారు. అదొక ఉద్యమంలా ఉత్సవంలా నడిచేది. ఇప్పుడు గ్రామా లకు వెళితే వెతికి చూసి నా శ్రమించే పశువులు కనిపిం చవు. అక్కడక్కడ మాత్రం పాలిచ్చే పశువులు కనిపి స్తాయి. ఒక ట్రాక్టర్ వంద ఎడ్లు చేసే పని చేస్తుంది. డీజిల్ తప్ప వేరే పోషణ భారం ఉండదు. రైతుకి ఇప్పుడు పూర్వం లాగా ఎడ్లకి, దున్నలకి కృతజ్ఞ తలు చెప్పే పనిలేదు. కనుమపండుగకి ఇప్పుడు అర్థమే లేదు. మనకి సెంటిమెంట్లమీద భయం ఎక్కు వ. అందుకని ఎక్క దున్నా పిల్లల తల మీద భోగిపళ్ళు పోసి ఊపిరి పీల్చుకుంటారు. బస్తీల్లో, నగరాల్లో బొమ్మల కొలు వులు స్టేటస్ సింబల్ అయ్యాయి. రేగి పండ్లను బదరీఫలం అని కూడా పిలుస్తారు. శివుణ్ని ప్రస న్నం చేసుకోవడానికి నరనారాయణులు బదరి కావనంలో



ఘోర తపస్సు చేశారట. ఆ సమయంలో దేవతలు వారి తలల మీద బదరీ ఫలాలని కురిపించారని చెబుతారు. ఆనాటి సంఘటనకు ప్రతీకగా పిల్లలను నారాయణుడిగా భావించి భోగిపండ్లను పోసే సంప్రదాయం వచ్చిందని ప్రతీతి. భోగి ముగిశాక సూర్యుడు దక్షిణాయణం నుంచి ఉత్తరాయణానికి మరలుతాడు. ఆ రోజే మకర రాశిలోకి అడుగుపెడతాడు. సంక్రాంతి సూర్యుడి పండుగ.. కాబట్టి సూర్యుణ్ని పోలిన గుండ్రని రూపం, ఎర్రటి రంగు కారణంగా దీనికి అర్కఫలం అనే పేరు వచ్చింది. సూర్యభగవానుడి ఆశీస్సులు పిల్లవాడికి లభించాలనే సూచనగా ఈ భోగిపండ్లను పోస్తారు. కౌమర్యంలోకి అడుగు పెట్టడానికి ముందే అంటే.. 12 ఏళ్లలోపు చిన్నారుల తలపై భోగి పండ్లను పోయవచ్చు.

భోగిమంటలు అంటే కేవలం చలిమంటలు కాదు. అగ్నిని ఆరాధించుకునే ఒక సందర్భం. కాబట్టి భోగిమంటలు వేసుకునేందుకు పెద్దలు కొన్ని సూచనలు అందిస్తుంటారు. హోమాన్ని ఎంత పవిత్రంగా రాజేస్తామో భోగిమంటను అంతే పవిత్రంగా రగిలించాలట, ఇక్కడ మనం చరిత్రకి సంబంధించిన ఒక విషయం గుర్తుకు తెచ్చుకోవాలి. నిజానికి భోగి మంటల్లో కాల్చాల్సింది పాత వస్తువులని కాదు... మనలోని పనికి రాని అలవాట్లు, చెడు లక్షణాలు. అప్పుడే మనకున్న పీడ పోయి మానసిక ఆరోగ్యం, విజయాలు వస్తాయి

– సత్యగోపాల్, హైదరాబాద్

భోగి పళ్లు

భోగి రోజున భోగి పళ్లు పేరుతో రేగి పళ్లను పిల్లల మీద పో స్తారు. రేగి చెట్టుకు బదరీ వృక్షం అనే సంస్కృత నామం. రేగి చెట్లు, రాగి పండ్లు శ్రీ మన్నారాయణ స్వామి ప్రతి రూపం. ఇది సూర్యునికి ప్రీతి పాత్రమైన ఫలం. సూర్యుని రూపం, రంగు, పేరు కలిగిన రేగుపళ్ళతో నాణ లను కలిపి పిల్లల తలపై పోస్తారు. వాటిని తలపై పోయడం వలన శ్రీ లక్ష్మి నారాయణుల అనుగ్రహం మన పిల్లలపై ఉంటుంది అని, పిల్లలకి ఉన్న దిష్టి తొలగిపోయి వారి ఎదుగుదలకు తోడ్పడుతుందని మన పెద్దల విశ్వాసం.మన బాహ్య నేత్రాలకి కనిపించని బ్రహ్మరంధ్రం మన తల పై భాగంలో ఉంటుంది. ఈ భోగి పండ్లను పోసి ఆ బ్రహ్మరంధ్రాన్ని ప్రేరేపితం చేస్తే, పిల్లలు జ్ఞానవంతులు అవుతారు. రేగు పండ్లు సూర్యకిరణాలలోని ప్రాణశక్తిని అధికంగా గ్రహించి, నిల్వ ఉంచుకుం టాయి కనుక వీటిని తల మీద పోయడంతో... వీటిలోని విద్యుచ్ఛక్తి, శరీరం పై, ఆరోగ్యం పై ప్రభావాన్ని చూపించి మంచి ఫలితాలు ఇస్తాయి. అందువల్లే పిల్లలకి భోగి పండ్లు పోసి అశ్వీరదిస్తారు. మన ప్రతి సంప్రదాయం వెనుక అనేక అర్థాలు, అంతర్ధాలు, రహస్యాలు ఉంటా యి. అవి తెలియకపోయినంత మాత్రం చేత ఆచార, సంప్రదాయాలను మూఢనమ్మకలు అనుకోవడం మూర్ఖత్వం. వాటి విలువలను తెలుసుకొని చేసుకుంటే అవి మనకి మార్గదర్శకులవుతాయి.



అహో పిండి వంటలు

అరిశెలు, బెల్లవులడ్లు, కొమ్ము మిఠాయి, చకినాలు, చక్కలు సంక్రాంతి పిండి వంటలు. నాలుగిళ్ళ వారు చేరి సమష్టిగా ఇవన్నీ చేసుకుని బానలకు ఎత్తేవారు. కొత్త అల్లుళ్లు రావడం వేడుక. పాత అల్లుళ్ళు రావడం వాడుక. ఊరు మీద ఊరు వచ్చి పడిన ట్టుండేది. ఇప్పుడు సొంత ఊళ్ళలో అంతో ఇంతో మమకారం ఉన్న వాళ్లు నగరాల నుంచి పండక్కి వెళుతున్నారు. అల నాటి భోగి మంటల్లో ఇప్పుడు కొత్తగా ఆచరిస్తున్న స్వచ్ఛ భారత్ పోలికలు కనిపిస్తాయి. చెత్తా చెదా రం తెచ్చి




రొమాన్స్‌లోనూ ముద్ర



యంగ్ హీరో నిఖిల్ సిద్దార్థ్, లావణ్య త్రిపాఠి జంటగా తెరకెక్కుతున్న యాక్షన్ ఎంటర్ టైనర్ ముద్ర. ఈ చిత్రాన్ని టిఎన్ సంతోష్ తెరకెక్కిస్తున్నారు. వాస్తవిక సంఘటనల ఆధారంగా జర్నలిజం నేపథ్యంలో తెరకెక్కుతున్న సినిమా ఇది. ముద్ర షూటింగ్ చివరి దశలో ఉంది. ఐదు రోజుల టాకీ.. ఓ పాట ఈ నెలలో పూర్తి చేయనున్నారు. డబ్బింగ్ వర్క్స్, పోస్ట్ ప్రొడక్షన్ పనులు ఒకేసారి పూర్తి చేస్తున్నారు చిత్రయూనిట్. అద్భుతమైన ఔట్ పుట్ ఇవ్వడానికి చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు దర్శక నిర్మాతలు. ఈ చిత్రంలో గ్రాఫిక్స్ వర్క్స్ కూడా ఉన్నాయి. దాంతో పాటు భారీ యాక్షన్ సీక్వెన్సులు ఉన్నాయి. అందుకే కాస్త సమయం ఎక్కువగా తీసుకుంటున్నారు యూనిట్. ఇందులో జర్నలిస్ట్ పాత్రలో నటిస్తున్నారు నిఖిల్. స్యామ్ సిఎస్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. వెన్నెల కిషోర్, నాగినీడు, ప్రగతి, సత్య, తరుణ్ అరోరా, రాజా రవీంద్ర ఈ చిత్రంలో సహాయ పాత్రల్లో నటిస్తున్నారు. ఔరా సినిమాస్ పివిటి, మూవీ డైనమిక్స్ ఎల్ఎల్పి బ్యానర్స్‌పై కావ్య వేణుగోపాల్, రాజు కుమార్ నిర్మిస్తున్నారు. బి మధు ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు!!

మహేష్‌బాబుతో మల్లీశ్వరి?





ఓవైపు వంశీ పైడిపల్లి దర్శకత్వంలో 'మహర్షి' సినిమా చేసుకుంటూనే, మరోవైపు సుకుమార్‌తో సినిమా చేసేందుకు సూపర్‌స్టార్ మహేశ్ బాబు సిద్ధమవుతున్న సంగతి తెలిసిందే. ఈ చిత్రం ప్రస్తుతం ముందస్తు నిర్మాణ పనులు జరువుకుంటోంది. ఈ చిత్రంలో కథానాయికగా బాలీవుడ్ భామ కత్రినాను తీసుకోవాలని దర్శక, నిర్మాలు భావిస్తున్నట్టు సమాచారం. గతంలో మల్లీశ్వరి, అల్లరి పిడుగు చిత్రాల ద్వారా కత్రినా టాలీవుడ్‌లో మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఇప్పటికే కత్రినాతో సుక్కు సంప్రదింవులు జరిపినట్టు సమాచారం. మరి ఆమె ఈ చిత్రానికి ఓకే చెప్పిందో లేదో తెలియాల్సి ఉంది!!

హిరానీపై మీటూ ఆరోపణలు



భారతీయ చలనచిత్రరంగంలో పెను ప్రకంపనలు పుట్టించిన మీటూ సద్దుమణిగిందని అందరూ ఊపిరి పీల్చుకుంటున్న తరుణంలో.. మళ్లీ తెర మీదకొచ్చింది. మున్నాభాయ్ సిరీస్, 3 ఇడియట్స్, పీకె, తాజాగా సంజు వంటి అత్యుత్తమ చిత్రాల దర్శకనిర్మాత రాజ్‌కుమార్ హిరానీ తనను లైంగికంగా వేధించాడంటూ ఓ మహిళ ఆరోపించింది. సంజు చిత్రానికి హిరానీ దగ్గర దర్శకత్వ శాఖలో పని చేస్తున్న తరుణంలో రాజ్‌కుమార్ తన అభీష్టానికి విరుద్ధంగా తనను లైంగికంగా లొంగదీసుకున్నాడని ఆరోపిస్తూ సదరు మహిళ రాజ్‌కుమార్ హిరానీ భాగస్వామి, ప్రముఖ దర్శకుడు విదు వినోద్‌చోప్రాకు మెయిల్ పంపించిందని తెలుస్తోంది. ఆమె వివరాలు వెల్లడి కావాల్సి ఉంది!!

ప్రేక్షకులు బ్రహ్మరథం పడుతున్నారు-విమర్శకులు బ్లాక్‌బస్టర్ అంటున్నారు

వెంకటేష్, వరుణ్‌తేజ్, తమన్నా, మెహరీన్ కౌర్ హీరో హీరోయిన్లుగా దిల్‌రాజు సమర్పణలో శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై అనిల్ రావిపూడి దర్శకత్వంలో శిరీష్, లక్ష్మణ్ నిర్మాతలుగా రూపొందిన చిత్రం 'ఎఫ్2- ఫన్ అండ్ ఫ్రస్టేషన్'. జనవరి 12న సినిమా విడుదలై విజయ దుందుభి మ్రోగిస్తోంది. ఈ సందర్భంగా దర్శకుడు అనీల్ రావిపూడి మీడియాతో ముచ్చటించారు.

ఆ ఆసనం అలా పుట్టింది

సాధారణంగా మనం రకరకాల ఆసనాలు వేస్తుంటాం. అలాంటిది మనలో ఉన్న ఒత్తిడిని దూరం చేసుకోవడానికి ఒక ఆసనం ఉంటే ఎలా ఉంటుంది. అనే ఆలోచన నుండి ఈ వెంకీ ఆసనం పుట్టుకొచ్చింది. అలాగే వెంకటేష్‌గారికి ఓ మేనరిజమ్ పెట్టి దాన్ని కథకు లింక్ చేస్తే బావుంటుందనిపించి ఈ వెంకీ ఆసనం డిజైన్ చేశాను. ఆడియెన్స్ దాన్ని బాగా ఓన్ చేసుకున్నారు.
వారి స్థాయికి ఇంకా చేరుకోలేదు.

ఆ ముగ్గురి స్టైల్స్ మిక్సీలో వేసి

సంక్రాంతి విన్నర్ అంటే పక్క సినిమాలతో పోటీ అనే భావన వచ్చేస్తుంది. అయితే నాకొక ఆలోచన ఉండేది. ఈవీవీగారి సినిమాలు, కృష్ణారెడ్డిగారి సినిమాలు జంధ్యాలగారి సినిమాలను చూస్తే అన్ని వర్గాల ప్రేక్షకులు నవ్వుతూనే ఉండేవారు. వారి సినిమాలను బాగా చూసేవాడిని. అలా పూర్తిస్థాయి సినిమాను తీయాలనే కోరిక ఉండేది. అది ఈ సినిమాతో తీరింది. అందరూ పగలబడి నవ్వుతున్నారు. సోషల్ మీడియాలో ఈవివిగారు, జంధ్యాలగారితో పోలుస్తూ కొందరు కామెంట్స్ కూడా చేశారు. వారి స్థాయికి నేను ఇంకా చేరుకోలేదు. అయితే ఎక్కడో ఒకచోట వాళ్ల ప్రభావం నాపై ఉంటుందనే మాట మాత్రం వాస్తవం. ఎందుకంటే వాళ్ల సినిమాలను నేను అలా చూసేవాడిని. వారి స్టయిల్‌ను నా స్టయిల్‌కు తగ్గట్టు మార్చుకుని సినిమాలు చేస్తున్నాను.

వరుణ్ కూడా విజృంభించాడు

వరుణ్ కూడా ఇప్పటి వరకు కామెడీ జోనర్‌లో సినిమా చేయలేదు. తను వెంకటేష్‌తో ఎలా చేస్తాడోనని కాస్త ఆలోచించాను. తెలంగాణ యాస మాట్లాడుతూ వరుణ్ యాదవ్ అనే కుర్రాడి పాత్రలో కామెడీ జోనర్‌లో తొలిసారి చాలా చక్కగా నటించాడు. వెంకీగారితో కలిసి తను కూడా అద్భుతంగా నటించాడు.

నో ఫైట్స్ ఓన్లీ కామెడీ

పటాస్ నుండి రాజాది గ్రేట్' వరకు కమర్షియల్ సినిమాలు చేశాను. అయితే రాజాది గ్రేట్ సినిమా చేసేటప్పుడు అసలు ఫైట్ లేకుండా ఓ కమర్షియల్ సినిమా చేద్దాం అనే ఆలోచన వచ్చింది. దానికి ఎలాంటి బేస్ తీసుకుందాం... అని ఆలోచన చేశాను. పెళ్ళాం చెబితే వినాలి, క్షేమంగా వెళ్ళి లాభంగా రండి జోనర్‌లో ఈ మధ్య సినిమాలు రాలేదనిపించి ఈ కథను రాసుకున్నాను. సాధారణంగా ఓ సినిమాను పూర్తి చేయడానికి ఏడాది సమయం పడుతుంది. కాబట్టి నా టీం సాయి, ప్రవీణ్, నారాయణలతో కథపై నాలుగైదు నెలలు వర్క్ చేశాం.



సెకండ్ హ్యాట్రిక్‌కి శ్రీకారం చుట్టిన అనిల్ రావిపూడి

వాళ్లిద్దరూ ఓకే చెప్పేశారు

- హిందీలో గోల్‌మాల్ , హౌస్‌ఫుల్ సినిమాల సిరీస్ ఉంది. మన తెలుగులో ఇలాంటి జోనర్‌లో సినిమాలు చేయాలని ఉంది. కచ్చితంగా ఎఫ్ 2కు సీక్వెల్‌గా ఎఫ్ 3 చేస్తాను.
వెంకటేష్ గారికి, వరుణ్‌కి చెప్పేశాను. వాళ్లు ఎప్పుడైనా రెడీ అన్నారు.

చర్చలు జరుగుతున్నాయి

వెంకటేష్‌గారికి ఓ లైన్ చెప్పాను. ఆయనకు బాగా నచ్చింది. కథా చర్చలు జరుగుతున్నాయి. అది ఎప్పుడు ఓకే అవుతుందో ఇప్పుడే చెప్పలేను.

దటీజ్ వెంకీ సార్

వెంకటేష్‌గారు కథను బాగా నమ్మారు. డబ్బింగ్ చెప్పేటప్పుడు సినిమా అంతా చూసి బయటకు వచ్చి 'అదేంటమ్మా అలా చేయించేశావ్' డబ్బింగ్ ఎంత ఎనర్జీతో చెప్పాలో తెలుసా? రేపు వచ్చి డబ్బింగ్ చెబుతాను' అని వెళ్లిపోయారు. చాలా కేర్ తీసుకుని డబ్బింగ్ చెప్పారు.

ఆ పాత్రకి స్ఫూర్తి ఆవిడే

సూర్యకాంతంగారి నటనలో, డైలాగ్ చెప్పడంలో ఓ స్టయిల్ ఉంటుంది. ఆమె డైలాగ్‌ను చాలా అందంగా విరుస్తారు. అలాంటి క్యారెక్టర్ మోడ్రన్‌గా ఉంటే ఎలా ఉంటుందో అని ఆలోచించి ప్రగతి క్యారెక్టర్‌ను పెట్టాం. మా అమ్మమ్మ, నాయనమ్మలు ఉండేవారు. ఏ ఫంక్షన్‌కి వచ్చినా మంచంపై కూర్చుని అది ఇది అంటూ అందరినీ కామెంట్ చేస్తుండేవారు. ఆ క్యారెక్టర్స్ నాకు బాగా రిజిష్టర్ అయ్యాయి. అందువల్ల అలాంటి క్యారెక్టర్స్‌ను అన్నపూర్ణమ్మ, వై.విజయలుగా సినిమాలో చూపెట్టాం.

పండగను ఫుల్లుగా ఎంజాయ్ చేసి

ఇంకా ఏమీ అనుకోలేదు. పండుగకు ఊరెళ్లి ఎంజాయ్ చేసి మూడు వారాలు రిలాక్స్ అయ్యి ఏ జోనర్‌లో చేయాలనేది ఆలోచించుకుని చేస్తాను. బాలకృష్ణగారికి కూడా ఓ ఐడియా చెప్పాను. ఈసారి ఫుల్ లెంగ్త్ కామెడీ చేయను. అయితే నా సినిమాల్లో ఫన్ లేయర్ లేకుండా ఉండదు!!

సీక్వెల్ సన్నాహాల్లో సడక్



1991లో మహేష్‌భట్ దర్శకత్వంలో సంజయ్‌దత్-పూజాభట్ జంటగా రూపొందిన సడక్ ఎంత పెద్ద విజయం సాధించిందో తెలిసిందే. 28 ఏళ్ల తర్వాత ఈ చిత్రానికి సీక్వెల్ తీసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. మహేష్‌భట్ మరో తనయ ఆలియా భట్ (పూజా భట్ సవతి సోదరి)-ఆదిత్యరాయ్ కపూర్ జంటగా నటించే ఈ చిత్రంలో సంజయ్‌దత్-పూజాభట్ కూడా ముఖ్యపాత్రలు పోషించనున్నారు. ఈ చిత్ర నిర్మాణంలోనే కాకుండా, రూపకల్పనలోనూ తన తండ్రితోపాటు పని చేయనున్నానని పూజాభట్ ప్రకటించింది. తన సోదరి ఆలియాభట్‌తో కలిసి పని చేయనుండడం తనకు సంతోషాన్నిస్తోందని కూడా పూజా ప్రకటించారు!!

ప్రభాస్‌లా ఉన్నావంటూ ప్రశంసించారు



-అదృశ్యం హీరో జాన్

వైష్ణవి ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై రవిప్రకాష్ కృష్ణంశెట్టి నిర్మించిన చిత్రం అదృశ్యం. హారర్, థ్రిల్లర్, కామెడి ప్రధానాంశముగా రూపొందిన ఈ చిత్రం సెన్సార్ పూర్తి చేసుకుని ఫిబ్రవరిలో విడుదలకు సిద్ధంగా ఉంది. ఈ చిత్ర ట్రైలర్‌ను హీరో జాన్ చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ సందర్భంగా జరిగిన పాత్రికేయుల సమావేశంలో మ్యూజిక్ డైరెక్టర్ ఆల్‌డ్రిన్, దర్శకుడు రవిప్రకాష్, హీరో జాన్ పాల్గొన్నారు.

హీరో జాన్ మాట్లాడుతూ... తెలుగులో ఇది నా మూడవ చిత్రం. అదే నువ్వు అదేనేను, బంటీ ద బ్యాడ్ బోయ్ తర్వాత నేను నటించే మూడవ చిత్రమిది. లెజండరీ డైరెక్టర్ కె. విశ్వనాథ్‌గారి చేతుల మీదుగా మా ఆడియోని రిలీజ్ చేశాము. ఆయన నన్ను చూసి ప్రభాస్‌లా ఉన్నావు అన్నారు. నాకు చాలా ఆనందంగా ఉంది. అంత పెద్ద డైరెక్టర్ నన్ను పొగడడం అంటే మాములు విషయం కాదు, అందరూ నన్ను తప్పకుండా ఆదరిస్తారని కోరుకుంటున్నాను అని అన్నారు!!

యువతిని చంపి, కుక్కను పాతిపెట్టి

- పోలీసులను తప్పుదోవ పట్టించిన తండ్రీ కొడుకులు
- 'దశ్యం' సినిమా స్ఫూర్తి
- ఇండోర్‌లో ఘటన
- కొడుకులతో కలసి యువతిని హత్య చేసిన బీజేపీ నేత
- రెండేళ్ల తరువాత నిజం వెలుగులోకి

ఇండోర్: ఏ భాషలో విడుదలైనా మంచి విజయాన్ని సాధించిన 'దృశ్యం' సినిమా కథ తెలుసుగా? ఆ సినిమా చూసి, ఓ హత్యకు ప్లాన్ చేసిన తండ్రీ కొడుకులు రెండు సంవత్సరాల పాటు నిజాన్ని దాచగలిగారు. చివరికి పోలీసుల విచారణలో నిజం వెలుగులోకి వచ్చింది. మధ్య ప్రదేశ్‌లో రెండు సంవత్సరాల క్రితం మాయమైన యువతి మిస్టరీ శనివారం సాయంత్రం వీడింది. మరిన్ని వివరాల్లోకి వెళితే, ఇండోర్‌కు చెందిన బీజేపీ మాజీ కౌన్సిలర్ జగదీశ్ కరోటియా (65) అదే ప్రాంతానికి చెందిన ట్వింకిల్ దాగ్రే (22) అనే మహిళ మధ్య వివాహేతర బంధం ఏర్పడింది. జగదీశ్‌కు ముగ్గురు కుమారులు అజయ్, విజయ్, వినయ్‌లకు ఈ విషయం తెలిసింది. తమ తండ్రితో విభేదించిన వీరు ట్వింకిల్‌తో గడిపితే సహించేది లేదని తేల్చి చెప్పారు. కుమారుల ఒత్తిడితో ట్వింకిల్‌ను హతమార్చేందుకు జగదీశ్ అంగీకరించి, ప్లాన్ చేశాడు. ఆపై 'దృశ్యం' సినిమా చూసిన వీరంతా అలాగే ప్లాన్ చేశారు. ట్వింకిల్‌ను హత్య చేసి, తగులబెట్టారు. ఆపై ఓ కుక్కను చంపి పూడ్చిపెట్టారు. కొంత కాలం తరువాత ఎవరినో హత్య చేసి, పూడ్చిపెట్టారన్న వదంతి లేవనెత్తారు. అప్పటికే ట్వింకిల్ అదృశ్యంపై ఫిర్యాదు అందుకున్న పోలీసులు డాగ్ స్క్వాడ్‌తో రాగా, పూడ్చిపెట్టిన ప్రాంతంలో కుక్క కళేబరం మాత్రమే వారికి కనిపించింది. ఇలా రెండు సంవత్సరాలు గడిచిపోయాయి. పోలీసులకు జగదీశ్‌తో ట్వింకిల్‌కు ఉన్న వివాహేతర బంధం గురించి తెలిసి ఆ దిశగా విచారించగా, వారిలో అనుమానాలు పెరిగాయి. జగదీశే హత్య చేసి ఉండవచ్చన్న వారి అనుమానం నిజమై మిస్టరీ వీడింది. ట్వింకిల్ బ్రేస్‌లెట్, ఇతర ఆభరణాలను రికవరీ చేశామని, నిందితులను అదుపులోకి తీసుకున్నామని పోలీసులు వెల్లడించారు.

అడవి మీద విరిసిన అక్షర పరిమళం

- నేడు మహాశ్వేతాదేవి జయంతి
- గిరి పుత్రుల హక్కులకోసం గళమెత్తిన ఉద్యమకారిణి
- కలమే ఆయుధంగా ఎన్నో రచనలు
- ఆదివాసుల జీవితాలపై సునిశిత అధ్యయనం

అణగారిన వర్గాల గుండె చప్పుడు, అడవి బిడ్డల హక్కుల కోసం గొంతెత్తిన సామాజిక ఉద్యమకారిణి మహాశ్వేతాదేవి జూలై 28.2016న కలకత్తాలో కన్ను మూశారు. ఆదివాసీ, అణగారిన ప్రజల కోసం ఆమె తన కలాన్ని ఆయుధంగా మలచుకుని వారి జీవితాలకు తన రచనలతో నిలువుటద్దం పట్టారు. 1926, జనవరి 14న బంగ్లాదేశ్ రాజధాని ఢాకాలో మధ్య తరగతి కుటుంబమైన మనీష్ ఘటక్, ధరిత్రీదేవిలకు మహాశ్వేతాదేవి జన్మించారు. విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ స్థాపించిన శాంతి నికేతన్‌లో చదివారు. మహాశ్వేతాదేవి కుటుంబమంతా సామాజిక, ఉద్యమ నేపథ్యం కలిగి ఉండటమే ఆమె సాహిత్య వారసత్వానికి కారణమయింది. మహాశ్వేతాదేవి తన రచనలతో కేంద్ర సాహిత్య అకాడమీ (1979), జ్ఞానపీఠ్ (1996), రామన్ మెగసెసె (1997), పద్మవిభూషణ్ (2006) అవార్డులు అందుకున్నారు.

దేశ విభజన తర్వాత మహాశ్వేతాదేవి కలకత్తాలో స్థిర పడ్డారు. కొన్నాళ్లు ఒక కళాశాలలో ఆంగ్ల అధ్యాపకురాలిగా పనిచేస్తున్న కాలంలో గ్రామీణ పరిస్థితుల గురించి పత్రికల్లో వ్యాసాలు రాసేవారు. అణగారిన ప్రజల హక్కుల కోసం గొంతెత్తడం అంటే ఆమె తన కథలు, నవలలను ముడిసరుకులుగా వాడుకున్నారు. పశ్చిమ బెంగాల్‌తో పాటు, బీహార్, ఒడిశాలలో మారు మూల ప్రాంతాలకు వెళ్లి ఆదివాసుల జీవితాలను అధ్యయనం చేశారు. గిరిజనుల కథాగానాలపై లోతైన పరిశోధన చేసిన మహాశ్వేతాదేవి ఆదివాసీల పక్షాన తొలి సారి అక్షర అభినేత్రి.

"అడవిని చూడండి. జలజల పారే సెలయేళ్లు-మెరిసే ఎండ, అడవిలో సంతోషంతో ఎగిరే కృష్ణ జింకలను చూడండి. సెలయేళ్ల దగ్గర, వాగుల వంకల, చెలిమల దగ్గర పల్లె తల్లులు పిల్లల్ని చంకనేసుకుని కుండలలో నీరు నింపుకుపోవడం, సూర్యుడు వంగి భూమిని చూస్తూ ఉండటం. రైతులు పొలాలు దున్నుతున్నప్పుడు అడవులే కాదు, కొండలు, గుట్టలు కూడా పచ్చదనంతో నవసవలాడుతూ ఉన్నపుడు, అక్కడ - ఏమి జరగదు! ఏమి కాదు!! నువ్వు కలగనంతవరకు, కలగనడం ఎలాగో నీకు తెలియనంత వరకు అక్కడ ఏమి జరగదు - అయితే రాజకీయ పరిపాలనా వ్యవస్థలు రిమోట్ కంట్రోల్‌తో నీతో కలలు కనిపించే నీ మెదడు జీవకణాల్ని నాశనం చేస్తూనే ఉంటాయి. కొన్ని కలలు తప్పించుకుని బయటపడతాయి. అట్లా తప్పించుకుని బయటపడ్డ కలల వెంట నేనెపుడూ పరుగెత్తుతుంటాను. ఈ మానవాళి సజీవంగా కొనసాగాలంటే కలలుగనే హక్కు తప్పకుండా ఉండాలి. కానీ ..... పరిపాలన వ్యవస్థ కలలుగనే నీ హక్కును కూలగొడుతుంటే ఏమవుతుంది? వ్యక్తులు కూలిపోతారు. దేశాలు, మొత్తానికి ప్రపంచమే కూలిపోతుంది. కలలు కనడమన్నది మనందరి ప్రాథమిక హక్కు. దీన్ని మనం కాపాడుకోవాలి!

బహుశా 1980 నుండి నేను నా పోరాటాన్ని ఉధృతం చేశాను. గొంతువిప్పాను. ఆదివాసులు, గిరిజనులు, భూముల్లేని గ్రామీణ పేద ప్రజలు, కూలీలు, నగరాల్లో ఫుట్‌పాత్ జీవులు ఇట్లా వారి పక్షాన సమస్యలపై నా దినచర్యగా ప్రతిస్పందించాను. భారతదేశంలో స్వాతంత్ర్యం ఎన్ని తప్పిదాలతో, ఎన్ని తప్పు నడకటతో ముందుకు వస్తుందో విప్పి చెప్పగలిగాను. దేశంలో ప్రతి భాషలో ఇంకా పుస్తకాలు రాయబడాలి. ముద్రించబడాలి. అణగారిన ప్రజల జీవిత కథలు ప్రవహించాలి. ప్రతి ఒక్కరి చేతివేళ్లు అక్షరాల కోసం అంగలార్చాలి. మూగబోయిన గొంతు విప్పాలి. గతంలోనైనా, ఇప్పుడైనా, భవిష్యత్తులోనైనా మనమంతా కలలుగనేది మానవీయ విలువల కోసమే"- అని మహాశ్వేతాదేవి అక్టోబర్ 21, 2006న జర్మనీ-ఫ్రాంక్ ఫర్ట్ బుక్‌లో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభోపన్యాసం చేశారు. అంతిమంగా- మహాశ్వేత "కలలకు స్వాతంత్ర్యం కావాలి. తమలాంటి రచయితల కలాలకు స్వేచ్ఛ కావాలి" అని ఎక్కడైనా ఎప్పుడైనా తన ప్రసంగంలో చెప్పుండేవారు.

మహాశ్వేతాదేవి రచనలు 90 శాతం గిరిజనుల జీవిత సంక్షోభాన్ని ఆవిష్కరించేవే. 1979 లో సాహిత్య అకాడమీ అవార్డుకు ఎంపికైన ఆమె చారిత్రక కాల్పనిక రచన 'అరణ్యేర్ అధికార్ (ఎవరిదీ అడవి) 19వ శతాబ్దంలో బ్రిటిష్ పాలనపై ఆదివాసీ ముండా తిరుగుబాటుకు నాయకత్వం వహించిన గిరిజన నాయకుడు బిర్సా ముండా జీవితానికి, పోరాటానికి రయణీయంగా ఉంటుంది. 'ఎవరిదీ అడవి' - 1899-1900 లో చోటానాగ్‌పూర్, రాంచీ ప్రాంతంలో జరిగిని గిరిజనోద్యమం (ఉల్‌గులాన్) ఆధారంగా రాసిన నవల ఇది తెలుగు వారు కూడా విశేషంగా చదివిన నవల. గిరిజనోద్యమమో, మరో ఘటనో జరిగిన ప్రదేశానికి ఒక్కసారి కూడా వెళ్లకుండా రచనలు చేసిన వారిలా కాకుండా, అక్కడికి వెళ్లి, ఆ మట్టితో మాట్లాడి, ఆ గాలిలో తిరగాడి రచనలు చేయడం మహాశ్వేతకు తెలిసిన అద్భుతమైన విద్య. భారతీయ గిరిజనోద్యమాల ఆత్మఘోష మొత్తం 'ఎవరిదీ అడవి' నవల చదివితే మనకి వినిపిస్తుందన్నా అతిశయోక్తి కాదు.



మహాశ్వేత ఒక్కొక్క కథ గిరిజన జీవితంలోని ఒక విషాద పరిణామాన్ని వివరిస్తుంది. 'శనిచరి' కథలో వ్యభిచార కూపాలలోకి బలవంతంగా కూరుకుపోతున్న వంగ ప్రాంత అటవీ బాలికల విషాద కథ. ఇటుక బట్టీలలో పని పేరుతో తీసుకువెళ్లి ఆ బాలికల చేత వ్యభిచారం చేయిస్తూ ఉంటారు దళారులు. అది భరించలేని చాలా మంది ఆత్మహత్యకు పూనుకుంటున్నారు. శనిచరి మాత్రం తన కడుపున పుట్టిన బిడ్డతో తిరిగి గ్రామంలోకి వచ్చి, తన 'తప్పు' చెల్లిస్తుంది. అయినా గిరిజన సమాజం ఆదరించదు. రైలు పట్టాల మీద బొగ్గు ముక్కలను ఏరుకుంటూ బతుకీడుస్తుంది. ఆ బొగ్గు ముక్కలే - నిప్పు రవ్వల్లాంటి ప్రశ్నలను సంధిస్తాయి. 'జీవితఖైదీ' కథలో 'మకర సవర' వర్తమాన చరిత్రలోని ఒక ఘోరంతో అల్లకల్లోలమైన గిరిజన జీవితం కనిపిస్తుంది. ఇది సవర తెగకు చెందిన 'మకర' అనే గిరిజనుడి వైవాహిక సంఘర్షణ. పెళ్లయిన చాలా కాలానికి కూడా అతని భార్యకు గర్భం రాకపోవడంతో ఆమె స్వయంగా విడాకుల కోసం-పంచాయతీ ఏర్పాటు చేయిస్తుంది. నిస్సంతువుగా ఉండటం ఆ తెగలో నిషిద్ధం. గ్రామ పెద్దలకు హఠాత్తుగా తెలుస్తుంది అసలు విషయం, అతనికి పిల్లలు పుట్టకుండా, కనీసం అతనికి తెలియకుండా శస్త్రచికిత్స-చేశారని! గిరిజన సంప్రదాయాన్ని 1975 నాటి అత్యవసర పరిస్థితిలో జరిగిన బలవంతపు కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలు ఎలా-సంక్షుభితం చేశాయో వర్ణించే కథ ఇది.

1997 లో విశాఖపట్నం వచ్చిన మహాశ్వేత విశాఖ మన్యంలో గొప్ప గిరిజన 'మన్యసీమ' ఉద్యమం నడిపిన అల్లూరి సీతారామరాజు జీవితం ఆధారంగా ఆయన శత జయంతి (1997) సందర్భంలో నవల రాస్తానని చెప్పారు. అలాగే విజయనగరం జిల్లాలోని పాచిపెంట మండలం 'మూల వలస' ఆదివాసీ గ్రామాన్ని సందర్శించి అల్లూరి నవల తప్పక రాస్తానని ప్రమాణం కూడా చేశారు. ఆదివాసీ అధ్యయనాల్లో భాగంగా మహాశ్వేతాదేవి తెలంగాణలోని గిరిజన పోరాటాలపై విస్తృత సమాచారం సేకరించారు. అనేక అణచివేతలపై తిరగబడ్డ ఘనమైన వారసత్వం కొమరంభీం వంటి తెలంగాణ ఆదివాసీ పోరాట యోధులలో ఉన్నట్లు ఆమె అప్పట్లోనే వ్యాఖ్యానించారు. అల్లూరిపై చేసిన మహాశ్వేతా ప్రమాణం నెరవేరి ఉంటే తెలుగు ప్రాంత గిరిజనోద్యమానికి గొప్ప వెలుగు ప్రసరించేది. అడవి రక్షణ మీద, ఆదివాసీ హక్కుల పరిరక్షణ మీద ఈ తరం వారు కొంతైనా చేయగలిగితే అదే మహాశ్వేతకు నిజమైన నివాళి అవుతుంది. (వ్యాస రచయిత: గుమ్మడి లక్ష్మీనారాయణ, అరసం)

ఫేస్‌బుక్ వేదికగా 50 మంది సైనికులకు ఎర



జమ్ము : ఓ అందమైన అమ్మాయి..అంత కంటే అందమైన నవ్వుతో జవాన్లను టార్గెట్ చేసింది. వయ్యారాలు పోతున్న ఫోటోలను ఫేస్‌బుక్ వేదికగా పోస్ట్ చేస్తూ సైనికులను వలలోకి లాగింది. అలా కపట నవ్వుతో ఒకరిద్దరిని కాదు ఏకంగా 50 మంది జవాన్లను మోసం చేసింది. వారి దగ్గర నుంచి మిలిటరీకి సంబంధించిన సున్నితమైన రహస్యాలను రాబట్టుకోవాలని ప్రయత్నించింది. ఆ నవ్వు వెనుక కాలకూట విషం దాగుందని తెలుసుకోలేపోయిన ఓ జవాను ఆమె అడిగిన సమాచారం ఇచ్చుకుంటూ వచ్చాడు. సంప్రదాయంగా చీరకట్టులో ఉన్న ఆమెను చూసి భారతీయ స్త్రీ అనుకున్న ఆయన మిలిటరీకి సంబంధించిన అత్యంత ముఖ్యమైన సమాచారాన్ని ఆమెకు చేరవేశాడు. తీరా అరెస్టయిన తరువాత తెలిసింది ఆమె పాకిస్తాన్ ఇంటలిజెన్స్‌కు చెందిన ఏజెంట్ అని. ఫేస్‌బుక్‌లో అనికా చోప్రా అని, తాను మిలిటరీ నర్సింగ్ కోర్‌కు కెప్టెన్ అని ప్రొఫైల్‌లో ఈ ఏజెంట్ రాసుకొచ్చింది. ఈ నేపథ్యంలో సోమ్‌వీర్ సింగ్‌కు 2016లో ఫేస్‌బుక్ వేదికగా పరిచయమైంది. తనకి ఆర్మీ అంటే ఇష్టమని, జవాన్లంటే గౌరవం అని చెప్పి అతడితో మాటలు కలిపింది. సోమ్‌వీర్‌తో చాలా సన్నిహితంగా మెలుగుతూ జవాన్లు ఉండే స్థావరాలకు సంబంధించిన వివరాలను తెలుసుకోసాగింది. అంతేకాకుండా భార్యకు విడాకులు ఇచ్చి తనను పెళ్లాడాల్సిందిగా జవానుపై ఒత్తిడి తెచ్చింది. ఈ విషయంలో అతడిని బెదిరించింది కూడా. అయితే, కొద్ది రోజుల క్రితం సోమ్‌వీర్ ప్రవర్తనను గమనించిన సహ జవాన్లు పై అధికారులకు సమాచారం ఇచ్చారు. దీంతో సోమ్‌వీర్ ఫోన్‌కాల్స్, సామాజిక మాధ్యమాలపై నిఘా ఉంచారు. అనికా చోప్రా, వీరిద్దరి మధ్య జరిగిన సంభాషణను గురించి తెలుసుకున్నారు. భారత మిలిటరీకి సంబంధించి ఎంతో విలువైన సమాచారం, ఫోటోలు సోమ్‌వీర్ ఆమెకు పంపినట్లు గుర్తించారు. వెంటనే జవానును అదుపులోకి తీసుకున్నారు. దీనిపై విచారణ జరపగా ఈమె సోమ్‌వీర్‌నే కాకుండా వివిధ స్థావరాల్లో ఉన్న సుమారు 50 మంది జవాన్లకు వల విసిరిందని తేలింది. అంతే కాకుండా వీరితో చాట్ చేయడానికి ఒక్కొక్కరికీ ఒక్కో సమయం కేటాయించిందని మిలిటరీ అధికారులు తెలిపారు. సోమ్‌వీర్ మాత్రం తనకేమీ తెలియదని, ఆమె వ్యక్తిగత వివరాలను తానెప్పుడూ అడగలేదని చెప్పాడు. అయితే, దీనిపై ఇంకా విచారణ కొనసాగుతోంది.

ఢిల్లీ సీఎంకు కిడ్నాపర్ల హెచ్చరిక



న్యూఢిల్లీ : 'మీ అమ్మాయిని కిడ్నాప్ చేయబోతున్నాం.. మా నుంచి ఆమెను ఎలా రక్షించుకుంటావో చూస్తాం' అని హెచ్చరిస్తూ ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు దుండగులు ఈ-మెయిల్ పంపి కలకలం రేపారు. గుర్తు తెలియని వ్యక్తుల నుంచి వచ్చిన ఈ హెచ్చరిక ఈ-మెయిల్‌తో కేజ్రీవాల్ ఇంటి వద్ద పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేశారు. అలాగే, సీఎం కుమార్తె హర్షిత కేజ్రీవాల్‌కు కూడా భద్రత పెంచారు. ఈ నెల 9న ఈ-మెయిల్ వచ్చినట్టు చెప్పిన పోలీసులు దీనిని సైబర్ సెల్ విభాగానికి అందించినట్టు చెప్పారు. గత ఏడాది కూడా కేజ్రీవాల్‌కు ఇటువంటి హెచ్చరిక ఈ-మెయిల్స్ వచ్చాయి. అప్పట్లో ఆయనను చంపేస్తామని హెచ్చరించారు. అయితే, కేజ్రీవాల్ కుటుంబానికి హెచ్చరికలు రావడం ఇదే తొలిసారి కాదు. 2014లో ఓ వ్యక్తి తన ఫేస్‌బుక్ ఖాతాలో కేజ్రీవాల్ కుమార్తె హర్షితపై అసభ్యకర పోస్టు చేశాడు.

కొల్హాపూర్ - హైదరాబాద్ రైలులోని 1500 మందిని కాపాడిన ఇద్దరు యువకులు

హుబ్బళ్లి : ఇద్దరు యువకులు చేసిన సాహసం కొల్హాపూర్ నుంచి హైదరాబాద్ వస్తున్న రైలులోని 1500 మంది ప్రాణాలు కాపాడింది. శుక్రవారం సాయంత్రం జరిగిన ఘటనకు సంబంధించి మరిన్ని వివరాల్లోకి వెళితే, ఇద్దరు యువకులు హుబ్బళ్లి సమీపంలో బైక్‌పై వెళుతుండగా, రైల్వే ట్రాక్‌పై భారీ చెట్టు కుప్పకూలి ఉండడాన్ని గమనించారు. అదే సమయంలో రైలు వస్తుండగా గమనించిన ఇద్దరూ రైలుకు ఎదురు పరుగెడుతూ దానిని ఆపేందుకు ప్రయత్నం చేశారు. పట్టాలపై పరుగెత్తుకుంటూ వస్తున్న ఇద్దరిని చూసిన లోకో పైలట్ వారు అలా ఎందుకు చేస్తున్నారోనని ఆలోచిస్తూనే రైలును ఆపాడు. అదే సమయంలో దూరంగా ట్రాక్‌పై పడి ఉన్న చెట్టు కనిపించింది. దీంతో వారిని అభినందిస్తూనే రైల్వే అధికారులకు సమాచారం ఇచ్చాడు ఆ పైలట్. సిబ్బంది వచ్చి చెట్టును తొలగించిన తరువాత రైలు కదలగా, అప్పటి వరకు వివిధ స్టేషన్లలో ఆగి ఉన్న రైళ్లు తరువాత కదిలాయి. ఇద్దరి సాహసంతో పెద్ద ప్రమాదమే తప్పిందని అధికారులు వారిని ప్రశంసించారు.

ఉదయకుళంగరలో 111.2 అడుగుల శివలింగం ప్రపంచంలోనే ఎత్తైనదిగా గుర్తింపు



చెన్నై : తమిళనాడు-కేరళ సరిహద్దులోనిఉదయకుళంగర ప్రాంతంప్రపంచ గుర్తింపు సొంతం చేసుకుంటోంది. ఇక్కడి చెంగల్ మహేశ్వర శివపార్వతి ఆలయ ప్రాంగణంలో రూ. 10 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న 111.2 అడుగుల ఎత్తు ఉన్న శివలింగం ప్రపంచంలోనే ఎత్తైనదిగా గుర్తింపు సొంతం చేసుకుంది. ఇప్పటికే ఎనభై శాతం పనులు పూర్తయిన దీన్ని ఎత్తయిన శివలింగంగా ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ గుర్తించింది. ఎనిమిది అంతస్తు లుగా నిర్మిస్తున్న దీని పనులు 2012లో ప్రారంభించారు. శివలింగం లోపలి భాగం గుహను తలపించేలా ఉండడమే కాక, ప్రతి అంతస్తులోనూ ధ్యాన మండపాలు ఏర్పాటు చేస్తున్నారు. పరశురాముడు, అగస్త్యుడు తపస్సు చేస్తున్నట్లు ప్రతిమలు ఏర్పాటు చేస్తున్నారు. కింది అంతస్తులో భక్తులు అభిషేకం, అర్చనలు చేసుకునేందుకు వీలుగా శివలింగం, ఎనిమిదో అంతస్తులో కైలాసగిరిలో కొలువై ఉన్న శివపార్వతుల విగ్రహాలు ఏర్పాటు చేస్తున్నారు. మహాశివరాత్రి నాటికి దీని నిర్మాణం పూర్తి కానుందని భావిస్తున్నారు.

తుపాకీతో కేక్ కట్ చేసి బర్త్‌డే : యూపీలో కలకలం

మీరట్ : ఉత్తర ప్రదేశ్‌లోని కొంత మంది యువకులు రోడ్డు పక్కగా బర్త్‌డే వేడుక చేసుకున్నారు. ఫుట్‌పాత్‌పై కేకు ఉంచి, తుపాకీతో దానికి గురిపెట్టి షూట్ చేసి కట్ చేశారు. ఈ సందర్భంగా ఫైరింగ్ కూడా జరిపారు. కలకలం రేపిన ఈ ఘటకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. కాగా ఈ ఉదంతంపై మీరట్ పోలీసులు మాట్లాడుతూ ఈ వీడియో ఈ ప్రాంతానికి చెందినది కాదని స్పష్టం చేశారు. ఈ వీడియో పీయూష్ రాజ్ అనే వ్యక్తి ట్విట్టర్ అకౌంట్‌లో పోస్టయింది.

చీఫ్ విజిలెన్స్ కమిషనర్‌ను తొలగించండి : కాంగ్రెస్



న్యూఢిల్లీ : కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ) చీఫ్ అలోక్ వర్మను తొలగించిన నరేంద్ర మోడీ ప్రభుత్వంపై కాంగ్రెస్ తీవ్రంగా విరుచుకుపడింది. చీఫ్ విజిలెన్స్ కమిషనర్ (సీవీసీ) కేవీ చౌదరిని ఆ పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేసింది. కాంగ్రెస్ అధికార ప్రతినిధి అభిషేక్ మను సింఘ్వి ఆదివారం పార్టీ ప్రధాన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, సీవీసీ కేవీ చౌదరి ప్రభుత్వం చేతిలో కీలుబొమ్మగా పని చేశారని ఆరోపించారు. ఆయనను సీవీసీ పదవి నుంచి తొలగించాలని లేదా ఆయనే స్వయంగా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఏది ఏమైనప్పటికీ సీవీసీ పదవి నుంచి చౌదరి తప్పుకోవాలన్నారు. రఫేల్ యుద్ధ విమానాల ఒప్పందం కేసులో దర్యాప్తును నివారించేందుకు సీవీసీని కీలుబొమ్మగా మార్చారని ఆరోపించారు. ప్రభుత్వ రాయబారిగానూ, వార్తాహరుడిగానూ సీవీసీ వ్యవహరిస్తున్నారని, సీబీఐ స్పెషల్ డైరెక్టర్ ఆస్థానా తరఫున లాబీయింగ్ చేస్తున్నారని ఆరోపించారు. ప్రజా శ్రేయస్సు కోసం నిఘా కార్యకలాపాలు నిర్వహించవలసి ఉందని, రాజకీయ యజమానుల చేతుల్లో తెలివైన కీలుబొమ్మగా మారకూడదని చౌదరి మరచిపోతున్నారన్నారు. సీబీఐ వివాదంలో పత్రికల్లో వచ్చిన కథనాల్లోని నిష్పాక్షిక యథార్థాల ఆధారంగా తన పార్టీ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు.

స్థానికుడి చెంపలు వాయించిన ఆర్జేడీ ఎమ్మెల్యే



పాట్నా : బీహార్ ఆర్జేడీ ఎమ్మెల్యే ప్రహ్లాద్ యాదవ్‌పై కేసు నమో దైంది. ఓ భూ వివాదం విషయంలో స్థానికుడిని బూతులు తిడుతూ చెంపలు వాయించారు. ఇందుకు సంబంధించిన వీడియో రెండు రోజులుగా వైరల్ అవుతోంది. తాజాగా, బాధితుడి ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పోలీసులు, బాధితుడి వివరాల ప్రకారం, లఖీసరాయ్ జిల్లా లోని సత్యగ్రహలో ఓ భవనం నిర్మాణం లో ఉంది. భవనం వద్దకు తన అనుచరులు, పోలీసులతో కలసి వచ్చిన ఎమ్మెల్యే ప్రహ్లాద్ యాదవ్ భూమి విషయమై స్థానికుడితో వాగ్వాదానికి దిగారు. ఇద్దరి మధ్య మాటామాట పెరగడంతో ఆగ్రహంతో ఊగిపోయిన ఎమ్మెల్యే అతడిని అసభ్య పదజాలంతో దూషిస్తూ చెంపలు పగలగొట్టారు. అనంతరం అతడిని హెచ్చరించి అనుచరులతో కలసి వెళ్లిపోయారు.

కాంగ్రెస్ కార్యకర్తలు థియేటర్‌ను ధ్వంసం చేయడంపై అనుపమ్ ఖేర్ విసుర్లు



ముంబయి : కోల్‌కతాతో 'ది యాక్సిడెంటల్ ప్రైమ్ మినిస్టర్' సినిమా ప్రదర్శిస్తున్న థియేటర్‌పై కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేయడాన్ని బాలీవుడ్ నటుడు అనుపమ్ ఖేర్ తీవ్రంగా పరిగణిం చాడు. కాంగ్రెస్ అధ్యక్షుడిని విమర్శిస్తూ ట్వీట్ చేశాడు. థియేటర్‌పై దాడి చేసిన వారు భావప్రకటన స్వేచ్ఛపై రాహుల్ గాంధీ చేస్తున్న ట్వీట్లను చదివి ఉండకపోవచ్చని ఎద్దేవా చేశాడు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ జీవిత కథ ఆధారంగా రూపొందించిన 'ది యాక్సిడెంటల్ ప్రైమ్ మినిస్టర్' సినిమాలో అనుపమ్ ఖేర్ మన్మోహన్ సింగ్ పాత్రను పోషించాడు. సినిమా విడుదలకు ముందు నుంచే వివాదం నెలకొంది. కాగా, కోల్‌కతాలో ఈ సినిమాను ప్రదర్శిస్తున్న ఐనాక్స్ థియేటర్‌లోకి ప్రవేశించిన కాంగ్రెస్ మద్దతుదారులు థియేటర్‌ను ధ్వంసం చేశారు. ప్రేక్షకులను బయటకు పంపి తెరను చింపివేశారు.

'స్త్రీ ద్వేషి' ఆరోపణలపై రాహుల్ స్పందన ఇది

- రాఫెల్ డీల్ పై సమాధానం ఇచ్చిన నిర్మలా సీతారామన్
- ఆపై రాహుల్ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదం
- ఎవరు ఉన్నా అలాగే మాట్లాడేవాడినన్న రాహుల్
- యూపీ కొత్త పొత్తులపై రాహుల్ గాంధీ
- ఎస్పీ, బీఎస్పీ పొత్తుపై నిరాశ లేదు
- వారి అవసరాలు వారివి అక్కడ పార్టీ బలోపేతం ఇప్పుడు నా ముందు ఉన్న కర్తవ్యం

న్యూఢిల్లీ :గత వారంలో పార్లమెంట్‌లో రాఫెల్ డీల్ పై చర్చ జరుగుతున్న వేళ, రక్షణ శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ చేసిన ప్రసంగంపై రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు చేసిన సంగతి తెలిసిందే. ఆయన చేసిన వ్యాఖ్యలపై మహిళా కమిషన్ సైతం స్పందించింది. సుమోటోగా కేసు పెడుతూ, మహిళలను కించపరిచేలా మాట్లాడారంటూ నోటీసులు పంపింది. ఇక దీనిపై రాహుల్ మాట్లాడుతూ, తాను ఏ మహిళనూ ఉద్దేశించి మాట్లాడలేదని, నిర్మలా సీతారామన్ స్థానంలో ఎవరు ఉన్నా అలాంటి వ్యాఖ్యలే చేసేవాడినని అన్నారు. అనిల్ అంబానీకి 30 వేల కోట్ల రూపాయలను అప్పనంగా కట్టబెట్టి, తనను తాను రక్షించుకోలేక, మరో వ్యక్తిని నరేంద్ర మోడీ సభలోకి పంపారని అన్నారు. ఆ వ్యక్తి మహిళ కావడం యాదృచ్ఛికమేనని, ఆమె బదులు మరో పురుషుడు మాట్లాడినా, తన ప్రసంగం మారేది కాదని అన్నారు. బుధవారం ఓ రైతు ర్యాలీలో మాట్లాడిన రాహుల్ 56 అంగుళాల ఛాతీ ఉందని చెప్పుకు తిరిగే ఓ కాపలాదారు మహిళతో తనను కాపాడాలని వేడుకున్నారని, తనను తాను కాపాడుకోలేని స్థితిలో ఉన్న ఆయన ఓ మహిళను అడ్డు పెట్టుకున్నారని వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే.


సొంత ప్రయోజనాలు కాపాడుకునే హక్కు పార్టీలకు ఉంది

రాజకీయ పార్టీలు తమ సొంత ప్రయోజనాలు, అవసరాల మేరకు తీసుకునే నిర్ణయాలను తప్పు పట్టలేమని ఏఐసీసీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. ఉత్తర ప్రదేశ్‌లో ఎస్పీ, బీఎస్పీ మధ్య పొత్తును ఈ దృష్టితోనే చూస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం దుబాయి పర్యటనలో ఉన్న రాహుల్‌గాంధీ ఈ పొత్తు అంశంపై విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పొత్తు సందర్భంగా శనివారం మాయావతి మాట్లాడుతూ, 'గత అనుభవాల దృష్ట్యా ప్రస్తుతం కాంగ్రెస్‌తో కలవడం వల్ల తమకు పెద్దగా ఒరిగేదేమీ లేదని భావిస్తున్నాం. అందుకే వారిని కలుపుకోలేదు. మరో వైపు దేశ రక్షణ అవసరాల ఒప్పందాల్లో బీజేపీతో పాటు కాంగ్రెస్ కూడా ఆరోపణలు ఎదుర్కొంటోంది' అని వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రాహుల్ మీడియాతో మాట్లాడుతూ, వారి మధ్య పొత్తు కుదిరినంత మాత్రాన తానేమీ నిరాశ చెందడం లేదని చెప్పారు. ఆ పార్టీ నాయకుల పట్ల తనకు అపార గౌరవం ఉందన్నారు. ఆ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాల్సిన బాధ్యత తమ ముందు ఉందని, ఆ దిశగా అడుగులు వేస్తామని చెప్పారు. ఇతర రాష్ట్రాల్లో కూటములు ఏర్పాటు చేయడంలో కాంగ్రెస్ చురుకుగా దూసుకు పోతోందని తెలిపారు.



మన్మోహన్ సింగ్ ఎదురుగానే మోడీ ఎత్తిపొడుపులు

న్యూఢిల్లీ : న్యాయం పక్షంలో ఉండాలని సిక్కుల గురువులు మనందరికీ బోధించారని ప్రధాని నరేంద్ర మోడీ చెప్పారు. సిక్కుల ఆధ్యాత్మిక గురువు గురు గోబింద్ సింగ్ జయంత్యుత్సవాల సందర్భంగా ఆయన ఆదివారం ఓ స్మారక నాణేన్ని విడుదల చేశారు. మోడీ అధికారిక నివాసంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌తో పాటు సిక్కుల ప్రతినిధులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో మోడీ మాట్లాడుతూ కాంగ్రెస్‌కు చురకలు వేశారు. న్యాయం పక్షంలో ఉండాలని సిక్కుల గురువులు మనకు చెప్పారన్నారు. కేంద్ర ప్రభుత్వం వారి బాటలోనే నడుస్తూ, 1984 సిక్కుల ఊచకోత బాధితులకు న్యాయం జరిగేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. పాకిస్తాన్‌లోని కర్తార్‌పూర్ సాహిబ్‌లోని గురు నానక్ దేవ్‌ను ఇకపై టెలిస్కోప్ (దుర్బిణి) ద్వారా దర్శించుకోవలసిన అవసరం ఉండదని చెప్పారు. 1947నాటి పొరపాటును సరిదిద్దామని చెప్పారు. కొన్ని కిలో మీటర్ల దూరంలో ఉన్న కర్తార్‌పూర్ గురుద్వారా దర్బార్ సాహిబ్‌ను అప్పట్లో నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. అందుకు ప్రాయశ్చిత్తంగానే తాము ఇప్పుడు (పాకిస్తాన్‌లోని) కర్తార్‌పూర్ వెళ్లేందుకు రోడ్డును నిర్మిస్తున్నట్లు తెలిపారు. పాకిస్తాన్‌లోని కర్తార్‌పూర్ గురు ద్వారాలో సిక్కుల గురువు గురు నానక్ 18 సంవ త్సరాలపాటు ఉన్నారు. గురు నానక్ 550వ జయంత్యుత్సవాలకు సిక్కులు ఈ గురుద్వారాను సందర్శించేందుకు ఈ సంవత్సరం అవకాశం కలి గింది. భారతదేశంలోని పంజాబ్ నుంచి పాకిస్థాన్ సరిహద్దుల వరకు భారత ప్రభుత్వం రోడ్డును నిర్మిస్తోంది. అదే విధంగా పాకిస్తాన్ కూడా సరిహద్దుల వరకు రోడ్డును నిర్మిస్తోంది. భారత్ సరిహద్దుల నుంచి కర్తార్‌పూర్ 4 కి.మీ. దూరంలో ఉంది. 1984 నాటి సిక్కుల ఊచకోత కేసులో కాంగ్రెస్ నేత సజ్జన్ కుమార్‌కు కోర్టు ఇటీవలే శిక్ష విధించిన సంగతి తెలిసిందే. 1947లో కాంగ్రెస్ ప్రభుత్వం కర్తార్‌పూర్ విషయంలో సరైన నిర్ణయం తీసుకోలేకపోయిందని మోడీ పరోక్షంగా దుయ్యబట్టారు.



మాక్స్‌వెల్ వల్ల ఉపయోగం



సిడ్నీ : పవర్ హిట్టర్ గ్లెన్ మాక్స్‌వెల్‌ను ఏడో స్థానంలో ఆడించడంపై ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ అలన్ బోర్డర్ అసంతృప్తి వ్యక్తం చేశాడు. అతడి సేవల్ని థా చేస్తున్నారని విమర్శించాడు. సాధారణంగా మాక్స్‌వెల్‌ను సందర్భాన్ని బట్టి మూడు, నాలుగు, ఐదు స్థానాల్లో ఆడిస్తుంటారు. టీమిండియాతో జరిగిన తొలి వన్డేలో మాత్రం ఏడో స్థానంలో ఆడించారు. ఏడో స్థానంలో ఆడిన అతడు కేవలం ఐదు బంతుల్ని మాత్రమే ఎదుర్కొని 11 పరుగులు చేశాడు. మ్యాచ్‌లో అతడు రెండు ఓవర్లు విసిరాడు. ఆ స్థానంలో ఆడిస్తూ వృథా చేస్తున్నట్టు అనిపిస్తోంది అని బోర్డర్ అన్నాడు. అతడిని ఇక ముందరైనా ఫించ్ హిట్టర్‌గా ఉపయోగించరని భావిస్తున్నా. ఆటలో పరిస్థితిని బట్టి మీకు మంచి ఆరంభం కావాలంటే అతడిని మూడో స్థానంలో ఆడించొచ్చు అని బోర్డర్ పేర్కొన్నాడు. వన్డేల్లో మాక్స్‌వెల్ అత్యధిక స్కోరు 102 పరుగులు. సగటు 30. బౌలర్‌గా 45 వికెట్లు తీశాడు. 4/46 అత్యుత్తమం. అద్భుత నైపుణ్యమున్న మాక్స్‌వెల్ నిలకడగా ఆడకోవడంతో చాలాసార్లు జట్టులో స్థానం చేజార్చుకున్నాడు.

పాండ్యా, రాహుల్‌లపై

విచారణ వేగవంతం



- అప్పుడే అంత తొందరేలా అంటూ డయానా వ్యాఖ్య
- ఈ వ్యవహారంపై సీఓఏలో బయటపడ్డ విభేదాలు
- ఈ ఇద్దరి స్థానాలను కొత్తవారితో భర్తీ చేసిన బోర్డు



న్యూఢిల్లీ : క్రికెటర్లు హార్దిక్ పాండ్యా, కె.ఎల్ రాహుల్‌లపై విచారణ విషయంలో బోర్డు పరిపాలక కమిటీ (సీఓఏ)లో భేదాభిప్రాయాలు బహిర్గతమయ్యాయి. సీఓఏ చీఫ్ వినోద్ రాయ్ టీమిండియా జట్టు కూర్పు పటిష్టత కోసం క్రికెటర్లపై చేపట్టిన విచారణను వేగవంతం చేయాలని సూచిస్తుంటే... కమిటీ సభ్యురాలు డయానా ఎడుల్జీ మాత్రం అంత తొందరెందుకని మండిపడుతున్నారు. తూతూ మంత్రం విచారణతో ఏదో రకంగా ఈ వివాదాన్ని ముగించాలని చూస్తున్నారని ఆరోపించారు. ఇటీవల ఒక టీవీ షోలో క్రికెటర్లిద్దరు మహి ళలపై అనుచిత వ్యాఖ్యలు చేయడం పెను విమర్శలకు దారితీసింది. దీంతో భారత క్రికెట్ నియం త్రణ మండలి (బీసీసీఐ) పాండ్యా, రాహుల్‌లపై వేటు వేసింది. ఆ వెంటనే ఇద్దరు క్రికెటర్లు ఆసీస్ నుంచి అర్ధంతరంగా స్వదేశం పయనమయ్యారు. జట్టు బలం ఇప్పుడు 15 సభ్యుల నుంచి 13కు పడిపోవడంతో వెంటనే విచారణ పూ ర్తిచేసి వారి స్థానాలను భర్తీచేయాలని సీఓఏ చీఫ్ రాయ్ భావిస్తున్నారు. దీన్ని ఎడుల్జీ విభేదించారు. లోగడ బోర్డు సీఈఓ రాహుల్ జోహ్రి ఎదుర్కొన్న లైంగిక వేధింపుల అరోపణలపై ఇలా తొందరపడే త్వరగా ముగించారని ఆమె అభ్యం తరం వ్యక్తం చేశారు. మరోవైపు హార్దిక్ పాండ్యా, రాహుల్ స్థానాల్లో మయాంక్ అగర్వాల్, విజయ్ శంకర్‌లను జట్టులోకి ఎంపిక చేసినట్లు సెలెక్టర్లు తెలిపారు.

కేంద్ర మంత్రి స్పందన

క్రికెటర్ల వ్యాఖ్యలపై వివరణ ఇవ్వాలంటూ బీసీసీఐ షోకాజ్ నోటీసులు కూడా జారీ చేసింది. పాండ్య ఇప్పటికే ఆ వివాదంపై క్షమాపణలు కోరాడు. అయితే త్వ రలో జరగబోయే ఐసీసీ ప్రపంచ కప్‌లో ఆడకుండా వారిద్దరిపై వేటు వేయాలం టూ వాదనలు వినిపిస్తున్న నేపథ్యంలో కేంద్ర సహాయ మంత్రి బాబుల్ సుప్రి యో స్పందించారు. వారిని తీవ్రంగా శిక్షించవద్దంటూ ఆదివారం ట్విటర్ వేది కగా మంత్రి..పాలకుల కమిటీ సభ్యురాలు డయానా ఎడుల్జి, ఇతర అధికారు లను కోరారు. వారిని తొలగించడం వల్ల భవిష్యత్తులో మిగతా క్రీడాకారులు బాధ్యతాయుతంగా ఉంటారని కొంతమంది భావిస్తున్నారని, కానీ అది వారి కెరీర్‌ను నాశనం చేస్తుందని ఆ ఆలోచనలను ఆయన తోసిపుచ్చారు. వారు చేసి న వ్యాఖ్యలు ఏ మాత్రం ఆమోదయోగ్యం కాదు. కానీ, చిన్న వయసు వారిని సరైన మార్గంలో పెట్టడానికి మీరు ప్రయత్నించాలి. కఠినమైన చర్యల వల్ల వారి భవిష్యత్తు నాశనమవుతుంది. శిక్షించడానికి, జీవితాన్ని నాశనం చేయడానికి మధ్య ఒక చిన్న గీత ఉంటుంది. సీనియర్లకు నేను చేసే అభ్యర్థన ఏంటంటే.. మీ వయసు రీత్యా నిర్ణయాలు తీసుకోండి. జెంటిల్ మెన్ అండ్ లేడీస్ అని డయానా ఎడుల్జి బృందానికి సూచించారు. న్యాయ నిపుణుల బృందం తీసుకో బోయే నిర్ణయం మీద ఈ ఇద్దరు ఆటగాళ్ల భవితవ్యం ఆధారపడనుంది.

జట్టులోకి శుబ్‌మన్ గిల్

మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసి సస్పెన్షన్‌కు గురైన కేఎల్ రాహుల్, హార్దిక్ పాండ్యా స్థానాలను శుబ్‌మన్ గిల్, విజయ్ శంకర్‌లతో భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు(బీసీసీఐ) భర్తీ చేయనుంది. ఈ మేరకు బీసీసీఐ తాజాగా నిర్ణయం తీసు కుంది. అయితే గిల్ న్యూజిలాండ్ పర్యటనకు టీమిండియా వెళ్లే సమయంలో జట్టుతో కలుస్తాడు. ఇక విజయ్ శంకర్ మాత్రం ఆస్ట్రేలియాతో అడిలైడ్‌లో మంగళవారం జరిగే రెండో వన్డే కోసం జట్టులో కలవనున్నాడు. ఇప్పటికే భార త్ తరఫున విజయ్ శంకర్ ఆడగా, శుబ్‌మాన్ గిల్ అరంగేట్రానికి రంగం సిద్ధ మైంది. గతేడాది జరిగిన అండర్-19 వరల్డ్‌కప్‌లో భారత జట్టు విజేతగా నిలి చిన సంగతి తెలిసిందే. ఈ టోర్నమెంట్‌లో ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ అవా ర్డును గిల్ గెలుచుకున్నాడు. మరోపక్క పాండ్య, రాహుల్‌లపై విచారణ త్వరగా ముగించాలని బీసీసీఐ పరిపాలన కమిటీ(సీఓఏ) చీఫ్ వినోద్ రాయ్ యోచిస్తు న్నారు. బాలీవుడ్ దర్శక నిర్మాత కరణ్ జోహార్ వ్యాఖ్యాతగా వ్యవహరించిన కాఫీ విత్ కరణ్ టీవీ షోలో పాండ్యా, రాహుల్ ఇద్దరు మహిళల్ని కించపరిచేలా వ్యాఖ్యలు చేశారు. అందులో 25 ఏళ్ల ఆల్‌రౌండర్ పాండ్యా మాట్లాడుతూ అ మ్మాయిల విషయంలో నేనేమీ బుద్ధిమంతుడ్ని కాదు. వాళ్లను అదోటైపుగా చూస్తా. క్లబ్‌లలో వారి ఒంపుసొంపులపై కైపుగా కన్నేస్తా. ఎవరైనా అమ్మాయిని శారీరకంగా కలిస్తే ఆజ్ మై కర్ కే ఆయా (నేను ఈ రోజు ...ఆ పని చేసొచ్చా) అని తల్లిదండ్రులతో చెప్పేస్తా అని వ్యాఖ్యానించాడు. ఈ వ్యాఖ్యలపై పశ్చాతాపం వ్యక్తం చేస్తూ పాండ్యా సోషల్ మీడియా వేదికగా క్షమాపణలు కోరినప్పటికి బీసీసీఐ సంతృప్తి చెందలేదు. దాంతో వారిని సస్పెండ్ చేస్తూ బీసీసీఐ నిర్ణ యం తీసుకుంది. ఈ క్రమంలోనే వారిని ఆసీస్ పర్యటనుంచి తిరిగి భారత్‌కు రావాలని ఆదేశాలు జారీ చేసింది. వారిపై విచారణ పూర్తయ్యే వరకూ సస్పెన్షన్ వేటు వేయడంతో రాహుల్, పాండ్యాలు ఎప్పుడు భారత జట్టులో పునరా గమనం చేయడానికి సమయం పట్టే అవకాశం ఉంది.

అంబటిపై ఐసీసీకి ఫిర్యాదు



సిడ్నీ : టీమిండియా క్రికెటర్, హైదరాబాద్ ఆటగాడు అంబటి రాయుడిపై ఐసీసీకి ఫిర్యాదు అందింది. శనివారం ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్‌లో రాయుడు రెండు ఓవర్లు బౌలింగ్ చేసిన విషయం తెలిసిందే. అయితే రా యుడి బౌలింగ్ యాక్షన్ అనుమానస్పదంగా ఉందని మ్యాచ్ రిఫరీ ఐసీసీకి ఫిర్యాదు చేశాడు. దీన్ని స్వీకరించిన ఐసీసీ.. రాయుడు మరో 14 రోజుల్లో బౌలింగ్ యాక్షన్ నిరూపించుకోవాలని పేర్కొంది. రెండు ఓవర్లపాటు బౌ లింగ్ చేసిన అంబటి రాయుడు 13 పరుగులు ఇచ్చాడు. ఇక ఈ వ్యవ హారంపై బీసీసీఐ నుంచి ఎలాంటి ప్రకటన రాలేదు. కాగా మంగళవారం జరిగే రెండో వన్డే కోసం ఇరుజట్లు అడిలైడ్ చేరుకున్నాయి. తొలి వన్డేలో భారత్ 34 పరుగుల తేడాతో ఓటమిపాలైన విషయం తెలిసిందే.

కాంస్యం నెగ్గిన జిమ్నాస్ట్ మేఘన



పుణే : ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌లో తెలంగాణ అమ్మాయి గుండ్లపల్లి మేఘన రెడ్డి కాంస్య పతకాన్ని సాధించింది. అండర్ 21 రిథమిక్ జిమ్నాస్టిక్స్ ఆల్ అరౌండ్ విభాగంలో మేఘన 39.30 పాయింట్లు స్కోరు చేసి మూడో స్థానంలో నిలిచింది. అదితి దండేకర్ (మహారాష్ట్ర 46.40 పాయింట్లు) స్వర్ణం సాధించగా... కిమాయ కదమ్ (మహారాష్ట్ర41 పాయింట్లు) రజత పతకం గెల్చుకుంది. బ్యాడ్మింటన్ అండర్17 బాలుర సింగిల్స్‌లో తెలంగాణ కుర్రాడు గంధం ప్రణవ్ రావు స్వర్ణ పతక పోరుకు అర్హత సాధించాడు. సెమీఫైనల్లో ప్రణవ్ రావు 2119, 1221, 2112తో టుకుమ్ లా (అరుణాచల్ ప్రదేశ్)పై గెలుపొందాడు. నేడు జరిగే ఫైనల్లో రవి (హరియాణా)తో ప్రణవ్ తలపడతాడు.

పటిష్ట స్థితిలో దక్షిణాఫ్రికా



జొహన్నెస్‌బర్గ్ : పాకిస్తాన్‌పై మూడో టెస్టులోనూ దక్షిణాఫ్రికా తమ ఆధిపత్యాన్ని చాటుకుంది. రెండో రోజు ఆట ముగిసే సమయానికి దక్షిణాఫ్రికా తమ ఆధిక్యాన్ని 212 పరుగులకు పెంచుకుంది. అంతకుముందు ఓవర్‌నైట్ స్కోరు 17/2తో తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన పాకిస్తాన్ పేస్ బౌలర్లు ఒలివియర్ (5/51), ఫిలాండర్ (3/43) ధాటికి 49.4 ఓవర్లలో 185 పరుగులకే కుప్పకూలింది. సర్ఫరాజ్ అహ్మద్ (40 బంతుల్లో 50; 8 ఫోర్లు), బాబర్ ఆజమ్ (55 బంతుల్లో 49; 10 ఫోర్లు) దూకుడగా ఆడటం విశేషం. పాకిస్తాన్ ఇన్నింగ్స్‌లో అందరూ క్యాచ్ ఇచ్చి ఔట్ కావడం మరో విశేషం. 77 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన దక్షిణాఫ్రికా శనివారం ఆట ముగిసే సమయానికి 37 ఓవర్లలో 5 వికెట్లకు 135 పరుగులు చేసింది. హాషీమ్ ఆమ్లా (42 బ్యాటింగ్; 8 ఫోర్లు), క్వింటన్ డి కాక్ (34 బ్యాటింగ్; 6 ఫోర్లు) క్రీజులో ఉన్నారు.

ఆసీస్ క్రికెటర్ జోకు నిజమైన వేళ...



అడిలైడ్ : అరంగేట్రం వన్డేలో వేసిన తొలి ఓవర్‌లోనే వికెట్ తీశాడు ఆసీస్ పేసర్ జేసన్ బెరెన్‌డార్ఫ్. లక్ష్య ఛేదనలో శిఖర్ ధావన్‌ను ఔట్ చేసి భారత్‌ను దెబ్బకొట్టాడు. కాగా మ్యాచ్ మొదలవ్వడానికి ముందు తాను వేసిన జోక్ తర్వాత నిజమైందని బెరెన్‌డార్ఫ్ అన్నాడు. తొలి ఓవర్ విసిరే టప్పుడు కాస్త ఆందోళన పడ్డా. జాగ్రత్తగా బంతులు విసిరా. ఈ అనుభ వం చాలా బాగుంది. తొలి ఓవర్ సాగిన విధానం చూస్తే ఇంతకన్నా నేనిం కేమీ ఆశించను. అరంగేట్రం వన్డేలో తొలి ఓవర్‌లోనే వికెట్ తీయడం నాకిష్టమని కొంతమందితో జోక్ చేశా. అదిప్పుడు నిజమైంది. ఆందోళ నను అదిగమించేందుకు అదొక దారి అని బెరెన్‌డార్ఫ్ అన్నాడు. అతడి సహచరుడు జే రిచర్డ్‌సన్ సైతం భారత్‌ను ఇబ్బంది పెట్టాడు. విరాట్ కోహ్లీ, అంబటి రాయుడుని వెంటవెంటనే ఔట్ చేశాడు. దీంతో టీమిం డియా 4/3తో కష్టాల్లో పడింది. రిచర్డ్‌సన్ నేను కలిసి పనిచేశాం. బ్యాట్స్ మన్ ముందు బంతి స్వింగ్ చేయడం నా ప్రధాన బలం. అతడు త్వరగా వేగంగా బంతులు వేస్తాడు.

రోహిత్ శర్మను ఇంటర్వ్యూ చేసిన చాహల్



సిడ్నీ : టీమిండియా హిట్ మ్యాన్ రోహిత్ శర్మను స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్ ఇంటర్వ్యూ చేశాడు. శనివా రం సిడ్నీ వేదికగా జరిగిన తొలి వన్డే అనంతరం రోహిత్‌ను చాహల్ కొన్ని ప్రశ్నలు అడిగాడు. నిన్న జరిగిన మ్యాచ్‌లో రోహిత్ శతక్కొట్టిన విష యం తెలిసిందే. టీమిండియా ఈ మ్యాచ్‌లో ఓడిపోయినప్పటికీ రోహి త్ మాత్రం ప్రశంసలు అందుకున్నా డు. ఈ నేపథ్యంలో సిడ్నీ మైదానం లోనే చాహల్ అడిగిన ప్రశ్నలకు రో హిత్ సమాధానం ఇచ్చాడు. ఓపెనర్ గా బరిలోకి దిగిన రోహిత్ శర్మ దాదా పు 13 బంతుల వరకు ఖాతా తెరవలేదు. తర్వాత విజృంభించి 129 బంతుల్లో 133 పరుగులు చేశాడు.

చాహల్: ఓపెనర్‌గా మీరు సాధించిన అద్భుతమైన శతకం గురించి చెప్పండి.

రోహిత్ (నవ్వుతూ) : మేం బ్యాటింగ్ ప్రారంభించినప్పుడు కొత్త బంతిని సమర్థంగా ఎదుర్కోవాలని నిర్ణయించుకున్నాం. ఆసీస్ బౌలర్లు చాలా బాగా బౌలింగ్ చేశారు.

చాహల్: 4/3 స్కోరు వద్ద మీతో ధోనీ కలిసినప్పుడు మీరేం ప్లాన్ చేసుకున్నారు?

రోహిత్: ధోనీ క్రీజులోకి రాగానే మేం ఇద్దరం మంచి భాగస్వామ్యాన్ని అందివ్వాలనుకున్నాం. దాని ప్రకార మే ఎక్కువ భాగస్వామ్య పరుగులు చేశాం.

చాహల్: మీరు,ధావన్ మంచి ప్లాన్ తో మైదానంలోకి వచ్చినట్లున్నారు!.


రోహిత్ : అనుకున్నాం..కానీ దుర దృష్టవశాత్తూ అది జరగలేదు. కొన్ని సార్లు ప్రత్యర్థి జట్టు బలంగా ఉం టుంది. ఏదేమైనా ఇది మాకు మంచి అనుభవం. అలాంటి పరిస్థితుల్లో ఎలా మసులుకోవాలో తెలిసొచ్చింది. చాహల్ ప్రొఫెషనల్ పాత్రికేయుడిలాగా ప్రశ్నలు వేయడం..అందుకు రోహిత్ కూడా సమాధానం చెప్పడం నెటిజన్లను ఆకట్టుకుంటోంది. దీనికి సంబంధించిన చిన్న వీడియోను బీసీసీఐ ట్విటర్‌లో పంచుకుంది.

ఛాంపియన్ రిషభ్ రూపొందుతున్నాడు




న్యూఢిల్లీ : టీమిండియా యువ వికెట్ కీపర్ బ్యాట్స్‌మన్ రిషభ్ పంత్ ఎదుగుతున్న క్రికెట్ విజేత అని బీసీసీఐ ప్రధాన సెలక్టర్ ఎమ్మెస్కే ప్రసాద్ అన్నారు. అతడు ప్రపంచకప్ ప్రణాళికల్లో ఉన్నాడని పేర్కొన్నారు. ఆసీస్‌తో టెస్టు సిరీస్ తర్వాత అతడికి విశ్రాంతినిచ్చిన సంగతి తెలిసిందే. ఆస్ట్రేలియాలో రిషభ్ పంత్ నాలుగు టెస్టులు, మూడు వన్డేలు ఆడాడు. ఎడతెరపి లేని ఆట అతడి శరీరంపై తీవ్ర ప్రభావం చూపింది. అతడికి కనీసం రెండు వారాల విశ్రాంతి అవసరం. ఆ తర్వాత ఇంగ్లాండ్ లయన్స్‌పై ఎన్ని మ్యాచ్‌లు ఆడగలడో చూస్తాం. పంత్ మా ప్రపంచకప్ ప్రణాళికల్లో ఉన్నాడు. అతడో విజేతగా రూపొందుతున్నాడు. అతడి శక్తియుక్తులేం టో అతడికింకా పూర్తిగా తెలియదు. మ్యాచ్ పరిస్థితులను గౌరవించాలని రవి, కోహ్లీ అతడికి సూచించారు. వారిని పంత్ గౌరవించాడు. అవసరానికి తగినట్టు ఆడగలనని నిరూపించాడు. టెస్టులకు ఎంపిక చేసినప్పుడు అతడి కీపింగ్ ప్రతిభ గురించి అందరూ పెదవి విరిచారు. ఇంగ్లాండ్‌లో ఒక టెస్టులో 11 క్యాచ్ అందుకున్నప్పుడు, ఆస్ట్రేలియాలో రికార్డులు బద్దలు చేసినప్పుడు మా అంచనా నిజమైంది అని ఎమ్మెస్కే పేర్కొన్నారు. పంజాబ్ ్యువ ఆటగాడు శుభ్‌మన్ గిల్ అంతర్జాతీయ క్రికెట్‌లో రాణించగలడని ప్రసాద్ ధీమా వ్యక్తం చేశారు. ఓపెనర్‌గా, మిడిలార్డర్‌లో అతడు ఆడగలడన్నారు. న్యూజిలాండ్‌లో భారత్-ఏ ఓపెనర్‌గా అతడు విజయవంతం అయ్యాడని వెల్లడించారు. రాహుల్ ద్రవిడ్‌తో శుభ్‌మన్ అంతర్జాతీయ స్థాయికి సిద్ధంగా ఉన్నాడా లేదా అన్నది చర్చించామన్నారు. భారత్-ఏ పర్యటనలు యువకులను సానపెడుతున్నాయని అందుకు హనుమ విహారి, మయాంక్ అగర్వాల్, పృథ్వీషా, ఖలీల్ అహ్మద్ ఉదాహరణ అని పేర్కొన్నారు. కుల్‌దీప్, చాహల్ విషయంలోనూ ఇదే జరిగిందన్నారు. జస్ప్రీత్ బుమ్రాను ప్రత్యేకంగా పర్యవేక్షిస్తున్నట్టు వెల్లడించారు. మహ్మద్ షమి ఫిట్‌నెస్ మెరుగైందని ప్రసాద్ పేర్కొన్నారు.

అటవీ సంపదను కాపాడుకోవడం ప్రతిఒక్కరి బాధ్యత



డిస్పూర్(అస్సోం) : ప్రపంచ నంబర్ వన్ మహిళా బాక్సర్ మేరీకోమ్ మొట్ట మొదటిసారి అస్సోంలోని కజిరంగా వన్యప్రాణి సంరక్షణ కేంద్రంలో పర్యటించారు. తోటి పర్యాటకులతో కలిసి ఏనుగు అంబారీ ఎక్కి కజిరంగా అందాలను ఆస్వాదించారు. పార్కుకు రావడం పట్ల హర్షం వ్యక్తంచేసిన ఆమె.. అటవీ జంతువులు, సంపదను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ఇటీవల ఆరోసారి ప్రపంచ ఛాంపియన్‌గా అవతరించిన మేరీ.. 48 కిలోల విభాగంలో ప్రపంచ నంబర్ వన్ ర్యాంక్ కైవసం చేసుకున్నారు.

రాజస్థాన్ రాయల్స్ కొత్త కోచ్



ముంబయి : ఐపీఎల్ తొలి ఎడిషన్ విజేత రాజస్థాన్ రాయల్స్ కొత్త కోచ్‌ను ఎంపిక చేసింది. టీమిండియా మాజీ మెంటల్ కండీషనింగ్ కోచ్ ప్యాడీ అప్టన్‌ను తిరిగి తన బృాఎందంలో చేర్చుకుంది. గతంలోనూ ఆయన నాలుగు సార్లు రాజస్థాన్‌కు కోచ్‌గా పనిచేశారు. ఆయన శిక్షణలోనే 2013లో ఆ జట్టు సెమీస్ చేరుకుంది. అదే ఏడాదిలో శ్రీశాంత్ సహా ముగ్గుర్ని పోలీసులు అరెస్టు చేయడంతో జట్టు పరిస్థితి ఇబ్బందికరంగా మారింది. అప్పుడే ఛాంపియన్స్ లీగ్ టీ20 ఫైనల్ చేరుకుంది.

అప్టన్‌ను కోచింగ్‌లో మంచి అనుభవం ఉంది. ఐపీఎల్, బిగ్‌బాష్, పీఎస్‌ల వంటి లీగుల్లో జట్లకు మార్గనిర్దేశకుడిగా ఉన్నారు. బిగ్‌బాష్‌లో సిడ్నీ థండర్స్‌కు నాలుగేళ్లు కోచ్‌గా ఉండి 2016లో విజేతగా నిలిపారు. అప్పటి కోచ్ గ్యారీ కిర్‌స్టన్‌తో కలిసి టీమిండియాకు మెంటల్ కండీషనింగ్ కోచ్‌గా పనిచేశారు. వారి ఆధ్వర్యంలోనే భారత్ 2011 ప్రపంచకప్ గెలిచింది. ఐసీసీ టెస్టు ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో నిలిచింది. 2011-14 వరకు దక్షిణాఫ్రికా పర్ఫామెన్స్ డైరెక్టర్‌గా పనిచేశారు. 2012లో ఆ జట్టు టెస్టు, వన్డే, టీ20ల్లో ఒకేసారి అగ్రస్థానంలో నిలిచింది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2-293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO 22, DOOR NO.8-2- 293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS HYDERABAD-33, TELANGANA. PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2- 293/82/A/22,ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044·